మాశ్రీవారికి బదిలీకావడంవల్ల ఇరవైఏళ్లుగా ఉంటున్న చికాగోనగరం వదిలి అలబామాలోని బర్మింగ్‌హామ్ నగరంలో స్థిరపడ్డాం. బాగాఅలవాటయిన ఊరువల్ల, చికాగోనిమట్టుకు మరిచిపోలేకపోతున్నాం. ఈ వూరొచ్చి ఆరునెలలు కావచ్చినా, మా పాతఇల్లూ, పాతస్నేహితులూ, మామాటల్లో మాఆలోచనల్లో, తరుచూ మెదులుతూనే ఉన్నారు. ఎవరో అమెరికన్ ఫ్రెండ్ చెప్పినట్టు ఫార్ములా ఫామిలీ మాది. అంటే ఒక అమ్మాయి, ఒక అబ్బాయి. అమ్మాయి పెద్దది. ఇంకో రెండు నెలల్లో పాతిక సంవత్సరాలు నిండుతాయి. మెకానికల్ ఇంజనీరింగ్‌లో మాస్టర్స్‌చేసి హ్యూస్టన్‌లో ఉద్యోగంలో చేరి ఒక సంవత్సరం కాబోతోంది. అక్కడ తనతో పనిచేసే ఒక తెల్ల కుర్రవాడిని పెళ్లి చేసుకుంటానంటే, మా మనసులో ఒక కలతరేగినా పైకి కనబడ నీయకుండా నేనూ, శ్రీవారు ఒప్పుకున్నాం. ఒప్పుకోక చేసేదేముంది చెప్పండి. మనం అయితే అమ్మా, నాన్నల మాటమీద వాళ్లకి నచ్చిన సంబంధం తెస్తే, కుక్కిన పేనులా పెళ్లి చేసుకుని కాపురాలు చేస్తున్నాం. ఒకరి భావాలతో ఇంకొకరివి ఏకీభవించక పోయినా, ఎటువంటి మనస్పర్థలు కలిగినా ఎలాగో ఎవరో ఒకరు సర్దుకుపోతూ, బతికేస్తున్నాం. కాని ఈ పాశ్చాత్య దేశాల్లో పెరుగుతున్న పిల్లల్ని, మనం మనకి నచ్చిన సాంప్రదాయానికి చెందిన కుర్రాణ్ణో, కుర్రదాన్నో తెచ్చి, కొద్దిరోజులు పరిచయంతో భార్యాభర్తలుగా అయిపోమనడం సమంజసం కాదేమోనని నాకెప్పుడూ అనిపిస్తూ ఉంటుంది. ఆమాటే మాశ్రీవారితో చెప్పి, ఆయనేమీ గొడవ చేయకుండా మాసీతకి పెళ్లి ఒప్పించాను. ముప్ఫయి ఏళ్లు దాటినా ఇంకా పెళ్లి సంగతి ఎత్తనివాళ్లూ, పెళ్లంటూ లేకుండానే పిల్లల్ని కనేవాళ్లూ, మగవాళ్లతోనే కాపురంచేసే మగవాళ్లూ, అదేకోవకి చెందిన ఆడవాళ్లూ అపరిమితంగా ఉండే ఈదేశంలో, ఈకాలంలో పాతికేళ్లు దాటకుండానే ఓ ఇంటిదాన్ని అవుతాన్న మాఅమ్మాయిని ప్రశంసించకుండా ఉండలేక పోయాను. దానికితోడు రాబర్టు మంచి హృదయం, సహనం కల కుర్రవాడు. చీదితే ఊడిపోయే ముక్కులాంటివి ఈ నాటి పెళ్లిళ్లూ, సంసారాలూ. అలాంటప్పుడు ఒకరినొకరు అర్థం చేసుకో లేకపోతే ఇక ఆ సంసారానికి తిలోదకాలు ఇచ్చివేయవలసిందే. సీతది, రాబర్టుది ఒకే రకమైన మనస్తత్వం. దానికితోడూ రాబర్టుకి చెప్పలేనంత సహనం, ఓర్పు అవన్నీ చూసేసరికి, మరోమాట మాట్లాడకుండా మూడునెలలక్రితం పిట్సుబర్గ్‌లో పెళ్లి చేశాం.

మారెండో సంతానం సురేష్. ఏడేళ్ల మెడిసిన్ ప్రోగ్రామ్‌లో నాలుగో ఏడు చదువుతున్నాడు. మావాడివి అన్నీ వాళ్ల నాన్నలాగ పాతచింతకాయ పచ్చడి భావాలే. నాలాగ ఇంట్లో ఉండి, వంటచేసి, ఫామిలీని చూసుకునే తెలుగు అమ్మాయినే చేసుకుంటానంటాడు. మరి, పులిహోర, సాంబారు, గడ్డపెరుగు, నెయ్యి, గోంగూరపచ్చడి, మిరప్పళ్ల పచ్చడి చేయమంటే, ఏ అమెరికన్ చేస్తుందీ! అందుకే ఇండియావెళ్లి, మన ఆంధ్రదేశంలో పుట్టిపెరిగిన అమ్మాయినే చేసుకుంటాడట!

చెప్పొచ్చిందేమిటంటే, నా పిల్లలిద్దరూ ఇల్లువదలి వెళ్లి నాలుగేళ్లపైన అయిందేమో, నాకు ఇంట్లోకూర్చుని, సోపాపెరాలు చూడడం విసుగేసి, సంఘసేవ మొదలెట్టా. ఉదయాన్నే, కళ్లుమూతలు పడిపోతున్నా, ఉరుకులు, పరుగులతో పనికి పరుగెట్టి, సాయంత్రం చీకటి పడిన తరువాత కాళ్లీడ్చుకుంటూ ఇంటికిచేరి, ఏవారాని కొకసారో వండి, ఫ్రిజర్‌లో పడేసిన కూరలూ, పప్పూ వేడిచేసుకొని తినే వెధవ బ్రతుకెందు కంటారు మాశ్రీవారు. పాతికేళ్ల క్రితమే పెద్దయూనివర్సిటీలో ఎమ్.ఎ. చదువుకుని, స్వాతంత్ర్యభావాలు కలదాన్నయినా, ఆవిషయంలో మాత్రం ఆయనతో ఏకీభవించకుండా ఉండలేకపోయాను. ఇరవై ఏళ్లు ఇంట్లోనే ఉండి పిల్లల్ని చూసుకోవడం అలవాటయిన నాకు నలభై అయిదేళ్ల వయస్సులో తల అమ్ముకోవాలసిన అవసరం ఏముంద నిపించింది.

చిన్నప్పుడు హైస్కూల్లో, తరువాత కాలేజీలో రాజకీయాల్లో పాల్గొనడం, మనస్సులోని మాట నిక్కచ్చిగా చెప్పడం నాకు బాగా అలవాటు. స్వతహాగా ఈ సంఘం ఆ సంఘం అంటూ అన్నింటిలోనూ వేలుపెట్టే మనస్తత్వం నాది. ఈ దేశం వచ్చిన కొత్తల్లో, చుట్టు పక్కల ఇంకా తెలుగు వారెవరున్నారా? అని తెలుగు వాళ్లకోసం మొహం వాచిపోయినట్టుగా అందరితో స్నేహాలు చేసేసుకొని, అందరం ఓ కుటుంబంగా మెలిసే వాళ్లం. ఈ ఇరవై సంవత్సరాల్లో, కొత్తతరం వాళ్లు తండోప తండాలుగా ఈ దేశం వస్తున్నా, ఇతరులతో ప్రమేయం లేకుండా ఎవ్వరితో సంబంధంలేకుండా ఎవరిత్రోవన వాళ్లు పోతున్నారు. ఏ ప్రోగ్రామయినా, పనిచేసేవాళ్లు నాలాంటి పాతవాళ్లేగాని, కొత్త తరంవాళ్లు కనిపించడం అరుదు. చికాగోలో ఉన్నన్నాళ్లు అక్కడ తెలుగు సంఘానికో, టెంపుల్ కమిటీలోనో, పనిచేయడం బాగా అలవాటయిపోయింది నాకు. పోనీ ఈ వూరు వచ్చేంకదా! నిర్వాహకులుగా కాకుండా ప్రేక్షకుల్లా, అందరి మధ్యలో కూర్చుని, అన్నీ చూడవచ్చు అని అనుకున్నా. కాని వచ్చిన రెండునెలలకే మా ఇండియా అసోసియేషన్‌కి మీరు ట్రెజరర్‌గా ఉండరా అని తెలిసిన వాళ్లంతా వత్తిడి చేయడంతో, ఆ పదవిని అలంకరించక తప్పలేదు. ఒక పని నెత్తిన వేసుకుంటే, పగలూ, రాత్రీ, అదే ఆలోచనతో పనిచేసే మనస్తత్వం నాది. పోన్లే, కుటుంబ బాధ్యతలన్నీ తీర్చేసుకొని, చేతులు దులిపేసుకున్న నాలాంటి వాళ్లు కాకపోతే ఇంకెవరు చేస్తారని, నన్ను నేనే సమాధాన పరచుకొని కార్యరంగంలోకి దిగా. మా ఇండియా అసోసియేషన్ మెంబరుషిప్ ఫీజ్ పాతిక డాలర్లు మాత్రమే. కాని చాలామంది ఇండియన్స్ మా అసోసియేషన్ మెంబర్లు కారు. ఈవూళ్లో ఎంతమంది ఇండియన్సు ఉన్నారో. అందులో కనీసం ఏభైశాతం అయినా మెంబర్సుగా చేయాలని నా ఆశయం. రెండు నెలలు పగలూ, రాత్రి, విసుగులేని విక్రమార్కుడిలా టెలిఫోన్ డైరక్టరీలో, ఇండియాపేరు కనిపిస్తేచాలు, వాళ్లకి ఫోన్‌చేసి మెంబర్సుగా చెయటానికి ఉపక్రమించా. అది కాస్తా మహాయజ్ఞమై కూర్చుంది. అదేమిటో మనవాళ్ల మనస్తత్వాలు మహా విచిత్రం సుమండీ! వేలకి వేలు బట్టలమీద, ట్రిప్పులమీద, రెస్టారెంటులమీద పెట్టడానికి క్షణమైనా వెనుకాడరు. కాని మన ఇండియాకి సంబంధించిన దేనికైనా పది డాలర్లు ఇవ్వమంటే మళ్లీ కనిపించరు మనకి. ఒకవేళ ఇచ్చినా, ఆ పది డాలర్లు మనమొహం మీద పారెయ్యడానికి మనని ముప్పు తిప్పలు పెట్టి, మూడు చెరువుల నీళ్లు తాగిస్తారు. అదే కాదు, ఏ కార్యానికైనా విరాళం అంటే అదేదో వినకూడని మాట విన్నట్టు మొహంపెడతారు. ఏ చిరంజీవో, శ్రీదేవో వచ్చారనుకోండి, వందలకు వందలు డాలర్లు పోసి వాళ్లని చూడ్డానికి ఎగబడి పోతారు. అదే ఏ టెంపుల్‌కో, లేక మరో మంచి కార్యానికో చందా అడగండి, వాళ్లకి మనం శత్రువులమయి పోయినట్టే!

దేవిగారని, ఒక తెలుగావిడ గత పదిహేను సంవత్సరాలుగా బర్మింగ్‌హామ్‌లో ఉన్నారు. ఆవిడకి తెలియని భారతీయుడు ఈ ఊళ్లో లేడంటే, అది అతిశయోక్తి కాదు. అందరి వ్యక్తిత్వాలని, మనస్తత్వాలని కడిగిన అద్దంలో చూసినట్టు గ్రహిస్తుందా ఇల్లాలు. ఆవిడతో మాట్లాడితే, ఎవరిని ఎలా అడగాలో, ఎవరిని అడగవచ్చో, అడగకూడదో తెలుస్తుందని, ఆవిడకి ఒకరోజు ఫోన్‌చేశా.

''వసుంధరగారూ, నేను ముక్కుకి సూటిగా పోయే మనిషి నండోయ్. ఎవ్వరేమనుకుంటే అనుక్కున్నారు; ఉన్నది ఉన్నట్టుగా కర్రవిరిచి చేతిలో పెట్టినట్లు చెప్పే మనిషినండీ నేను. మీరెన్ని చెప్పండి ఈ ఊళ్లో, మనవాళ్లలో, డాక్టరు నాయుడుగారు, ప్రకాశరెడ్డిగారు, నరసింహశాస్త్రిగారు, ఎటువంటి సహాయానికైనా వెనుదీయకుండా ముందుకు వచ్చేవారు. ఇక మిగతా వాళ్లున్నారా, వాళ్లదయ మీప్రాప్తి; వాళ్లలోచాలామందిని మన అసోసియేషన్ మెంబర్లు చేయాలని మేము చాలసార్లు పాట్లు పడ్డామండోయ్. కాని ఏదో కవి చెప్పినట్లు, ఇసుకలో తైలం తీయవచ్చు ఎడారిలో నుయ్యి తవ్వవచ్చు కాని, ఈ ఊళ్లోకొందరి దగ్గరనుండి ఓ డైమైనా మీరు రాబట్టలేరు. నేనిలా సంకోచం లేకుండా చెప్పుతున్నానని ఏమనుకోకండికాని, అలాంటివాళ్లలో అగ్రగణ్యుడు గుప్తాగారండీ'' అంది సాగతీస్తూ దేవి.

''ఏ గుప్తా గారూ, ఆ మిలియనీర్ రమేష్‌గుప్తాగారా?'' అన్నా కుతూహలంగా.

''ఆఁహాఁ పదహారణాల అచ్చం మనతెలుగువాడే. వెయ్యి మంది ఆయన కొంపమీద పడి ఏళ్ల తరబడి తిన్నా, తరగని ఆస్థి ఆయనిది. కంప్యూటర్ బిజినెస్‌లో లక్షలకు లక్షలు సంపాదించాడు. ఆయనతో సరిగ్గా తూగుతూ ఆయన భార్యారత్నం. రియలెస్టేట్‌లో లక్షలకు లక్షలు సంపాదించింది. ఉన్నవారికే అన్ని సుఖాలూ అన్నట్టు వాళ్లపిల్లలిద్దరూ ఆణిముత్యాలు. వాళ్ల తెలివితేటల వల్ల చదువుకి పైసా అయినా ఖర్చుపెట్టలేదు ఆ మహానుభావుడు. మల్టి మిలియన్ డాలర్ ఎస్టేట్ ఆయనది. అంత ఉన్నా, ఎప్పుడూఎవ్వరికీ ఓ డాలరియ్యడం చూడలేదు. ఎన్నడూ ఏ ప్రోగ్రాంకీ రాడు. ఎవ్వరినీ పంపడు. మనందరి మధ్యకీ వస్తే ఆయన ఐశ్వర్యం తరుక్కు పోతుందేమోనని భయమో ఏమిటో మరి. అంతటి పరమలోభిని నా జీవితంలో నేను చూడలేదు సుమండీ! మీరు ఆయన దగ్గరనుండి మెంబర్‌షిప్ ఫీజు పాతిక డాలర్లు కాదు కదా పాతిక సెంట్లు కూడా రాబట్టలేరని నేను పందెం కడతాను.'' అంది దేవి ధీమాగా.

ఆవిడ అంత ఖండితంగా చెప్తూంటే ఆయనని ఫోన్‌చేసి, ఉట్టి చేయి చూపించు కోవడ మెందుకని, ఆయన్ని అడగడం విరమించు కున్నాను.

ఇదంతా ఎందుకు చెపుతున్నానంటే ఒకవారం క్రితం మాప్రెసిడెంట్‌గారు ఫోన్‌చేసి, ''వసుంధరగారూ, మహారాష్ట్రంలోని భూకంపంలో నష్టబోయిన వాళ్లకు మన అసోషియేషన్ తరఫున సహాయంచేయాలండీ. ఎంతోకొంత చందా వసూల్‌చేసి రామకృష్ణామిషన్‌కి పంపిద్దామని ఉంది నాకు, ఏమంటారు?'' అన్నాడు.

నిజమే మనమంతా తిండికీ, బట్టకూ, ఏవిధమయన కష్టంలేకుండా సుఖంగా బతికేస్తున్నాం ఈ దేశంలో. మనదేశంలో కష్టాలు పడుతున్న తోటి మానవుడికి సహాయార్థం ఎంతోకొంత డబ్బు పంపితే మంచిదే. ఎలాగో కష్టపడి ఐదువేలడాలర్లు పోగుచేస్తే బాగుంటుందని అనిపించింది. ఆ సంగతే ఆయనకు చెప్పా. అంతే ఆబాధ్యత కాస్తా నా భుజాల మీద పడింది. సరే, నిండా మునిగిన వాడికి చలేమిటని, అడిగిన వాళ్లనే మళ్లా అడిగి, ఇచ్చిన వాళ్లదగ్గర తీసుకొని, నచ్చని వాళ్లచేత అక్షతలు వేయించుకొని మొత్తం రెండువేల ఎనిమిదివందల డాలర్లు సంపాదించా. నా గోల్ ప్రకారం ఇంకా రెండువేల రెండువందల డాలర్లు సంపాదించాలి. అడగ దలచుకున్న వాళ్లనందరినీ అడిగేశాను. ఇంకెవరున్నారబ్బా! అని ఆలోచిస్తూ కూర్చున్నా. అప్పుడు చటుక్కున గుర్తుకొచ్చారు గుప్తాగారు. ఆయన పరమలోభి అని ఒకరు కాదు, చాలామంది చెప్పారు. అలాంటిది ఆయన్ని అడిగి లేదనిపించుకోవడం ఎందుకు? ఒకవేళ ఆయన ఏ పదో పాతికో ఇచ్చి దానివల్ల ఏమిటి ఫలితం? ఎందుకులే అనుకున్నా కాని ఎందుకో మనస్సు ఉండబట్టలేదు. కష్టపడి ఎలాగో ఆయన ఫోన్‌నంబర్ సంపాదించి ఆయనకు ఫోన్‌చేశాను.

''హల్లో, గుప్తా స్పీకింగ్'' అని వినిపించింది అవతలి గొంతు.

''నమస్కారం గుప్తాగారూ, నా పేరు వసుంధర. నేను ఇండియా అసోసియేషన్‌కి ట్రెజరర్‌ని. ఈ ఊళ్లో గత ఆరునెలలుగా ఉంటున్నాము. మీ గురించి చాలా విన్నాను. మీతో చిన్న పనుండి ఫోన్ చేశాను.'' అన్నాను నీళ్లు నములుతున్న దానిలా.

''చెప్పండి'', ముభావంగా అనిపించింది అవతలిగొంతు.

''మరేం, మహారాష్ట్రంలో భూకంపం వచ్చి, చాలాగ్రామాలు కూలిపోయాయి కదండీ! వారికి సహాయార్థం విరాళాలు సేకరిస్తున్నాం. మొత్తం అయిదువేల డాలర్లు కలక్ట్‌చేసి చికాగోలోని రామక్రిష్ణామిషన్ బ్రాంచికి పంపుదానని. కాని ప్రస్తుతానికి రెండువేల ఎనిమిది వందలు మాత్రమే దొరికాయి. మీరుకూడా ఏమైనా .....''

''డబ్బులు కావాలంటారు. అంతేనా. ప్రతివాడూ దీనికంటూ దానికంటూ చందాలు వసూలు చేయడమే. చందాలంటూ ప్రోగు చేసిందంతా వాళ్ల ఖర్చులకే చాలదు. ఒక డాలరిస్తే అందులో పదిసెంట్లు ముఖ్యవ్యక్తులకి చేరితే గొప్ప. సరే రేపు ఉదయం 8.15 కి రండి చూస్తాను.'' అని వాళ్లింటికి గబగబా డైరక్షన్స్ ఇచ్చి దభాలున ఫోన్ పెట్టేశాడు ఆయన. నాకు చిర్రెత్తుకొచ్చింది ఆ క్షణంలో. అంత మర్యాద లేకుండా ఎలా ఉన్నాడబ్బా! వెధవ డబ్బు ఉంటేనేం, లేకపోతేనేం, అవతలమనిషికి గౌరవం ఇవ్వలేనివాడు మనుష్యుల మధ్యలో ఎలా బ్రతుకుతున్నాడు? ఈయనకి ఓ దండం! ఇయన డబ్బుకి ఓ దండం. మళ్లీ ఈయన జోలికి పోకూడదనుకున్నా.

* * *

మర్నాడు ఉదయం ఏడయింది. లేచిన వెంటనే ఆ గుప్తాగారిని కలవాలన్న పట్టుదల ఎక్కువయింది నాలో. మనిషి మొహం ముందు ఎలా మాట్లాడతాడో చూడాలి. డబ్బు ఇస్తే ఇచ్చేడు. ఏ మాత్రం అగౌరవంగా మాట్లాడేడా, ఆ డబ్బు ఆ మొహంమీద తిప్పికొట్టి, వెనక్కి వచ్చెయ్యాలి అని నిశ్చయించుకున్నా! గుప్తాగారి ఇంటికెళ్లే సరికి 8:10 అయింది. దేవేంద్రభవనంలా ఉంది ఆ ఇల్లు. చుట్టూ ప్రహారీగోడ, ముందు పెద్ద ఇనుపగజాల గేటు, వెనకాల చిన్న సెలయేరు. గొప్ప ఆహ్లాదకరంగా ఉన్నాయా పరిసరాలు. ఒక ప్రక్కగా కూరగాయల తోట ఉంది. చిక్కుడుకాయలు, వంకాయలు, బెండకాయలు విరివిగా కాసి ఉన్నాయి. గోంగూర దట్టంగా పెరిగి ఉంది. పెద్ద పెద్ద గోలేలలో కరివేపాకు మొక్కలున్నాయి. ఈ మానవుడు డబ్బుపెట్టి కూరగాయలు కొనడులా ఉంది. ఇంత ధనవంతుడయి కూడా ఏమిటో డబ్బుమీద వ్యామోహం. పిసినారితనంకైనా ఒక హద్దు ఉండాలి. ఎప్పుడూ ఆయన గురించి నా మెదడులో కలగని జుగుప్స తొంగిచూడడం నేను గమనించా. సరే, వేగంగా పని ముగించుకొని ఇంటికి బయలుదేరదామని, డోర్‌బెల్ నొక్కా. ఒకటి,

రెండు నిముషాల తరువాత తలుపు తెరిచాడో మధ్యవయస్కుడు. పట్టుపంచ, భుజంమీద తుండుగుడ్డ, మెళ్లో రుద్రాక్షమాల, నుదుటిన విభూది రేఖలు, మధ్యకుంకమ, శంకరాభరణం శంకరశాస్త్రిగారు గుర్తుకొచ్చారు.

''నమస్కారం గుప్తాగారూ, నేను వసుంధరని'' అన్నా చేతులు జోడిస్తూ!

''లోపలికి రండమ్మా'' తీక్షణమైన ఆచూపు, ఆ గంభిరత ఒక రకంగా నన్ను ఆకర్షించాయి. ఆయన వెనకే అడుగుపెట్టా లోపలికి. మయసభనే కాళ్లదన్నేటట్టుగా ఉంది ఆ భవనం. ఎడం ప్రక్కనున్న ఓ విశాలమైన గదిలోకి తీసుకెళ్లాడాయన. గది గోడలనిండా సత్యసాయిబాబా పటాలు వేలాడుతున్నాయి. చుట్టూ ఎత్తయిన బుక్ షెల్ఫ్‌లు, వాటినిండా వందలకొలది పుస్తకాలు అమర్చి ఉన్నాయి. ఓ మూలగా ఒక డెస్కు, రెండు కుర్చీలూ ఉన్నాయి. ఆ డెస్కు సొరుగులోంచి ఒక కవరు తీశాడాయన.

''ఇదిగో ఇది తీసుకోండి. నాకు టైమయింది. నేను బయటకు ఎళ్లాలి. చిన్నమాట. మీరు నాదగ్గరికి వచ్చినట్టు ఎవ్వరికీ చెప్పకండి. ఈ విషయం మీకూ నాకూ తప్ప మూడోవాడికి తెలియకూడదు. ఉంటామరి నమస్తే'' అని లోపలికి పోయాడాయన.

ఆయన విచిత్రమైన ప్రవర్తనకు ఏంచెయాలో తెలియక, బయటపడి కారు స్టార్ట్ చేశా. ఎవరికైనా తెలిస్తే మీదపడి చందాల డుగుతారేమోనని భయం కాబోలు ఈ మహానుభావుడికి. అలాంటప్పుడు తనని ఎందుకు రమ్మనాలి ఇక్కడికి, అనుకుంటూ సీల్‌చేసిఉన్న కవరుని చించా. అది చూడగానే నా మెదడు మొద్దుబారింది. నోటమాటరాక అచేతనంగా ఒక క్షణం అక్కడ కూర్చున్నా. ఆ కవరులో ఓ చెక్ రెండువేల రెండు వందలకు రాసి ఉంది. నా మనస్సులో లోభి అన్న పదం నన్ను వెక్కిరిస్తున్నట్టు నాట్యం చేస్తోంది. గుప్తాగారి దానం గుప్తదానం అన్నమాట. నీ కళ్లతో నువ్వుచూస్తేగాని ఏదీ నమ్మకు అని చిన్నప్పుడు అమ్మ చెప్పిన వాక్యం గుర్తు కొచ్చింది. అయన పిసినారితనం ఏమిటో అప్పుడు అర్థమయింది నాకు.

* * *

## స్నేహము

మనిషి కోరేది స్నేహము
స్నేహము కోరేది మంచి హృదయము
హృదయము ఆకట్టేది కనులు
కనులులోనికి దారిచూపేది మనోభావాలు
మనోభావాలలోతులు పూర్వజన్మ సుకృ-
తాలు
స్నేహము పూర్వజన్మసుకృతఫలం కాదా
మరి?
ఈ జన్మలోని స్నేహము జన్మజన్మల అను-
బంధమట
అనుబంధాల గుర్తింపు స్నేహమేనట
స్నేహానికి రూపులేదట రుచిలేదట
ప్రకృతి ఆస్వాదించేటంతటి తీయనిదట
స్నేహము
మనిషి కోరేది స్నేహము
స్నేహము కోరేది సచ్చిదానందము

— టి.యస్. లక్ష్మీ మోహన్
*Stillwater, OK*


**LAKSHMI VADAPALLI, M.D.**

Board Certified in Internal Medicine

*** SPECIALIZING IN DIABETES ***

New Patients Welcomed

Accept Co-Med, Medicare, Pru-Care, Aetna
Metlife

**(908) 821-0873**

**3084 Highway 27**
**Kendall Park, NJ 08824**

Call for Hours and Appointment
Weekend and Evening Hours Available

Full Color • High Quality • Budget Based

**Arangetram**

Invitations & Programs

*Each Uniquely Designed*
*in consultations with*
*the Guru, Parents and Disciple.*





**ACCU-PRINTS, Inc.**
(609) 627-2228

# * MEDICAL SEATS*

## ADMISSIONS ARE OPEN!!!
## COLLEGE OF MEDICAL SCIENCES, NEPAL

(THIS COLLEGE IS SPONSORED BY INTERNATIONAL SOCIETY FOR MEDICAL EDUCATION, A NON PROFIT ORGANIZATION, REGISTERED IN U.S.A.

THIS SOCIETY ADMITS STUDENTS FOR THE 6 (SIX) YEAR BS/MD PROGRAM WITH CURRICULUM DEVELOPED WITH THE ADVICE OF WEST VIRGINIA INSTITUTE OF TECHNOLOGY, USA, AND WEST VIRGINIA UNIVERSITY SCHOOL OF MEDICINE, USA, CLOSELY ASSOCIATED WITH THE ABOVE AND AFFILIATED WITH KHATMANDU UNIVERSITY, NEPAL.

(BS/MD DEGREE WILL BE AWARDED BY KHATMANDU UNIVERSITY ON SUCCESSFUL COMPLETION OF THE PROGRAMME)

(BS/MD DEGREE IS THE BASIC DEGREE IN MEDICINE AND SURGERY AND IS EQUIVALANT TO M.B.B.S., IN INDIA

## ACADEMIC CRITERIA

In India: 10+2 (Intermediate)
In USA: High School
*If the candidate completes 2 or more years of college in USA, May be eiigable to obtain credits.

FOR INFORMATION AND APPLICATION WRITE TO:

(PLEASE SEND CASHIER'S CHECK OR MONEY ORDER FOR $50) IN FAVOR OF INTERNATIONAL SOCIETY FOR MEDICAL EDUCATION TO RECEIVE APPLICATION.

Call: Srinivas Polavarapu: 201-882-9083, FAX 201-882-4286
SERVICE LINKS INTERNATIONAL, INC.

GET MAXIMUM RUPEE VALUE FOR DOLLARS
CALL:

**PACIFIC CONTRACTS, INC.**

MANUFACTURERS, IMPORTERS/EXPORTERS, WHOLESALE DISTRIBUTORS
434 Ridgedale Ave #11-108, East Hanover, NJ 07936 USA
PHONE: 201-882-9083 FAX: 201-882-4286

The Telugu Fine Arts Society, Inc.
&
Hindu Temple & Cultural Society of USA , Inc.
present

# *An Evening of Rhythms and Melodies*

by *Natya Bharathi Uma Bharathi*
with students and youth of "Aalaya Naadalu" telefilm

# ' TEMPLE BELLS '

A theme dance concert

**Story of the Enchanted land of Bilvapuram**



Silpa Sundari



Sagarika, Madhuri, Nisha



Uma Bharathi



Prashanti

AT: Sri Venkateswara Temple Auditorium, 780 Old Farm Rd.,
Bridgewater, NJ 08807, Phone: (908) 725-4477
On: Saturday, October 1, 1994

**Natya Bharathi Uma Bharathi** , a world renowned Kuchipudi and Bharatha Natyam exponent, is the producer - director of educational Dance documentaries for the state. A cultural ambassador to several countries like South Africa, Malaysia, Mauritius, Singapore and has given scores of fundraisers for scholarships, libraries, world organizations, and temple construction projects.in the U.S and India. She is the co-producer and co-director of the now popular telefilm 'Aalaya Naadalu'. Recipient of several awards and state honors for the achievements in her chosen field. Founder-Director of Archana Dance Academy, she now trains and grooms the younger generation in this field.

# ఇది కథకాదు

పార్వతి పొన్నలూరి, Passaic, NJ

అది ఒక అందమైన ఉద్యానవనం. నవ్వే పువ్వులు, ఝుమ్మని మూగే తుమ్మెదలు, సన్నగా తోటనంత పెనవేసుకొని అల్లుకుంటున్న లతలు, తీవిగ, తమ శాఖల హస్తాల్ని చాచి ఆహ్వానిస్తున్న వృక్షరాజాలు, మధుర ఫలాల్ని ఆరగిస్తు అంతకంటే మధురంగ వనాన్ని అంతా పలుకరించే చిలక బాలలు, ఇంత అందాన్ని, ఆనందాన్ని అనుభవించాలంటే సంగీతం లేకుండా సాధ్యమా! అన్నట్లు పోటీలు పడి రాగాలు తీసే కోయిలమ్మలు, అన్ని రంగులను ఎలా సంతరించుకొన్నాయో చిన్ని పిచ్చుకల మేమేం తక్కువ అంటు ఒక్క క్షణం విశ్రాంతి లేకుండా వనాన్నంతా అలంకరిస్తున్నాయి.

అంత అందమైన వనంలోకి ఎన్నెన్నో సాగరాలు మరెన్నో పర్వతాలు దాటి జంటను వెదుక్కుంటూ ఒక చిన్నారి కోయిల అడుగు పెట్టింది. వృక్ష రాజాలు నిండైన హృదయంతో ఆహ్వానించాయి. మా అందం అంతా నీకే అంటూ పూదీవలు సొంపుగ నవ్వాయి. ముద్దు ముద్దుగ పలికించాయి చిలక బాలలు. తనకు మరో నేస్తం దొరికింది అంటూ ఆనందంతో పులకించి మరింత మత్తుగ రాగాలు తీసాయి కోయిలమ్మలు. ఆ పరవశంలో ఈ చిన్నారి కోయిల తాను కూడ రాగాన్ని ఆలాపించి శృతిని మేళవించ బోయింది.

అలవోకగ ప్రియుని ఆలోకించింది. అతని కన్నుల కురిసే బడబాగ్నికి భయపడి చిన్నారి కోయిల దూరంగ జరిగింది. రాగం పైకి రాలేదు. కత్తి వేటుకి గొంతు నరాలు తెగినట్లు రాగాలకు బదులు రక్తాన్ని స్రవిస్తున్నాయి. కన్నీటి మడుగులో తడిసిన గుండె చైతన్యాన్ని కోల్పోయింది. శాస్త్రోక్తంగా శరీరాన్ని, మంత్రాల బాసలలో మనసుని అర్పించుకొన్న, తాను నమ్మిన తోడు శాస్త్రాలు, మంత్రాల వరకే పరిమితం అయింది. ప్రియుని హృదయాన్ని ప్రేమగ స్పృశించాలని ఆశగ ఏ మూలనో మిగిలిన మమతలు దీపాలు వెలిగించింది. తుఫాను గాలికి దీపాలు ఆరిపోయాయి. ఎక్కడ చూసినా చీకటి. అజ్ఞానంలా. అంత వరకు చదివి ఇక చదవలేనట్లు అసహనంగ కాగితాలను పక్కన పెట్టింది వైజయంతి. సాహితీ! ఈ కధను ఏ పత్రికకైనా పంపించావా! అడిగింది వైజయంతి.

లేదు విజ్జీ! పంపించాలని రాయ లేదు. అమెరికా వచ్చింతర్వాత ఇలా రాయాలనిపించినప్పుడల్లా రాస్తున్నాను. కాని ఏ పత్రికకు పంప లేదు, ముభావంగా అంది సాహితి.

సాహితి, వైజయంతి ఇండియాలో మంచి స్నేహితులు. ఇద్దరూ చదివిన చదువులు వేరయినా, ఆలోచించే విధానం, అభిప్రాయాలు ఒక్కటే. వారిద్దరి కుటుంబాల మధ్య గల స్నేహం కూడ వారి స్నేహాన్ని మరింత బల పరిచింది. వైజయంతి కంప్యూటర్స్‌లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేసింది. అమెరికాలో పి.హెచ్.డి. సీట్ వచ్చింది. సంప్రదాయ వాదులైన తల్లి తండ్రులు ఆడపిల్లలను అంత దూరం పంపించడం ఇష్టం లేక బాధ పడాడరు. అయినా వైజయంతి తల్లి తండ్రులకు నచ్చ జెప్పి అమెరికాలో పి.హెచ్.డి. చేస్తున్నది. సాహితి బి.కాం. చదివింది. సాహితి తల్లి మ్యూజిక్ స్కూల్ నడుపుతున్నారు. చిన్న తనంనుండే సాహితి సంగీతంలో మంచి ప్రావీణ్యాన్ని సంపాదించింది. మధురమైన తన కూతురి కంఠం వింటు ఆమె తల్లి సాహితి చేత కచేరీలు చేయించాలని ఆశ పడేది. ఇంట్లో అందరు సాహితిని పోస్ట్ గ్రాడ్యుయేషన్ చెయ్యమని అన్నారు. కాని సాహితి బి.కాం. అయింతర్వాత చదువు ఆపేసి తల్లికి మ్యూజిక్ స్కూలులో సహాయ పడడం ప్రారంభించింది. తరచుగ ఆల్ ఇండియా రేడియో, టి.వి.లో ప్రోగ్రామ్స్ ఇస్తుండేది. విద్వాంసుల దగ్గర సంగీతంలో మెలుకువలు తెలిసికొంటుండేది. ఒక రికార్డు కంపెనీ వారు ఆమె పాటలను క్యాసెట్‌లో ఆవిష్కరించారు. సంగీత రసానందం సాహితిలో చక్కని సాహిత్యాభిమాన్ని కలిగించింది. వైజయంతి అమెరికా వెళ్ళినా ఇద్దరూ ఉత్తరాల ద్వారా పలకరించుకొనే వారు. ఉత్తరాల విషయంలో వైజయంతి బద్దకం తెలిసిన సాహితి తానే ఎక్కువగ రాస్తుండేది. సాహితి పెండ్లి వార్త విని వైజయంతి సంతోషానికి హద్దులలేవు. పెండ్లి వార్త కంటే వరుడు అమెరికాలో ఉద్యోగం చేస్తున్నాడు అనే వార్త వైజయంతికి అంత సంతోషం కలిగించింది. 'నీ పెండ్లికి రాను. పెండ్లి అయి అమెరికా వస్తావు గదా! అప్పుడు అమెరికా లోనే కలుస్తాను.' అని ఉత్తరం రాసింది వైజయంతి. అనుకున్నట్లు సాహితి అమెరికా వచ్చి అప్పుడే ఎనిమిది నెలలు నిండుతున్నాయి. సాహితి అమెరికా వస్తే హాయిగ రెండు రోజుల కొసారి ఫోన్‌లో మాట్లాడుకోవచ్చు. సంవత్సరానికి రెండు సార్లు కలవచ్చు, అనుకున్న వైజయంతికి ఆశ్చర్యం ఒకటే మిగిలింది. ఎనిమిది నెలలలో ఒక్కసారి కూడ సాహితి వైజయంతికి ఫోన్‌కాల్ చేయ లేదు. వైజయంతి ఫోన్ చేసినప్పుడు నేను బాగున్నాను, అంతా బాగనే ఉంది, నువ్వెలా ఉన్నావు? అని అడగడం, వైజయంతి చెప్పిన మాటలు వినడం జరుగుతుండేది. కొత్త పరిసరాలు, కొత్త మనుషులు కదా అని వైజయంతి సమాధాన పడడానికి ప్రయత్నం చేసింది. మొత్తంమీద వేసవి సెలవలలో సాహితిని కలవగలిగింది వైజయంతి. వచ్చి రెండు రోజులయింది. కనిపిస్తే గలగల మాట్లాడడం, కదిలిస్తే రాగాలు తీసే సాహితి ఇంత మౌనంగ ఎందుకు మారిందో మొదటి రోజు అర్ధం కాలేదు వైజయంతికి. ఏదైన నోరు విప్పి అడుగుదామంటే సాహితి అత్తగారు గూఢచారిలా వారిద్దరి పక్కనే ఉండడం వైజయంతికి ఇబ్బంది కలిగించింది. సాయంత్రం ఆరు గంటలు కాగానే సాహితి భర్త శ్రీనివాస్ వచ్చేస్తాడు. రాగానే ఒక గంట టి.వి. చూస్తాడు. తరువాత అందరు భోజనాలు చేస్తారు. అతను అతని గదిలోకి వెళ్ళిపోతాడు. ఈ రెండు రోజులలో సాహితితో అతను ఒక్క మాట మాట్లాడడం కాని, నవ్వడం కాని చూడలేదు వైజయంతి. సాహితి ప్రవర్తన చూసి మొదట ఆశ్చర్యపోయినా, ముంజేతి కంకణానికి అద్దం ఎందుకన్నట్లు, కారణాలు భూతాల్లా పెద్దవిగ కనిపిస్తూనే ఉన్నాయి. ఫలితం, సాహితి పడుతున్న చిత్రహింస కూడ తెలుస్తున్నది. వారం రోజుల వెకేషన్‌లో మూడు రోజులయిపోయాయి. మిగిలిన మూడు రోజులలో తన స్నేహితురాలికి తానేం చేయగలదు. వైజయంతి ఆందోళన అధికమయింది. ఆ రోజు సాహితి అత్తగారు తలనొప్పిగ ఉందని మధ్యాహ్నం పెందలాడే తమ గదిలోకి వెళ్ళారు. సాహితి తాను రాసిన రచనలను వైజయంతికి చూపిస్తున్నది.

ఉపోద్ఘాతాలకి కూడ సమయాన్ని వృధా కానీయకుండా సాహితీ! నీ జీవితంలో ఏమి జరుగుచున్నది! నాతోనయినా కనీసం చెప్పక పోతే వేల మైళ్ళ దూరంలో ఉన్న మీ వాళ్ళకు ఎలా చెప్పగలవు? సూటిగ అడిగింది వైజయంతి. వైజయంతి ప్రశ్నకు సాహితి శోకం కట్టలు తెంచుకొన్నది. వైజయంతి ఆపే ప్రయత్నం చేయలేదు. ఉవ్వెత్తున అలలు ఎగసి పడుతుంటే అడుగున నిమ్నోన్నతాలు కనిపించవని ఆమెకు తెలుసు. కొద్ది సేపటికి నోరు విప్పసాగింది సాహితి. సారాంశం... శ్రీనివాస్‌కి ఇష్టం లేకుండా పెద్దవాళ్ళను కాదనలేక సాహితిని పెళ్ళి చేసుకున్నాడు. అతను సాహితికి శారీరకంగాను, మానసికంగాను దగ్గరకు రావడానికి ఏ విధమైన ప్రయత్నము చేయడం లేదు. కనీసం స్నేహితుడుగా కూడా ప్రవర్తించడం లేదు. మామూలుగా కాని, నవ్వుతూ గాని మాట్లాడడం అతనికి అసలు రాదు, కాని నువ్వేమి సంపాదించడం లేదు, నా మీద నువ్వు ఆధారపడి ఉన్నావు అని చాలా సులభంగా అంటాడు. సాహితి ఏమాత్రం పరిస్థితులు మారడానికి ప్రయత్నం చేసినా నీకు అంతగా ఇష్టం లేక పోతే ఇండియా వెళ్ళు అనడానికి సిద్ధంగా వున్నాడు. సాహితిలా అత్తగారు, మావగారు కూడ నిస్సహాయులు. అంత నిస్సహాయతలోనూ అవకాశ వాదన్ని విడనాడకుండా కొడుకుని ఏదైనా అనవలసిన సమయాలలో కోడలని అంటూ ఉంటారు.

విజ్జీ! విమానం దిగి ఇంటికి వచ్చాను. ఎనిమిది నెలలు అవుతున్నది. మళ్ళీ గడప దాటి పాదం బయట పెట్టలేదు. అమ్మ నాన్నలకు ఉత్తరం రాయాలంటే ప్రతిసారి ఒక యజ్ఞం చేసినంత పని. వాళ్ళు ఎయిరోగ్రామ్ ఇస్తే రాయాలి. లేక పోతే లేదు. స్వేచ్ఛకు మారు పేరు అమెరికా

అంటారు. ఇక్కడ నాకు కనీసం పోస్టాఫీసు కూడ దగ్గరలో లేదు. కనీసం నాకు ఫోన్ కాల్ చేయడానికి కూడ కుదరదు. నేను ఫోన్ చేయక పోయే సరికి రూపాయల్లో ఎంతో ఖరీదు అయినా అమ్మా వాళ్ళే అప్పుడప్పుడు ఫోన్ చేస్తున్నారు. డ్రైవింగ్ లైసెన్స్ తీసుకోవడం గురించి మాట్లాడినా, చదువు గురించి అడిగినా వింత జంతువును చూసినట్లు చూస్తున్నారు. నాకంటు ఒక అస్తిత్వం లేదు. నిస్సహాయురాలిలా మాట్లాడుతోంది సాహితి. ఏ తప్పు చేసానని భగవంతుడు నన్నిలా చిత్ర హింస పెడుతున్నాడు? అని ప్రశ్నిస్తున్న సాహితికి వైజయంతి సమాధానమేమియగలదు. కనిపించే మానవుడుని, కారణ భూతుడైన మానవుడిని ప్రశ్నించి సమాధానం రాబట్టలని మనం కనిపించని భగవంతుడిని ఏమని ప్రశ్నించగలము? అడిగి మన మీద మనం జాలి పెంచడం తప్ప. శారీరకంగాను మానసికంగాను భర్త అనబడే వానితో సంబంధం లేకుండ, క్షణం ఓదార్పు, అరక్షణం చిరునవ్వు లభించని జీవితంలో సాహితిని చూసి తట్టుకోలేక పోయింది వైజయంతి. సాహితి గుర్తొకొచ్చినప్పుడల్లా అదృష్టవంతురాలు, ఎవరిని పెండ్లి చేసుకున్నా వారి జీవితం ఆనందమయం, అని అనుకుంటుండేది వైజయంతి. అంత గుణవంతురాలు సాహితి. పుట్టుకతో తనకు లభించిన టాలెంట్స్‌కి మెరుగులు దిద్దుకుంటూ పెండ్లి అయే వరకు ఎంతో హాయిగ, ఆనందంగ సమస్యలంటే ఏమిటో తెలియని స్థితిలో పెరిగింది. అంత మాత్రాన సాహితి అసమర్ధురాలు కాదు. పరాయి దేశంలో 'నా' అన్న వాళ్ళు లేక, ఆర్థిక స్వేచ్ఛ లేక, ఎక్కడికీ వెళ్ళలేక, ఎవరితోను చెప్పుకోలేక, నిస్సహాయురాలై.

సాహితీ! పెళ్ళికి ముందు మీ ఇద్దరూ ఒక్క మాట కూడా మాట్లాడుకో లేదా?

లేదు. అన్నట్లు తల అడ్డంగా తిప్పింది. అత్తయ్యగారు వాళ్ళు, అమ్మ వాళ్ళకు బాగ తెలుసు. మా వాళ్ళు నా అభిప్రాయం అడిగారు. శ్రీనివాస్ మంచి వాడు. అమెరికాలో ఉద్యోగం చేస్తున్నాడు. అబ్బాయి తల్లి తండ్రులు మాకు బాగా తెలుసు. అసలు మా అంత మేము ఈ సంబంధం గురించి విచారించ లేదు. కట్నం ఎంత అడుగుతారో అని. కాని ఇప్పుడు వాళ్ళంతట వాళ్ళే మన కుటుంబం నచ్చి నిన్ను కోడలిగ చేసుకొందామని అడుగుతున్నారు. మాకు సంబంధం నచ్చినా తుది నిర్ణయం నీదే, అని అమ్మ నాన్న అన్నారు. విజ్జీ! నా విషయం నీకు తెలుసు. పెండ్లి విషయంలో ఎందుకో నా సెలక్షన్‌పై నా కంతగ నమ్మకం లేదు. అందుకే పెద్దవాళ్ళకు వదిలేసాను. అయినా విజ్జీ! ఇందులో ఎవరి తప్పు లేదు. ఇదంతా నా దురదృష్టం. ఎంతగ సహించి బ్రతుకుదామన్నా పాషాణంలా బ్రతకడం మాత్రం నావల్ల కావడం లేదు.

సాహితీ! సమస్య చిన్నదైనా, పెద్దదైనా, భయంకరమైనదైనా పరిష్కారమార్గం నువ్వే వెతుక్కోవాలి. ఇలా చెయ్యి, అలా చెయ్యి అని నేను చెప్తాను. ఆ మార్గాలు నీవున్న పరిస్థితులకు అనుకూలంగా ఉండక పోవచ్చు. కొన్ని సమయాలలో ఇతరులు చెప్పినట్లు చెయ్యడం వలన కొత్త సమస్యలు రేకెత్తవచ్చు. అతనిలో మార్పు వస్తుందని నీకు నమ్మకం ఉన్నదా? సూటిగా అడిగింది వైజయంతి.

ఇప్పటికి అలాంటి ఆశా భంగాలు చాలాసార్లు అనుభవించాను. ఇప్పుడిక ఆశతో కాదు. కర్తవ్యం అనుకొని ప్రయత్నించాలి. విరక్తిగ అన్నది సాహితి.

సాహితీ! నువ్వు ఉద్యోగం ఎందుకు చేయకూడదూ! ఉద్యోగం ఎంత చిన్నదైనా సరే ముందు మొదలుపెట్టి తరవాత చదువుకోవచ్చు. కొత్తగ కోర్సులు ఏవైనా చెయ్యొచ్చు. సాలోచనగ అన్నది వైజయంతి.

ఆ విషయంలోను గొడవలైనాయి. నా ముఖం చూసి ఎవరూ ఉద్యోగం ఇవ్వరట. ఇది నా భర్తగ పిలవబడుతున్న అతని స్టేట్‌మెంటే. ఇంట్లో ఉన్న ఈ ముగ్గురిని ఎదిరించి ఉద్యోగం చేసినా సమస్య పరిష్కారమవుతుందా? అనిపిస్తున్నది. నిరాశగ అన్నది సాహితి.

లాలనగ సాహితి భుజంపై చెయ్యి వేసి చూడు సాహితీ! ఇంత కాలంగ ఈ ఇంట్లో ఉంటున్నావు. వాళ్ళ బలహీనతలు, మొండితనాలు, అజ్ఞానం నీకు తెలిసినంతగ నాకు తెలియవు. ఒకటి మాత్రం నిజం నాకు తెలిసినంత మటుకు ప్రతి సమస్యకు ఒక చోట పరిష్కార మార్గ ముంటుంది. అందుకే మొదట చెప్పాను. బాధను నువ్వు అనుభవిస్తున్నావు. ఆ మార్గమేదో నువ్వే కనిపెట్టాలి. ఎదుటివాళ్ళు చెప్పే మార్గాలు ఎప్పుడూ సాక్షికాలే కాని సర్వస్వాలు కావు. కృత నిశ్చయంతో, నీలో నుండి బయలు దేరే ఆలోచనలే ఇప్పుడు కావాలి. ఏదైనా ఒకటి చెయ్యడం మాత్రం అవసరం. ఏమి చెయ్యకుండ ఇలా గడిపితే నీకు పిచ్చి రావడం మాత్రం నిజం. గట్టిగ అన్నది వైజయంతి.

నిజమే విజ్జీ! నీ మాటలు వింటుంటే చనిపోతున్న నా అస్తిత్వాన్ని బ్రతికించు కోవాలనిపిస్తున్నది. ఇటువంటి వైవాహిక జీవితాన్ని నేనెప్పుడూ ఊహించ లేదు. చూశావా విజ్జీ! డ్రైవింగ్ లైసెన్స్, ఉద్యోగం, చదువు ఇలా ప్రతి ఒక్కదానికి యుద్ధం చేయాలి. అంతెందుకు మనిషిగ అతనికి బ్రతకడం రాకపోయినా, అలా బ్రతకడానికి నేను చేసే ప్రతి ప్రయత్నానికి యుద్ధం చేయాలి. ఇంతకాలం ఇంటి నాలుగు గోడల మధ్య మగ్గుతూ మార్పు కోసం ప్రయత్నించాను. ఇక నుండి నా మార్పు నేను అన్వేషించడానికి వెలుపలి వెలుగు కోసం అడుగు బయట పెడతాను. కృశిస్తున్న ఆత్మ విశ్వాసాన్ని ప్రాణం పోస్తూ మాట్లాడుతున్నది సాహితి.


ఉద్యోగాలకి ఎలా ప్రయత్నం చేయాలో, భవిష్యత్తులో ఏ సమస్యలు వచ్చినా, ఏ ఏ డాక్యుమెంట్స్ దగ్గర ఉంచుకోవాలో అన్నీ వివరంగా చెప్తున్నది వైజయంతి, సాహితి శ్రద్ధగా వింటున్నది.

ఉద్యానవనంలో తోటి కోయిలమ్మ ఓదార్పుగా చిన్నారి కోయిల బాధ నుండి తేరుకొంటున్నది. ఇప్పుడిప్పుడే లోకాన్ని రాగరంజితం చేయలేకున్నా, జీవితంతో పోరాడడానికి సంసిద్ధమవుతున్నది.

* * * * * * * * * * *

పాఠకులారా! ఈ రచన కల్పితం కాదు. పాత్రల పేర్లు, ముగింపు మాత్రమే కల్పితాలు. మాతృమూర్తి, మాతృదేశాన్ని వదిలి 'ఆమె' అమెరికా వచ్చింది. వచ్చినప్పటినుండి ఈ రోజు వరకు 'ఆమె' పరిస్థితిలో మార్పు లేదు. వైజయంతి లాంటి స్నేహితురాలు ఉన్నా ప్రస్తుతం సహాయం చేయలేని పరిస్థితిలో ఉన్నారు. సహాయం చేయలేక కాదు, ఇతరులకు చేసే సహాయం కొన్ని సమయాలలో కొత్త సమస్యలను, ప్రమాదాలను సృష్టించవచ్చు. అందుకే పరిష్కార మార్గాలు 'ఆమె'లో నుండి బయలు దేరితే సహాయం చేయడానికి చిత్తశుద్ధి గల స్నేహితులు ఒకరిద్దరైనా ఉన్నారు.


ఈ కథ 'ఆమె'కే అంకితం. ఆమె జీవితంలో వసంతం చిగురించాలని, జీవితంలో పోరాడటానికి లోన శక్తి ఆమెకు కలగాలని ఆశిస్తూ...



# The 'Raja' of art & culture

By P. Ravi & P. Vivek

## RAJA-- LAKSHMI



VISAKHAPATNAM: Optimism, brilliance and competence are so well blended in Mr P V Ramanaiah Raja. He is a real art lover and top industrialist of Andhra Pradesh and he could cut the Gordian knot with ease, style and evading every hurdle.

Mr Ramanaiah Raja richly deserves accolades as he is turning out a considerable and yeoman service to the sphere of culture in promoting and spreading also. Even to attain celestial grace and laudation 'social work and dedication' are very characteristic factors. Mr Ramanaiash Raja & his outstanding work should be read like a poem and octette while assimilating his total personality at leisure. The pleasant talk and personality always hover in people's mind.

In this megapolis (Vizag) or at Madras, he could be reckoned as a real Moghul, while planning in his forte. Every one feels to be obeisant at the very first approach and he would certainly cast a spell in any business meet or a casual social gathering.

Mr Ramanaih Raja belongs to Pandrangi village near Vizianagaram and had his formal education at M R College High School Vizianagaram.

He is so smart even at the age of 67, exhibiting vivacity in any vocation. Initially, he was doing the business of oils and their extractions as an mediatory between the seller and the buyer. During 1963 the young businessman shifted to Madras as inspired by Dr Gupta, (uncle of Mr Ramanaiah Rja). He joined as a partner in M/s. Yadalam & Company, which deals in oils and allied products.

During 1968, Mr Ramanaiah Raja had started his own line as a purchaging agent for the reputed Tata Oil Mills on the commercial map of madras which is a meaningful and mellifluous turn.

Mr. Ramanaiah Raja has given to his career. He creates a positive environment as he is sanguine sure and bold. Respect, esteem, glory just had fallen on him as he is an accomplished executive with cautious strides. He now lives at Alwarpet (Madras) in his own dwelling for 15 days and another half of the month at Visakhapatnam, which he likes most. By dint of his ardent work, during 1982(83, he was unanimously elected president of Hindustan Chamber of Commerce as he is commendable in the business lane. The prestigious chamber was dounded by Mr C M Kothari. at Madras, mr Ramanaiah Raja was associated with IJRoW Gollapudi Maruthirao, B S R Krishna, Vidwan Viswam, & other top personalities.

### Raja- Lakshmi

During the summer of 1979, a function was arrangod at Hyderabad where a kavi samkalanam was dedicated to Ramanaiah Mr Raja by Viswam (the luminary). Then in the mind of Mr Ramanaiah Raja, a flash has come and it had taken the shape of Raja-Lakshmi Foundation at Madras The foundation was set up to honour top people in various walks of life (i.e.,) literature, arts, science, journalism etc.m The award shall be given on November 19 every year and the award amount currently is Rs. 50,000/-. The recipient of "Raja-Lakshmi Award' will be invited by 'T.F.A.S' New Jersey, and he/she will be honourd with the following pecuniary benefits.

1) Dr. K.V. Rao & Jyotirao award of 2,000 dollars
2) Dr S Chalapathirow of Colorado - 500 dollars
3) Dr M Sarma of Washington (Through Greater Washington Telugu Society) 500 dollars

After Raja-Lakshmi Foundation was founded, the following stalwarts were honoured.


Sri Sri (1979) - Mangalampalli Balamurali Krishna (1980) Vempati China Satyam (1981) Venu Madhav (1981) S Lakshmi Narayana (popularly known as Bommala Bapu) (1982) - Y Naidumma (1983) Tanguturu Suryakumari (known for her vibrant voice) (1984) and so many other exponents.

In early nineties, Mr Ramanaiah Raga ventured into U & M Builders (P) Limited at Dasapalla Hills, Visakhapatnam, as he revealed that he liked Visakhapatnam with it's idyllic surroundings and a view of the Bay. After acquiring about 19000 sq. yads, he had plans to raise certain dwelling units (totally as narrated 9 blocks & a row of houses). If all the blocks would come to being, certainly the area shall become a mini-India.

He is a believer of luminiferous God, old saints & seers. He had visited many times Belur (Bengal) & Jai Ram Bathi and he is an andent follower of Ramakrishna Parama Hamsa. Recently, he had arranged a dance recital Eswari from the USA in a magnificent way on the request made by Vempati China Sathyam fo Madras. It shows really the exceptional interest to promote a danseuse and also the same performance had been appreciated profusely by the popular police chief Dr D T Naik.

Such noble, stately and affable personality is Mr Ramanaiah Raja.

DECCAN CHRONICLE, VISAKHAPATNAM, MONDAY, JUNE 27 1994



# SRI RAJA LAKSHMI FOUNDATION

5, SECOND CROSS STREET, T.T.K. ROAD, MADRAS – 600 018. INDIA
PHONE: 453138/451565 CABLE: KRUPA FAX: 91-44-458354

## RAJA - LAKSHMI AWARD 1994 TO Prof. G. RAM REDDY

Sri Raja Lakshmi Foundation Award of 1994 is awarded to eminent Educationist and UGC Chairman Prof. G. Ram Reddy. The award consisting of Rs. 50,000 and a citation will be presented to him at a function on November 19, 1994. In his capacity as recipient of this Awad, Prof. G. Ram Reddy will be invited to the US, by the Telugu Fine Arts



Society, NJ, USA., to receive Dr. K. V. Rao and Dr. Jyothi Rao award of USD 2,000 and another USD 500 from Dr. and Mrs Chalapathi Rao Somayajula of Colorado Springs, CO. He will also receive USD500 fromDr. and Mrs. Sarma Modali of Washington through Greater Washington Telugu Society.

Prof. Ram Reddy presently Chairman of University Grants Commission, is an eminent educationist with rich experience and great insight. He has many firsts tohis credit. He was First Vice-President of the Commenwealth of Learning at Vancouver, Canada, First Vice-Chancellor of Indira Gandhi National Open University, his own brainchild, First Secretary- General of Asian Association of Open Universities, Bangkok and First Vice-Chancellor of the AP Open University., Hyderabad.

An eminent Educationist, Dr. Reddy is the father of the concept of Open University System in India, throwing open the ivory doors of education to the common man. He has published many books and research papers covering the field of education. In spite of all this, Dr. Reddy, a professor of political science and public administration, at heart still likes research and continues to write articles on politics and related matters.

TFAS congratulates the winner.

## RAJA - LAKSHMI LITERARY AWARD 1994 TO Dr. P. S . R. APPA RAO

Sri Raja LakshmiLiterary Award of 1994 goes to Prof. Ponangi Sreerama Apparao, popularly known as PSR Appa Rao. The Award consisting of Rs 10,000 , a citation, another Rs 10,000 as MAN-MAP Award and Rs 5,000 by Sri Kalasapudi Srinivasa Rao, New York, USA will be presented to him at a function on November 19, 1994.



His translation with commentaries of Bharat's Natyashastra adn Nandikeswara's Abhinaya Darpana are considered indispensable works by scholars, critics and dancers alike. His works on Satvikabhinaya, ad the gestures of head, hand and limbs are of great importance to every student of classical dances.

In his career spread over 5 decades he made very significant contribution to the field of culture as a teacher and later as an administrator. Starting his career as a lecturer, Dr. Appa Rao retired as Director of Cultural Affairs, Government of Andhra Pradesh, in 1983.


Out of his twenty and odd books on various aspects, Appa Rao reflects a strong sense of cultural unity. His scholarship on drama, dance, contribution of Telugus to dance and the Indian Theatre is astonishingly deep and distinctive. Dr. Apparao was Treasurer and Secretary for a few years to the AP Sangeeta Nataka Academy. He was General Secretary to the First World Telugu Conference. He received several awards and rewards including the prestigious Central Sahitya Akademi Award in 19 61.

The MAN-MAP award, was instituted by Dr. MDN Rao of USA in memory of his parents, Sri mithinti Adinarayana and Smt. Mithinti Annapoornamma.

TFAS Congratulates the winner.

## in Visakhapatnam

# A property so exclusive you could compare it to a rare diamond!



### A perfect setting for gracious living.
Located atop Krupa Hills at Waltair Uplands in Visakhapatnam, Seashells has created a perfect setting for gracious living.

Stepping out of your door at Seashells will be like stepping into the luxurious environs of a country club. Where you can enjoy splendid recreational facilities like swimming, tennis, jogging, gym work-outs and more.

### A choice of living units
Seashells offers both Row Houses and Apartments with different areas and plans. A total of 204 living units are available. Most of the Apartments offer a breath-taking view of the sea.

### The living units: Architectural masterpieces.
The living units will be functionally efficient and aesthetically pleasing.

The goal of the architects and builders of Seashells is to make it a landmark in Visakhapatnam and possibly in the country.

### Facilities:
- Adequate guest car park.
- Laundromat, Shopping Arcade, Temple, Servant Quarters, Water purification system
- Maintenance Workshop.
- Large party plot for religious and cultural functions.
- Club House.
- Swimming Pool.
- Children's Park.
- Gymnasium and Tennis Courts
- Jogging Track.
- Landscaped green pockets with sit-outs and walk-arounds.
- Dish Antenna.

For people who look for a rare diamond amongst the millions of real estate properties in the country, Seashells will be a valuable find.

# Seashells
## Atop Krupa Hills

- Fire safety and fire fighting facilities.
- Garbage chutes for waste disposal.
- Adequate water supply - Tubewell and Municipal water.
- Gymnasium.
- Creche.
- Ownership covered cark park
- Provision for Telecommunication system.

AFTER SEVERAL YEARS OF PLANNING, THE SEASHELLS CAME INTO EXISTENCE AS PLANNED. THREE BLOCKS HAVE BEEN CONSTRUCTED AND ARE CURRENTLY BEING OCCUPIED. RESERVATIONS WITH DEPOSITS ARE BEING ACCEPTED FOR OTHER BLOCKS.

**Visakhapatnam is fast expanding as major industrial center as per the enclosed news item. If you are looking for safe and sound investment, SEASHELLS is the answer. When you're in Visakhapatnam, please come to Seashells and look for yourselves the serenity of environment, the beauty of of the locale, the solidarity of construction and the sincerity of the builders.**

Promoters : **Ugesh & Madhav Builders Pvt. Ltd.** **Mr. P.V. Ramanaiah Raja, Managing Director**
Registered Office: 1. C Century Plaza, 560 - Anna Salai, Madras-600 018. Cable : KRUPA Phones : 457101, 457415, 457220 Fax : (91) 44-458354.
Vizag Office : No. 11-2-1, Waltair Uplands, Visakhapatnam-530 003. Cable : KRUPA Phone : 66264
Architects DESIGN PLANNING SERVICES, 51/A, Thakorebaug Flats Annexe, Navrangpura, Ahmedabad-380 009.

Contact in USA: International Product & Technology Exchange, Inc., **Dr. Kidambi Raghunath, President**
1 Woodlake Drive, Piscataway, NJ 08854-5110, Phone: (908) 463-1220, Fax: (908) 463-1221

Paid Advertisemer



# ఇంద్రభవనాన్ని తలపించే 'సీ షెల్స్'

ఒక అద్భుతమైన భవనాన్ని చూసిన వ్వరు ఇంద్రభవనాన్ని గుర్తుకు తెస్తోందంటూ వ్యాఖ్యానించడం సహజం. నిజమైన ఇంద్ర భవనాన్ని ఎవరూ చూసివుండరు. అయితే విశాఖ సాగరతీరంలో నిర్మించిన 'సీషెల్స్' అపార్ట్‌మెంట్ల సముదాయాన్ని చూసినవాళ్ళు కూడా ఇంద్రభవనం అంటే ఇలాగే వుంటుందని ఒప్పుకుని తీరుతారు.

రాజా-లక్ష్మి ఫౌండేషన్ వ్యవస్థాపకులు శ్రీ రమణయ్య రాజా సుమారు 17 కోట్ల రూపాయల వ్యయంతో ఈ అపార్టుమెంట్ల సముదాయాన్ని నిర్మించడానికి పూనుకొన్నారు.

నగరం నడిబొడ్డులోనే సముద్రానికి సమీపంలో ఒక 'దీవి'లాంటి ప్రదేశంలో ఈ అపార్టుమెంట్ల నిర్మాణాన్ని చేపట్టడం విశేషం. ఈ అపార్టుమెంట్లు నిర్మించిన ప్రదేశానికి వెళ్ళేంత వరకూ అక్కడ అంత పెద్ద పెద్ద భవనాలు వుంటాయని ఎవరూ ఊహించలేరు. వాల్తేర్ అప్‌లాండ్స్‌లో దివినుంచి భువికి దిగివచ్చినట్టు వున్న ఈ భవనం నగరంలో అందర్నీ ఆకట్టుకుంటోంది.

అపార్టుమెంట్లు ఎన్నో వుంటాయి. కేవలం కిచెన్, డైనింగ్ రూమ్‌లతో రెండు బెడ్ రూమ్‌లు కట్టేసి ఇచ్చేయడంతో ఫ్లాట్ పూర్తయిందనుకుంటే సరిపోదు. అన్ని సదుపాయాలూ అందజేయాలి. ఏ వస్తువు కావాలన్నా ఎక్కడికీ పోనవసరం లేకుండా సకల సదుపాయాలూ వుండాలి! అదే ఆలోచన రమణయ్య రాజాకు కూడా వచ్చింది. అందుకే రాష్ట్రంలో మరెక్కడా ఎవరూ నిర్మించని రీతిలో 'సీషెల్స్' ప్రాజెక్టును తీసుకున్నారు.

మిగిలిన అపార్టుమెంట్లతో పోలిస్తే ధర కూడా ఎక్కువేమీ కాదు. కానీ సదుపాయాలు మాత్రం సర్వం వున్నాయి. ఈ ప్రాజెక్టు మొదటి దశలోని ఒక బ్లాకు మాత్రం ఇప్పటికి సిద్ధమైంది. మిగిలిన బ్లాకులు కూడా రేపోమాపో ప్రారంభానికి సిద్ధమవుతున్నాయి. మొత్తం ప్రాజెక్టు పూర్తయ్యే సరికి సదుపాయాలు అన్నీ సమకూరుతాయి.

కారు పార్కింగ్, స్విమ్మింగ్‌పూల్, జిమ్నాజియం, క్లబ్ హౌస్, టెన్నిస్ కోర్టు, జాగింగ్ ట్రాక్, లాండ్రోమాట్, షాపింగ్ ఆర్కేడ్, ఇంటర్‌కమ్ సిస్టమ్, గ్యాస్ బ్యాంక్ (?), డిష్ ఏంటెనా, ల్యాండ్ స్కేపింగ్, గెస్ట్ కార్ పార్కింగ్, పిల్లల ఆటస్థలం, పార్క్, దేవాలయం, సర్వెంట్స్ క్వార్టర్స్, మంచి నీటిని శుద్ధిచేసే విధానం.

ఇన్ని సదుపాయాలు మరే అపార్టుమెంట్లలోనూ కనిపించవేమో!

అహ్మదాబాద్‌కు చెందిన ప్రసిద్ధ ఆర్కిటెక్ట్ 'కీర్తిషా' ఈ భవనాలకు డిజైన్ చేసారు. ఈ డిజైన్‌కు సుమారు 25 లక్షల రూపాయలను ఫీజుగా చెల్లించారంటే డిజైన్ పట్ల ఎంత ప్రత్యేక శ్రద్ధను తీసుకున్నారో అర్థమవుతుంది.

విద్యుత్ కనెక్షన్లకు సంబంధించి ఎమ్.సి.బి. విధానాన్ని ప్రవేశపెట్టారు. అల్యూమినియం పౌడర్ కోటెడ్ కిటికీలను ఏర్పాటు చేశారు. టేకు కలపతో తలుపుల్ని తయారుచేయించారు. సిరామిక్ ఫ్లోరింగ్. మార్బుల్ స్లాబ్స్‌తో కిచెన్. స్టెయిన్ లెస్ స్టీల్ సింక్‌లు. కారిడార్ అంతా చైనా మొజాయిక్ ఫ్లోరింగ్. ఇరవై నాలుగు గంటలూ నీటి సదుపాయం" ఇవన్నీ 'సీ షెల్స్' ప్రత్యేకతలు.

సహజంగానే ఎవరైనా ఫ్లాట్ కొనుక్కునే వాళ్ళు నిర్మాణంలో మంచి నాణ్యతను ఆశిస్తారు. ముందు ఫ్లాట్ కొనుగోలుదారులతో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం అన్ని సదుపాయాలూ ఇచ్చి తీరాలి. ఆ విధంగా ఎక్కడా రాజీపడకుండా ఖర్చుచేసినట్టు రాజా చెప్పారు.

'సీ షెల్స్' ప్రాజెక్టు "ఒక పర్యాటక ప్రదేశంగా వుండాలి" అనేది ఆయన కోరిక. విశాఖ వచ్చేవారు సీ షెల్స్ చూసి వెళ్ళాలి అని అనిపించుకునే స్థాయిలో దీని నిర్మాణాన్ని శ్రీ రాజా చేపడుతున్నారు. 1995 డిసెంబర్‌నాటికి ఈ ప్రాజెక్టును పూర్తిచేయగలమన్న ఆశాభావాన్ని శ్రీ రమణయ్య రాజా వ్యక్తం చేశారు.


–వి.వి. రమణమూర్తి

('ఆంధ్రజ్యోతి' బ్యూరో) విశాఖపట్నం

26-6-94 ఆదివారం

Free from the shackles of restrictions, India has emerged as the mega-market of the '90s.

India has the 12th largest Gross Domestic Product in the world.




NRI deposits in India touched US $8.5 billion.

# THE EXCITING INVESTMENT OPPORTUNITY CALLED INDIA.




US $4200 million raised from Indian Capital Market in '91- '92.




Only State Bank gives you India like nobody else can.



An international network of 49 State Bank offices in 33 countries.




State Bank has assets of US $32 billion.



State Bank handles 40% of India's foreign trade.

One out of every four NRIs globally, banks with State Bank.



State Bank is the only bank from a developing country in Asia, ranked among the top 25 Asian banks.

Now, check out these highly rewarding plans for NRIs.

## COME, CHECK IT OUT.

* Non-Resident (External) Rupee Account (NRE) * Foreign Currency (Non-Resident) Account (FCNR)
* Non-Resident (Non-Repatriable) Rupee Deposit Account. All offering some of the world's highest interest rates.

**YES**, I'm interested. Send me details on State Bank's NRI savings plans.

Name: ______________________

Address: ______________________

______________________

Tel: ______________ Fax: ______________

**Mail to State Bank of India office nearest you.**

**STATE BANK OF INDIA**

NRI SERVICES

**New York:** 460 Park Ave., NYC, NY 10022 / 1-800-6 DIAL SBI / 1-212-735-1766 **Flushing:** 42-08 Main St., Flushing, NY 11355 / 1-718-445-3900 **Chicago:** 19 S. LaSalle St., Suite 200, Chicago, IL 60603 / 1-800-621-1299 / 1-312-621-1200 **Washington:** 2001 Pennsylvania Ave., Suite 625, Washington, DC 20006 / 1-202-296-4061 **(California Subsidiaries) Los Angeles:** 707 Wilshire Blvd., Suite 1995, Los Angeles, CA 90017/ 1-800-252-7250 **Artesia:** 17127 Pioneer Blvd., Suite A, Artesia, CA 90701 /1-310-865-5009 **CANADA– Toronto:** Suite 800, Royal Bank Plaza – North Tower, 200 Wellington, Toronto, Ontario M5J 2J2 Canada /1-416-865-1735 **Vancouver:** 104-1001 West Broadway, Vancouver, B.C. V6H 4B1 Canada / 1-604-731-6635

## BECAUSE HOME IS WHERE AN NRI'S HEART WILL ALWAYS BE

* These deposits are held in India and are accepted in accordance with Reserve Bank of India's or State Bank of India's programs for Non-Resident Indians and are not insured by FDIC or CDIC nor by any insurance corporation outside India. These are not the obligations of offices of State Bank of India in U.S.A. and there is no recourse against the Banks' branches located outside India.

Photos Courtesy of Air India Library

TCD/MTM R 1/94

# A STEP IN THE RIGHT DIRECTION

## WHAT HAS TFAS DONE FOR MY GENERATION?

- Vasudha Bhavaraju
Lancaster, PA

Last summer, the Telugu Fine Arts Society (TFAS) sponsored a competition to recognize youth members who have made outstanding contributions to TFAS and to the Telugu community. What ensued following the announcement of the competition and its reasonable criteria was not surprising; in fact, it was almost expected based upon the past history. The competition had an initial deadline of July 1, 1993. By that date, no nominations were received. The deadline was moved up to September, still no nominations. When the final extension to November had arrived and passed with no response from the community, the trustees finally took the task upon themselves and selected a group of well-deserving, yet modest high school and college students.

TFAS was founded ten years ago with a purpose of bringing together Telugus in the tri-state area and with a long-term goal to preserve Telugu culture for my generation - those born and/or raised in the U.S.. For ten years, TFAS and its dedicated trustees have taken great efforts to try to get this very generation involved in several aspects of TFAS. A trustee position responsible for youth activities was created to assume this role. The Society has encouraged participation in cultural functions. A small number of dancers and singers performed. It has offered essay contests with attractive prizes. A few ventured to put their thoughts down on the paper, but hardly enough to call it a legitimate contest.

In the winter of 1993, a group of six college students got together and created a '**Step in the Right Direction**'. This section of Telugu Jyothi was devoted to Telugu youths growing up in America and their interactions with their family, friends, and community. The unique format featured articles, snippets of facts, an advice column, and a monthly "Point to Ponder" - a non-judgmental observation of Indians, made by Indians. 'A Step in the Right Direction' tried to get away from the overdone topics of "dating vs. arranged marriage" and "the misunderstood rebellious teenager". Instead, the four pages touched on more common, but often overlooked issues such as simple disagreements on clothes or studies or identity within a college campus.

The intentions of the founders/editors were to write the first few monthly issues themselves, and then watch the interest catch on so that TFAS members would soon send in their own viewpoints. Perhaps the editors were a bit too idealistic (it took a while for even Dear Abby to establish herself!) Or may be the world was not full of born writers who enthusiastically stand on their soap boxes and preach to others. The group decided to give the Telugu community the benefit of the doubt, and with the continued support of the TFAS executive, they put out several more issues themselves.

Even through their weeks of final exams at college or the hectic summer months, 'A Step in the Right Direction' appeared. Still, no response, not even a mention that anyone was reading the words of a group of students whose only goal was to shed a little light on problems most people don't see - or may be don't want to see. Finally, after a desperate closing line that read "the members of 'A Step in the Right Direction' regret to inform you that this will be the last issue unless a response is heard. Is anybody out there?", the disgruntled editors ceased publication.

So what has TFAS done for my generation - this peculiar breed of American and Indian, the proclaimed future of Telugus in America, the key to achieving the goal of the founders of TFAS ten years ago? TFAS has done quite a bit. What had my generation done for TFAS in return - their ancestors, their closest link to the past, their key to maintaining their distinct culture instead of melting in with all the other ethnicities in the melting pot? They have done little, if nothing at all.

With the exception of a few, the majority of youths just do not seem interested in what is being placed before their eyes. When some have participated in functions, many of my peers, instead of watching, spent their evenings roaming the halls because these family programs are "boring". When TFAS arranged "no-one-over-25-years-old-allowed" picnics, attendance was minimal.

I may not be able to read and write Telugu fluently. I never learned Bharatanatyam, nor can I sing Carnatic raga. What I can do is appreciate Telugu literature, dance, and music. Because of that appreciation, I honestly believe that my children will respect more Telugu culture than the children of anyone who does hold those above talents, but takes no interest in the talents or efforts of others.

—CONTD. P.30

# The Marriage ....

D. Sreenivasa Rao Wappingers Falls, NY.

*We address two important social issues – caste and marriage. This article makes no attempt at a thorough scientific analysis of these two issues; and despite a pretense to that effect, it is essentially a tounge-in-cheek, back-of-the-envelope write-up. Explicit reference to a certain caste is warranted, and the choice was based on how emphatically it would make the point. Any resemblance to people, living or dead (mostly living – dead people don't seem to bother about marriage) is purely a coincidence. The author and TFAS disown any responsibilty for actions (specially of disgruntled nubile persons) that may result from reading this article.* – DSR

Whether it was the Medieval English poet Robert Herrick, who exhorted people to follow their hearts in marriage when he said (in his famous *To the Virgins, To Make Much of Time*)

> That age is best which is the first,
> when youth and blood are warmer;
> ........
> Then, be not coy, but use your time
> and while you may, go marry;
> for having lost but once your prime,
> you may forever tarry.

or the anonymous philosopher who advised us to be more spiritual about it when he said 'marriages are made in heaven', the problem of finding a suitable partner in life has been a nagging question faced by humanity since time immemorial. The cornerstone of a successful marriage, and possibly its most important ingredient, is compatibility between the two partners. Starting from trivial things like the temperature in the bedroom, right upto important issues like timely praise for the lady's new petticoat, a reasonable amount of compatibility, aided by an adjusting temperament, is crucial for marital harmony and domestic bliss. Unfortunately, such important human traits do not lend themselves to easy judgement beforehand, except through long drawn observations; and social groups through the ages have tried to evolve means of making a best possible estimate that would serve this purpose. In western civilizations, the concept of dating is a manifestation of such a desire to size-up a possible life partner. In the Indian context, since the traditional values leave little room for pursuits like dating, and since there is a higher probability that two people born and brought up with similar social, economic and family backgrounds would be more compatible, our value system has sought to enforce a strict 'caste' code with regards to marriage and the choice of partners.

Undoubtedly, a decidedly impersonal criterion like caste would engender a lot of undesirable consequences in something as intimate as marriage. The personal demands on the partners apart, it is easy to see that from a broad scientific perspective, such a system enforces a form of Mendelian selection in our society. By carefully controlling the breeding patterns in his experiments, Gregor Mendel proved that some plants could turn out to be weak and some strong. Biologists can easily see that the caste system, through its implied Mendelian selection, is creating in our midst, unbeknownst to us and enthusiastically nurtured by us, a weaker class of people who cannot possibly survive in a Darwinian 'survival-of-the-fittest' world. To put it mildly, we the humans are playing God by enforcing this controlled experiment; and although geographical and linguistic barriers might eventually imply such a selection, we are hastening the same through our steadfast adherence to the caste system.

It seems, however, that our ancestors were aware of these factors to some small extent. Thus, we have, in some classes of the society, a set of rules and guidelines that prohibit marriage between persons who have had a common lineage until a few generations ago, or those who have common saints in their ancestry, etc. In this modern day and age, however, it is highly unlikely that such guidelines can be implemented with precision. Moreover, such rules and regulations, albeit set forth with wisdom and foresight, are more often than not subject to unscientific and irrational interpretations by people who are wont to give importance to the peripheral rituals than to the spirit of such guidelines. One of the most important consequences of such inexplicable obstinacy, and one which aggravates the evils of Mendelian selection the most, is the extremely reduced choice a person has in selecting his or her partner. Even if we were to limit ourselves to the people within ones linguistic group, viz., telugus in this case, it is not an exaggeration to say that the caste resrictions enormously narrow down a person's choice to maybe a few tens of eligible partners!

Caste issues apart, let us say (without much loss of generality) that a 27 year old man wants to enter into wedlock with a lady in the 21-26 age group. Since the sex ratio in India is about 50:50, and since there are roughly 60 million telugu-speaking people, we see that we have about 30 million women to be considered. Since the average life expectancy is close to 60 years, and it is reasonable to assume that the population will have an uniform distribution in any given five year interval, some simple arithmetic will leave us with about 2.25 million women to be considered. Note here all these figures are on the optimistic side, and actual figures are more likely to be lesser. Since the literacy rate among Indian women is about 27%, it means only about 0.6 million women are literate (meaning they are educated upto the seventh grade). Let us assume that the groom in question is well educated, and wants to marry a person with atleast a college degree and a fairly cosmopolitan upbringing. Since about 23% of Indian women live in towns, and since about 15% of them have a college education, we see that the number of women we have to consider comes down to about 15,000. In the Indian context, it is not unlikely that atleast half of these women would be married before they are about 21-22, bringing down our eligible number to 7,500. If we add to this the restriction that the lady should have a further higher education, like a graduate degree, we see that the number to consider is atmost about 2500.

CONTD P. 30

# పెళ్ళి భాగోతం

దేవరకొండ శ్రీనివాస రావు Wappingers Falls, NY, 12590.

*We address two important social issues – caste and marriage. This article makes no attempt at a thorough scientific analysis of these two issues; and despite a pretense to that effect, it is essentially a tounge-in-cheek, back-of-the-envelope write-up. Explicit reference to a certain caste is warranted, and the choice was based on how emphatically it would make the point. Any resemblance to people, living or dead (mostly living – dead people don't seem to bother about marriage) is purely a coincidence. The author and TFAS disown any responsibilty for actions (specially of disgruntled nubile persons) that may result from reading this article.* – DSR

కాపురం చేసే చందం కాలు తొక్కినప్పుడే తెలుస్తుందంటారు. పెళ్ళిలో ఏదో సరదాకి కాలితో బొటనవేలుని తాకాల్సినదిపోయి, ఆ నారీమణి మొగుడిచేత 'అమ్మో, అమ్మో' అనిపించిందంటే ఇక ఆ కాపురం ఎలా సాగుతుందో వేరే చెప్పనక్కరలేదు. 'భోజనానికి టైమైపోతోంది. నీ పాదపూజ చేయాలి, తొందరగా కూర్చుని తగలడు' అని తిట్టిన తిట్టు తిట్టకుండా ఆ భార్య అర్భకపు మొగుడిమీద తనకున్న పతిభక్తి నిరూపించుకుంటుంది. ఒకవేళ భార్య సాధ్వీమణి అయ్యి భర్త కర్కోటకుడైతే, 'కార్యేషు దాశి' అన్నారు కదా అని భార్యని నిజంగానే దాశీ మనిషిలా చూడవచ్చు. రెండు చక్రాల్లో ఒకటి ఇరుసు తప్పినా బండి నడవదు కాబట్టి, కాపురం సవ్యంగా సాగడానికి భార్యా భర్తలిద్దరూ దాదాపుగా ఒకే రకమైన మనస్తత్వాలు వున్న వారు అవడం, టూకీగా చెప్పాలంటే 'ఎడ్డెం అంటే తెడ్డెం' అనకుండా వుండడం అత్యంత ప్రధానం. సంసారంలో ఇటువంటి అనర్థాలకు, అవతల మన్స్పర్థలకు తావు వుండకూడదనే పశ్చిమ దేశాల వారు 'డేటింగ్' విధానాన్ని అవలంబిస్తూ వుంటారు. మన దేశంలో డేటింగుకు ఆట్టే తావు లేదు కబట్టే, ఒకే రకమైన సామాజిక, కుటుంబ పరిస్థితుల్లో పెరిగిన మనుషుల మనస్తత్వాలు ఒకే రకంగా వుండడానికి ఎక్కువ అవకాశం వుంది కాబట్టే, మన పెద్దలు వివాహ విషయాల్లో ఖచ్చితమైన 'కుల' వ్యవస్థను పాటించారు అన్న నిజం సులభం గానే మనకి బోధ పడుతుంది.

'కులం' అనే ఇటువంటి 'ఇంపెర్సనల్' వ్యవస్థ వల్ల కలిగే అనర్థాలు కోకొల్లలు. వివాహ విషయాలలో ఈ కుల వ్యవస్థ ద్వారా మన సమాజంలో ఒక రకమైన 'మెండెలియన్ సెలెక్షన్' అమలు చేయబడుతోంది అని జీవశాస్త్రజులు ఇట్టే గ్రహించగలరు. మెండెల్ చేశిన పరిశోధనల్లో ఎలాగైతే కొన్ని చెట్లు పుష్టిగా, కొన్ని దుర్భలంగా మిగిలాయో, అలాగే మన సమాజంలో కుల ప్రాతిపదిక మీద జరిగే వివాహాలు మనకి తెలియకుండానే ఒక దుర్బల జాతికి అంకురార్పణ చేశాయి, చేస్తున్నాయి. అపర సృష్టికర్తల్లా మనం ఈ కుల వ్యవస్థ ద్వారా మనలో మనమే ఒక 'కంట్రోల్డ్ ఎక్స్పెరిమెంట్' నడుపుతున్నామనడంలో సందేహంలేదు. ప్రపంచంలో ప్రతి వివాహ వ్యవస్థకు వాటి లోటుపాట్లు వున్నాయికాని, పైన చెప్పిన 'మెండెలియన్ సెలెక్షన్' వీటన్నిటిలో అత్యంత తీవ్రమైనదిగా తోస్తుంది.

ఇటువంటి విషయాలు కొద్దో గొప్పో మన పూర్వీకులకు తెలిసినట్టే కనపడుతుంది. అందుకే కొన్ని కులాలలో ఏడు తరాల దాక ఒకే పూర్వీకులు వున్నవారూ, ఉమ్మడి ఋషి-మునులు వున్నవారూ వివాహాలు చేసుకోకూడదని నియమ నిబంధనలు విధించడం జరిగింది. కానీ ఇప్పటి సమాజంలో ఇవన్నీ ఖచ్చితంగా అమలు జరిగే అవకాశం లేదు. పైగా 'ఇదిగో తోక అంటే అదుగో పులి' అనే మనుషులు తమకి తోచిన విధంగా ఈ నియమాలని అన్వయించుకుని, అప్రస్తుతమైన వాటికి ప్రాధాన్యం ఇచ్చి, వాటికి లేని ప్రాముఖ్యం కల్పించి, నిర్హేతుకమైన మొండితనంతో ఈ అనర్థాలను శృతిమించ చేస్తూవుంటారు. వీటిలో మొదటిది ప్రతి మనిషికీ జీవిత భాగస్వామిని ఎంచుకోవడంలో లభించే అతి కొద్ది ఛాయిస్. భాషకీ, సంస్కృతికీ దగ్గర సంబంధం వుంది కాబట్టి భాషకి ప్రాధాన్యం ఇచ్చినా, తామరతంపరగా వున్న ఈ 60–70 మిలియన్ల తెలుగువారిలో ఈ కుల నియమాలను అనుసరించి వివాహం చెసుకోగోరే వారికి బహు కొద్ది మంది మాత్రమే లభిస్తారు అనడం అతిశయోక్తి కాదు.

కులాల ప్రసక్తి పక్కన పెట్టి, ఉదాహరణగా ఒక 27 సంవత్సరాల కుర్రవాడు 21-26 సంవత్సరాల మధ్య వున్న స్త్రీ తో వివాహం చేసుకోగోరుతున్నాడనుకుందాం. భారత దేశంలో స్త్రీ-పురుష నిష్పత్తి దాదాపు 50:50 కాబట్టి 60 మిలియన్ల మందిలో 30 మిలియన్ల మంది స్త్రీలు వుంటారు. సగటు జీవిత కాలం 60 ఏళ్ళు అనీ, ప్రతీ 5 సంవత్సరాల విరామం (ఇంటెర్వల్) లో స్త్రీలు సమానంగా విస్తరించి వుంటారనీ అనుకుంటే, (గమనిక: ఈ సంఖ్యలన్నీ 'ఆప్టిమిస్టిక్' అంచనాలని గ్రహించ గలరు) 2.25 మిలియన్ల స్త్రీలు 21-26 సం. వారు వుంటారు. స్త్రీల అక్షరాస్యత దాదాపు 27 శాతం కాబట్టి కేవలం 0.7 మిలియన్ల స్త్రీలు మాత్రమే అక్షరాస్యులన్నమాట (అంటే ఏడవ తరగతి చదువుకున్నవారు). బాగా చదువుకున్న మన వరుడికి పట్టణంలో పుట్టి పెరిగి, కనీసం కాలేజి డిగ్రీ వున్న స్త్రీ కావాలనుకుందాం. పట్టణంలో నివసించే స్త్రీల జనాభా 23% కాబట్టే, అందులో ఒక 15% మందికి కాలేజి డిగ్రీ వుండవచ్చనీ అనుకుంటే, మనం పరిగణించాల్సిన స్త్రీల సంఖ్య 15,000 మాత్రమే అని తేలుతుంది. వీరిలో కనీసం సగం మందికైనా 21-22 సంవత్సరాల లోపే వివాహం అయిపోయి వుంటుందనడం సత్య దూరం కాదు. అంటే మిగిలింది దాదాపు 7,500 అర్హులైన స్త్రీలు. ఇంకొంచెం ముందుకెళ్ళి పోస్ట్ గ్రాడ్యుయేట్ లేక ప్రొఫెషనల్ డిగ్రీ కావాలనుకుంటే, మనం ఆలోచించాల్సిన సంఖ్య మహా అయితే 2,500 అని తేలుతుంది.

కేవలం చదువు అనే ఒక్క ఫిల్టర్ ఎంతమందిని నిర్మూలించిందో చూసారు కదా! ఇప్పుడు కులాల ప్రసక్తి తీసుకు వద్దాం. మన పరిశోధనల నిమిత్తం ఈ కుర్రవాడు వెలనాటి వైదీకి బ్రాహ్మణుడనీ, బాగా చదువుకున్నవాడనీ; అందువల్ల అదేకులంలో పుట్టి, తనలాగ బాగా చదువుకున్న అమ్మాయిని వివాహం చేసుకోవాలను కుంటున్నాడనుకుందాం. ఎంత వుజ్జాయింపుగా చూసినా (బ్రాహ్మణ జనాభా: 17%, అందులో వెలనాటి వైదీకులు: 15%) ఈ నియమాలకు సరిపడే స్త్రీల సంఖ్య కేవలం 85 మాత్రమే!! ఇందులో ఒకే ఇంటిపేరు కలవారినీ, సగోత్రీకులనీ, జాతకాల మూలంగా కుదరని వారినీ నిర్మూలిస్తే (సాంప్రదాయికంగా వివాహం చేసుకోదలిస్తే ఇవన్నీ చూడక తప్పదు), గట్టిగా 30 మంది స్త్రీలు మిగులుతారనడం అతిశయోక్తి కాదు. కొన్ని తరాలపాటు ఇటువంటి నియమాలు అమలులోవుంటే పరిశోధన జనాభా సంఖ్య ఎంత త్వరగా 'ఇన్-బ్రీడింగ్' కు దారితీస్తుందో ఊహించడం అంత కష్టతరం కాదు. 'తాను దూర సందులేదు, మెడకో డోలు' అన్నట్టు, అసలే శరవేగంతో దూసుకుపోతున్న ఇప్ప-

CONTD P.30

- FROM P. 28

Let us now add caste considerations into this collage. For the sake of argument, let us assume the groom is of the brahmin sect and of the velanati subsect; and being a educated person himself, desires to marry a reasonably well educated lady born into the same sub-caste. Approximating the population figures of brahmins and of them, the velanati subsect (the figures are 17% and 15% respectively), we are drawn to the conclusion that the number of women satisfying the restrictions is only about 85!! Among these, a traditional marriage requires that people with the same family name, people with mismatching horoscopes, etc. be eliminated, leaving us, hold your breath, with atmost 30 or so eligible women! It is not difficult to imagine that if such rules and restrictions were in force for some generations at a strech, the experimental population will very soon be inbreeding, resulting in rather ungainly consequences. Thus, the human side of the system apart, it seems self-defeating for us to stick to it, purely from a scientific perspective. To complicate matters, the Creator, in His (or Her) omniscient wisdom, gave us humans a *heart*, as if to avenge our persistent forays into His unfathomable world. Yet, it would be hasty to conclude there is an easy alternative; like the NP-complete problems of computer science, this situation defies an easy solution. The best path is probably the one that has been beaten - with some conscientious changes, of course; or may be a totally new system that might evolve in due course. Meanwhile, it is by no means easy to make the right choices – that generally go with their share of sacrifices – to make ones world a little better place to live in. Then again, as Thomas Gray says in his *Elegy Written in a Country Churchyard*,

Large was his bounty, and his soul sincere;
Heaven did a recompence as largely send:
He gave to misery all he had, a tear,
He gained from Heaven ('twas all he wished) a friend.

*[I hope, in all sincerity, that the biologists among you will take kindly to this foray of a computer engineer into genetics. More importantly, I hope all the women reading this will find it in their hearts to forgive me for presenting a purely male perspective of a problem that effects both the genders equally.]*

---

(పెళ్ళిభాగోతం – 29వ పేజీ తరువాయి)

టి సమాజం యొక్క సమస్యలతో మనుషులు సతమతమైపోతుంటే, ఇటువంటి నియమనిష్టలు పాటించడం దాదాపుగా అసంభవం అనిపిస్తుంది. అయినా సాంప్రదాయిక విలువలని మనసా, వాచా, కర్మణ పాటించడం అంత సులభం అని ఎవరన్నారు? జీవితంలో ఏ విలువలనీ, ధర్మాన్నీ వుద్ధరించడానికి పూనుకున్నా కష్ట నష్టాలూ, ఒడిదుడుకులూ లేకుండా పోతాయా? మీరూ ఆలోచించండి!

*[ఈక్వేషన్లతో, కంప్యూటర్లతో పొద్దుగడపాల్సినదిపోయి 'జెనెటిక్స్' గురించి ప్రేలాపించినందుకు జీవ శాస్త్రజులు, కేవలం మగవారి కోణం నుంచే ఈ సమస్యని పరిశీలించినందుకు స్త్రీలు నన్ను సహృదయంతో మన్నిస్తారని ఆశిస్తున్నాను.]*

-FROM P. 27



If I may, for one final moment, step on to my own soap box, I have some words of advice for my peers: If you are pleased and excited about what TFAS is doing, let someone know. Drop a line in Telugu Jyoti or mention to a TFAS Trustee that you recently enjoyed a concert or the home-cooked dinner afterwards. A lot of people are working hard and would like to know that their efforts are being noticed.

If you are furious about what TFAS is doing, let the Trustees know. Tell them that you disagree with the hall arrangements and the program would have gone much better at a different location. Those working hard would also like to know that their efforts are not being wasted at the wrong places.

Cheer. Applaud. Criticize. State your claim. Say something, anything - you cannot abandon what is right in front of you. Indifference is what will break apart any group of people working together towards a common goal, whether that group is a sports team, a rock group, a political party, or a cultural organization.

To my generation: Now it has all been said. The future of TFAS awaits your response.

Reddy Marriage Bureau

MARRIAGE BUREAU
FOR ALL TELUGU
COMMUNITY

CALL NOW (908)7555123
WHY ?

1 FOR BETTER AND WIDER CHOICE

2 YOU SAVE TIME, MONEY, &ENERGY

3 CONFIDENTIALITY, ASSISTANCE

WE HAVE PROFESSIONAL AND NON PROFESSIONALS WAITING FOR YOU. eg. DOCTERS, ENGINEERS,POST GRADS, AND BUSINESSMAN WE ARE HAPPY TO DO THE SERVICE FOR OUR COMMUNITY. WE HAVE VERY GOOD OFFER THAT WON'T BIT ANY OTHER SERVICES. WE GIVE FREE LIST FOR SIX MONTHS. ASK FOR MORE INFORMATION. SHASHI (908)7555123

# ఒంటరితనం

వడ్లమాని పద్మావతి Atlanta, GA

అంతవరకూ పెండ్లి పందిరంతా కళ కళలాడి పెండ్లి అయి అవకుండానే కాస్త దూరాన్నుండే అక్షింతలు జల్లి పారేసి హడావుడిగా పెండ్లికి వచ్చినవారు వెళ్ళి పోతున్నట్లుగా అప్పుడే విజయవాడ నగరం కన్ను మూయటానికి ప్రయత్నిస్తూంది అన్నట్లే ఉంది.

కుర్ర వెధవాయిల్లారా! ఇంక పోయి పడుకోండి ఉదయానే స్కూలుకెళ్ళాలిగా అన్నట్లు తల్లి బిడ్డలను అదరగొట్టి మంచాలపైకి తరిమికొట్టినట్లు.

ఉదయం నుండి బస్సు రొదలలో చెవులు గీ పెడుతున్న R.T.C. కండక్టర్స్ డ్రైవర్ల తమ చికాకునంతా ప్యాసింజర్లపైకి పారవేస్తూ, కాంప్లేకు, ఎప్పుడు వస్తుందా అన్న నిద్ర కండ్లతో అదుపు లేకుండా పరిగెట్టిస్తున్నారు.

రాత్రి 9కావస్తోంది. భోజనంచేసి ఫోమ్ బెడ్‌పై పది నిముముషాలు మాగన్నుగా నిద్రతీసి లేచిన కరుణాకరంగారికి ఎదురుగుండా గోడనున్న గడియారం మరో ఐదు నిమిషాలు ఎక్కువే చూపించింది.

అబ్బ ఇంకా అరగంటకు కాని నిద్ర పోయేందుకు వీలు కాదు. ఈ ఇంట్లో ఈ మహాతల్లి ఒకరు. డబ్బిచ్చి తద్దినం కొనుక్కున్నట్లు వీధి వసారాకెదురుంగా మడత మంచంపై పడుకుని, బొగ్గు బస్సు రొద చేసినట్లు మంచం కిర్రులకు లయబద్ధంగా గుఱక పెడుతూ పది గంటలయ్యే సరికి ఆఫళంగా లేచి కూర్చుని ఒకటే నస, అమ్మాయి! కాళ్ళు నొప్పులే, అమ్మాయీ తలకాయ పడి చస్తూందే అంటూ గావు కేకలు.

ఒంటరితనం పోయేందుకు చేస్తే ఈ వయస్సులో ఇదేం ఖర్మ ఒచ్చి పడిందీ, అంటూ రెండు సంవత్సారాల క్రితం రిటైర్డ్ అయిన కరుణాకరంగారు 'కృష్ణా రామా' అనుకోకుండా గతంలోకి వెళ్ళేరు ఆలోచనగా. తలగడపై తల ఆన్చి కళ్ళు మూసుకున్నారు.

నవంబర్ నెలలో వీస్తున్న శీతల వాయువులు ప్రియురాలిని వెతుక్కు వచ్చిన ప్రియుడులో యువ దంపతులతో పాటు కరుణాకరంగారి కాళ్ళను కూడా చుట్టి ముట్టి గిలిగింతలు పెట్టనారంభించాయి.

ఉదయం లేచింది మొదలు మంచం ఎక్కేంత వరకు సాలెవాని మగ్గంలోని కండెలా కొట్టుమిట్టాడే ఇల్లాలిలో ఆఫీసులో నడుం వాల్చేందుకు వీలులో పంచాయితీ రాజ్ ఇంజనీయర్‌గా పనిచేసి రిటైర్డ్ అయిన కరుణాకరంగారికి ఈ రిటైర్‌మెంటు అన్నది.

ప్రఖ్యాత సినీ హీరో(యిన్) అమెరికాలో అక్కచెల్లెలు ఇంట్లో కట్టి పారేసినట్లుగా అయింది, ఒంటరితనంతో కూడిన జైలు జీవితం.

కరుణాకరంగారి భార్య శాంతమ్మ జీవితంలోగూడా శాంతమ్మే. ఆఫీసు పనుల్లో అనుక్షణం అలసిరోయిన కారుణాకరంగారికి ఇల్లు ఇల్లాలు. ప్రశాంత నందనవనంలా ఉండేది. ఒక్కొక్క టైములో ఆఫీస్ అలసట అంతా శాంతమ్మగారి తలపైనన గుమ్మరిస్తున్నా, నవ్వుతూ భరించేది ఆ యిల్లాలు. ఆమె తక్కువ తిందీ అనుకోకూడదు. ఆ పైన బాగుంది మీ రుసరుసలు, సంబడం అంటూ బాత్‌రూంకి వెళ్ళంగానే ఇటు ఆయన కోటు జేబుల్లోని కరెన్సీ కాస్త లాకర్‌లో పెట్టి తాళం వేసేది.

జీవితకాలం అంతా శ్రమించినా సంసార రంగంలో మట్టుకు ఒక్క ఆడ నలుసు కల్యాణే కనిపించింది ఇంట్లో వెలుగు దివ్వెగా.

ఏమండీ చూశారూ! కళ్యాణి పెద్దదై అత్తారింటికి పోతే మనం ఒంటరిగా మిగిలిపోవాలేమో! ప్రక్కింటి పార్వతమ్మగారి సంసారం పదిమంది బిడ్డలు, మనుమలతో ఇల్లు కలకలలాడుతూ ఉంటుంది అనేది శాంతమ్మ.

ఓమూల గవర్నమెంటు ఒక్క బిడ్డో అని గోలపెడుతూ ఉంటే సంతసించక. అయినా అంత మోజుగా ఉంటే నువ్వు కనకపొయ్యావూ! అన్నారు చిరు నవ్వులు చిందిస్తూ రేడియో ట్యూన్‌చేస్తూ.

చాల్లెండి, ఆ దేవుడు ఇయ్యందే! అనేది శాంతమ్మ దిగులుగా వాడెవడు? ఈ దేవుడు ఇస్తూనే వున్నాడుగా అనేవారు కరుణాకరంగారు. భోజనానికి ముందు కడుక్కున్న చేతులు అర్థాంగి పైటకొంగుతో తుడిచేసి మిగిలిన తడిని శాంతమ్మ చెంపకు రాస్తూ.

ఊ! చాల్లెండి సరసం అమ్మాయి వస్తూంది అంటూ ప్రక్కనే ఉన్న కొట్టు గదిలోకి తప్పుకునేది. ఏదో పని వున్నట్లుగా.

ఇదిగో శాంతం! అమ్మాయి పెండ్లికి ఎంత కూడెయ్యాలి అనే తనతో. ఏమోనండీ ఒక్క నలుసు, వెనకా ముందూ ఎవరున్నారూ మనకి, ఏదో గవర్నమెంటు నౌఖరీ. ఆపైన అవసానకాలానికి ఆదుకునేందుకు ఆపాటి నిలువనీడ ఇచ్చే స్వంత కొంప. ఆగాగు అంతేనా, అమలాపురంలో ఆరెకరాల కొబ్బరి తోట, ఇవన్నీ ఈ రోజుల్లో ఉన్నవాడిని తేవాలంటే నాకు ఆ గవర్నమెంటు వాడిచ్చేది తెగ్గోసి పోసేస్తే ఆ పైన నిన్నూ నన్నూ ఆదుకునేవాడెవడు అనే తనతో. అందర్నీ చూశేది ఆ పైవాడేనండీ. మీకూ, మీ నాన్నకూ మా అమ్మ ఏమి ఇచ్చేరని. ఇదంతా ఆ దేవుడిచ్చిందేగా అనుకుని మురిసేది తన సిరి సంపదలు చూస్తూ శాంతమ్మ.

చూడు శాంతా! అమ్మాయిని మా రాముకిచ్చేసి హాయిగా చివరికాలంలో ప్రశాంతంగా ఆ పల్లెటూర్లో రామాలయం అరుగుపైన కూర్చుని 'రామకోటి' రాసుకోవచ్చు. పైగా స్వంత మేనల్లుడాయె అత్తా ఆడబిడ్డల పోరూ పొక్కూ లేదు అన్నారు కరుణాకరంగారు.

చాల్లెండి ముచ్చటగా మూడు లక్షలు పోసి కట్టించిన ఈ మేడ వదిలి పెట్టి చదువూ సంధ్యా లేని ఆ చవటకిచ్చేసి ఆ పశువుల దొడ్లో చివరికాలంలో పొర్లి పొర్లాలా! నే బ్రతికుండగా కల్యాణి పెండ్లి అలా జరగదు అంది శాంతమ్మ భీష్మ ప్రతిజ్ఞగా సవాలు చేస్తూ. చూడండీ ఇంకోమాట ఒకే ఒక అబ్బాయి, అత్తా మామా లేకపోయినా ఫరవాలేదు.

అదేంటి శాంతా అపు, నీ బిడ్డని చేసుకోవాలంటే వాళ్ళెవరో ముందుగా పోవాలేంఖర్మ.

కాదు అనుకోండి. ఒక్క అబ్బాయి అయితే వెనకా ముందూ అతగాడికే దక్కుతుందిగా!

ఆపు శాంతా, అల్లా ఒక్క అబ్బాయే అయి మనం కుదుర్చుకుంటే మనం చివరికాలంలో ఎక్కడ ఉంటామని? ఇది ఇందిరా గాంధీ పాలించిన హిందూ దేశం కాదూ! అయినా అంతా ఆడదాని అదృష్టం అంతే మీ అమ్మా నాన్నా నలుగురు బిడ్డలను కన్నారు. ఒక్క బిడ్డయింట అయినా ఒక్క రోజు విస్తరి వేశారూ! అంది శాంతమ్మగారు అత్తపోరూ, మామపోరూ లేని జీవితాన్ని అభినందించుకుంటూ.

వాళ్ళని దేవుడు అల్లా తీసుకు పోయాడు భరించలేని ఈ సంసారాన్ని ఎలా ఈదను అనుకున్న అమ్మ, నాన్న పోయీ పోవంగానే బావిలో దూకేసి ప్రాణాలు బలి పెట్టేసింది. అన్నయ్య ఉద్యోగం, అక్కయ్య ఇంటి పనితో మేం ఇంతవాళ్ళమయ్యాము. భర్త కోసం త్యాగం చేసిన అమ్మని నాన్న చితిపైనే దహనం చేసెయ్యమన్నాడు మావయ్య అంటూ కారుణాకరంగారు కాల గర్భంలో కలిసిపోయిన

తల్లి తండ్రులను తలుచుకుని కన్నీరు కార్చేరు.

అవును కాని, శుభంగా పెండ్లి మాటలలో ఈ ఏడుపులూ కన్నీళ్ళూ ఏమిటే అంది శాంతమ్మ రుసరుసలాడుతూ.

అంతే ఐదారేళ్ళలో కల్యాణి డిగ్రీ అవడం కరుణాకరం ప్రమోషన్‌తో పంచాయితీ రాజ్‌లో ఎగ్జిక్యూటివ్ ఇంజనీయర్‌గా వెళ్ళడం శాంతమ్మగారి కల్లానే ఒకే ఒక అబ్బాయి పైగా బొంబాయిలో పేరు మోసిన కంపెనీలో ఇంజనీయర్ అన్నీ కలిసి ఐదు లక్షల పై చిలుకుతోనే పెండ్లి చేసి పంపించేశారు.

హాయిగా ఇంక ఇద్దరూ చిలకా గోరింకల్లా ఉండాలి అనుకున్నారు. అసలు చిలకా గోరింక అంటారు నీకెందుకో తెలుసా శాంతం అన్నారు కరుణాకరంగారు పెండ్లి అయిన క్రొత్తల్లో.

లక్షణంగా ఉన్న మొగుడూ పెళ్ళాం అని చిలకా గోరింకలంటారు ఎందుకో. చిలక అంత అందం గోరింకకు ఉంటుందాంట. చిలకలాంటి నన్ను గోరింకలాంటి మీకు ఇచ్చేరుగా అందుకే మనం చిలకా గోరింకలం అంది శాంతమ్మ మల్లె చెండు దారం కొన పంటితో కొరుకుతూ.

చిలకలాంటి అమ్మాయి గోరింకలాంటి అందంలేని వాడికివ్వడం కాదు, చిలకలూ గోరింకలూ ఒక ఆడ పక్షి ఒక మొగ పక్షితో కలియదు. కలిసి కాపురం చెయ్యదు. ఇది పక్షి జాతికే ఒక విడ్డూరం. పక్షులు, జంతువులూ సంతానోత్పత్తికి తమ బిడ్డలతోనే కలిసేవేళ వుంటుంది. ఒక్కొక్క టైములో కాని చిలుకలూ, గోరింకలూ మట్టుకు ఒకే పక్షితో జంటగా వుంటాయి. అందుకే చిలకా గోరింకా అంటారు.

ఆ! వాళ్ళ కాపురాలు మీరెళ్ళి చూశారా అంది శాంతమ్మ ఉక్రోషంగా.

అది కాదోయ్ నేను చదివాను బర్డ్స్ లైఫ్ అనే పుస్తకం.

ఆ! అదా ఎంగిలి మాటా అంటూ విరగపడి నవ్వింది శాంత అంతే. దగ్గరుండి ముచ్చటగా మూడు లక్షలు పెట్టి కట్టించుకున్న ఇంట్లో వంటిల్లు కడిగిస్తూ గడప తగిలి బోరిగిర్లా పడిన శాంతమ్మ గారి ప్రాణం చిలకలానే గాలిలోనికి మరుగైపోయింది. గోరింకలాంటి కరుణాకరంగారిని మదిలిపెట్టి.

* * * * * * * * * * *

శాంతమ్మగారు పోయాక కరుణాకరంగారిని వంటరితనం వేధించ సాగింది. కూతురు కల్యాణి పదేపదే ఉత్తరాలు రాసేది ఒంటరిగా ఏం ఉంటారు, వచ్చేయండి నాన్నా అంటూ.

సర్లే మనుమలతో కాస్త కాలక్షేపం అనుకున్న కరుణాకరంగారు మూట ముల్లె కట్టి ఒక గది తెలిసినాయనకు ఇచ్చేసి ఇంటిని చూడమని వెళ్ళేరు కూతురి దగ్గరకు.

3 నెలలు అవనే లేదు, కల్యాణి అత్తగారు కాంతమ్మ ఒక్క రోజు భర్త మీద కారాలు మిరియాలూ నూరి పోసేది. బాత్ రూములో ముఖం కడుక్కుంటున్న కల్యాణి మామగారితో అత్త కాంతమ్మ, ఎందుకండీ ఇక్కడ అడ్డమైన వాళ్ళకీ వండి వడ్డించేందుకా అబ్బాయి దగ్గరకు రావటం, నయ్యం ఆ శాంతమ్మ పోయిందిగాని లేకుంటే ఇద్దరూ ఇంట్లో చేరి మనల్ని వెళ్ళగొట్టేసేవారు కాదూ అన్నది.

పోనలే కాంతం మనకు వండుకునేదానిలోనే పట్టెడు అన్నం గదా. అయినా సాయంత్రాలు కోడలు పిల్లే వంటా వార్పూ చేసుకుంటోందిగా ఆఫీస్ నుండి వచ్చేక. అయినా వెళ్ళిపోతాడేమో కాస్త ఓపిక పడుదూ అన్నాడు అతగాడు తువ్వాలుతో ముఖం తుడుస్తూ.

ఆ! ఇంకేం వెళతాడూ భార్య పోయిందిగా, అంది కాంతమ్మ.

తన బట్టలు, భార్యో బంట్రోతుగాడో పిండి ఆరవేసే అలవాటు పడిన కరుణాకరంగారు దొడ్లో పంపు దగ్గర తన పంచె, బనీను పిండుకుంటోంటే వినిపించిన కరుణాకరానికి ఇల్లు, ఇల్లాలు, ఆఫీసులో హోదా ఇమిడిన ఉద్యోగులు బంట్రోతులు చేతులు కట్టుకుని నిల్చున్న ఒక్కొక్కరు కన్నీటి తెరల మధ్య మరుగై పోయారు. పెన్షన్ కాగితాలు ఇంకా పైకి పంపాలి అన్న సాకుతో మరునాడే పెట్టె బెడ్డింగ్ చుట్టేసి రైలెక్కేశారు.

అంతే రైలు ఆంధ్రాలోకి జొరబడగానే కాలక్షేపం కోసం కొన్న ఆంధ్ర పత్రిక న్యూస్ పేపర్ తెరిచే సరికి డెభ్భయి సంవత్సరాల రాజకీయ నాయకుని రాసక్రీడలు, ఫొటోలతో కూడా ప్రచురింప బడ్డాయి. అది చూసిన కరుణాకరంగారి ఆహ్లాదం అవధులు దాటింది. ఆ మరునాడే పేపర్‌లో అడ్వర్‌టైజ్ చేసెయ్యడం జరిగింది. వధువు కావాలి వరుడు 60 సం. వయస్సు, రిటైర్డ్ గవర్నమెంట్ ఆఫీసర్ అంటూ.

మరునాటినుండీ క్యూలో వచ్చేయి ఉత్తరాల 'వర్షం'. ఇండియా కదండీ ఆడపిల్లలు కొల్లలు కాదు. అమ్మమ్మలేనేమో పెండ్లి అదివరకే అయితే. భర్తలు వదిలితే చేసుకుంటారా? అని ఒకరు ఇద్దరు బిడ్డలు ఉంటే అభ్యంతరమా! అని వేరొకటి, విధవ తల్లి వెంట రావచ్చునా? వధువు వయస్సు 45 సం. చదువు లేదు, తల్లి వెంటే వుండి తీరాలి.

ఒక కాలు పోలియో, అయితే ఫరవా లేదా?

పుట్టినప్పటినుండీ మాటలు లేని మూగది. అయితేనేం పని పాటలు బ్రహ్మాండం అంటూ ఇల్లా ఫొటోలతో కూడా ఫొటోలో ఉన్న వాళ్ళు అమ్మలో, అమ్మమ్మలో తేల్చుకోలేక నలభై ఐదు ఏండ్లంటే అమ్మే కదా? తనూ క్రొత్త భార్యా చెట్టా పట్టా లేసుకుంటే ఇంట్లో కాస్త ఉడకేసి పడేస్తుందిలే అని సరి పెట్టుకున్న కరుణాకరంగారు సదరు అభ్యర్థికి ఇంటర్వ్యూకి ఆర్డరు వేశేసారు.

వేనిటీ బాగ్ ఊపుతూ బాటా చెప్పులు నడవాలో వదిలిపెట్టి ఇల్లంతా పరీక్షగా పరకాయించి చూస్తూ ఎదురుగా కుర్చీలో కూర్చుంది తల్లితో సహా సుజాత, తల ఎత్తి కరుణాగారిని నిశితంగా చూస్తూ.

భగవంతుడిచ్చిన అంగ సౌష్టవం ఇంపుగానే ఉంది అని ఐదయిపోయిన కరుణాకరంగారు తొందరలోనే నూతన వరుడై పెండ్లి పీటల పైన ఎక్కి కూర్చున్నారు. గుట్టు చప్పుడు కానీక, సుజాతకు మొదటి పెండ్లే గదండీ కరుణాకరంగారు చేయని చేయలేని ఫోటోలు, విడియో కెసెట్లు మరీ అద్దెకు తెప్పించేసి అద్దె డబ్బులు కరుణాకరం గారి బిల్లులో రాయించేసి ఇల్లాలుగా అయి కూర్చుంది సుజాత నేర్పుగా.

ఆ! అదేనండీ లోకులు కాకులు అంటారు చూడండి పూర్వం తపాల సౌకర్యం లేని రోజుల్లో పక్షులచే వార్తలు పంపేవారు. కాని ఈ రోజుల్లో ఉత్తరాలు అవసరం లేకుండానే కాకుల్లాంటి ఇంతులు ఉన్నారు చూడండి. ఆ ఇంతులే ఇంతింతగా కల్పించి, కల్యాణి అత్తగారి చెవిలో చేరవేశారు ఈ వార్త. చూడు కాంతమ్మా నువ్వింటికి వస్తే పిడికెడు మెతుకులుకు బండెడు మాటలన్నావంట, నీ వియ్యంకుడు పెండ్లి చేసేసుకున్నాడు. నీ కొడుక్కి ఇంక ఆస్తి హుళక్కి అంటూ వార్తా పత్రికల్లా. అంతే కల్యాణి భర్తతో కూడా బొంబాయి నుండి వచ్చి చూసి వెళ్ళింది, మారు తల్లినీ ఆమె ముదుసలి తల్లినీను. అంతే కల్యాణి నోట మాట కరువై పోయింది. కరుణాకరంగారికి తప్పు చేసినవాడిలా తల దించేసుకున్నాడు ఆ గంటాను కూతురు నట్టింట్లో తిరిగే సమయంలో.

ఇక ఈ సుజాతగారి హీరో 'చిరంజీవి' ఆరో ప్రాణం 'చిరంజీవి' పిక్చర్. ఏ హాల్లో ఆడినా ఎంత దూరం వెళ్ళి వచ్చినా ఆడినన్నాళ్ళు ఆ సినిమాకి వెళ్ళి రావల్సిందే అన్న నిర్ణయం సుజాతది.

అయితే పెండ్లి కాని ఇన్ని రోజులూ అన్ని సినిమాలకు డబ్బెవరిచ్చారూ. రెండో పెళ్ళి చదువు రాని సుజాతమ్మకు అనుకుంటున్నారేమో? కాలంలో ఉన్న అమ్మాయిలకూ కరెన్సీకి

కొదవా! వయస్సులో పెండ్లి ఆ పైన అత్తల అణగారి తనం, మామల మదింపు, బెదిరించే మగడూ ఉండాలి ఆపడానికి అనేది కరుణాకరంగారి అమ్మమ్మ ఈ కాలంలో ఇవన్నీ అవి వున్నవాళ్ళకే లేనిదీ, సుజాతకి సినిమాలకి పోవటానికి అడ్డు చెప్పేదెవరూ! అయినా ఆ వూళ్ళో ఆడే ప్రతీ సినిమాకి సుజాతకు ఫ్రీ పాసులు, ఎల్లా అనుకునేరూ.

సుజాత అన్నగారు, సినిమాహాలు గేట్ కీపర్. చూడండీ డాక్టరు చదివే విద్యార్థులచే ఒకరి ఫామిలీకి వేరొకరు ఫ్రీగా మందులిచ్చి వైద్యం చేయాలని ప్రమాణం స్వీకారం చేయిస్తారుట ప్రొఫెసర్స్. అల్లాగే సినిమాహాలు గేట్ కీపర్ అల్లాటి ప్రమాణాలే చేసుకుంటారు. ఊళ్ళో ఆడే సినిమాలన్నీ టిక్కెట్టు కొనక (కొనలేక) ఫ్రీ సినిమాలు చూపిం చాలని ఇంకేం మన సుజాతకు ఆ విధంగా హీరో చిరంజీవి ఆరో ప్రాణం, అందునా ఈ రోజుల్లో లేబర్ సంఘాలెన్నని. ఇది కాక క్రొత్తగా వచ్చింది సుజాతకి ఇంజనీయర్‌గారి రెండో భార్యగా రొట్టె విరిగి నేతిలో పడింది. తొలి భార్యలో టక్కరి రెమ్మ, మలి భార్య మామిడి పండును. అదే సామెత ఎవరో రాశారు. అందునా సుజాతలాంటి వాళ్ళు ఆర మగ్గిన బంగిన పండులాంటిదాయె. ఆ! అవును బంగిని పల్లి పండ్లు అమ్మే దాని గంపలో చూసి కాని తినలేని వాళ్ళెందరో? ఆకాశానికంటే ఆ ఖరీదు చేసే గంపలో నుండి చూసి పెదిమలు, నాలుకలో తడి చేసుకునేవారెందరో, అంతే అల్లాగే అయింది కరుణాకరంగారికి వయస్సు అనే ఖరీదు చాలకుండా అయిపోయింది. బంగిన పండులాంటి భార్యా రత్నం దగ్గర పెండ్లి అయిన మరు రోజు సుజాత బుజాలపైన చేతులు వేసిన కరుణాకరంగారిని

ఛీ పాడు ముసలివాసన, కాస్త సెంటన్నా రాసుకోకూడదా అంది సుజాత చీదరించి. తల నలభై ఏండ్లకే నెరసి పోయిన కరుణాకరం గారు సుజాతకు తండ్రిలా అగుపించాడో ఏమో. అంతే సుజాతకు సెంటురాసుకునే పడుచువాసనలు తెలుసా అనుకున్నారు ఆలోచనలతో. తను పెట్టుకున్న 'ఆంధ్రప్రభ' మేగజైన్ తిరగ వెయ్యడం మొదలె ట్టారు కరుణాకరంగారు. తిరగవేసి అలవాటుగా 'ప్రమదావనం' మాలతీ చందూర్‌గారి ప్రశ్నలు జవాబులు.

అవును ఈ మాలతిగారిని ఒక్కమారు జీవితంలో కలుసుకో లేదు. ఎంత మందికి ఏఏ ఫక్కీలో చక్కగా నమ్రతా ఎంతో నాలెడ్జ్ ఉన్న ఆమెలో జవాబిస్తూ ఉంటుంది. ఏ సబ్జెక్ట్‌లో Ph.D.చేసి వుంటారు అన్న ఆలోచనలతో ప్రక్క పేజీ తెర్చే సరికి 'లంపటాలు' అ కథ కరుణాకరంగారి దృష్టిని కాలక్షేపం కోసం ఆకట్టుకుంది, 'లంపటం'లాకి జారుకున్నారు.

* * * * * * * * * * *

'మమతా నర్సింగ్' హోమ్ మెట్లమీద నిలబడి మీనాక్షి అటు ఇటు పరకాయిస్తుంది రాత్రంతా ప్రియురాలి ఎడబాటు అయి సహించలేని ప్రియుడులా సూర్యుడు తన బాహూ వల్లరి లాటి చేతులు జాచిన వ్రేళ్ళలా సూర్య కిరణాలు భూమినంతా పరిచేయి. ఉదయం పదిగంట లకే. మే నెల కావటం వలన ఎండలు దహించి పారవేస్తున్నాయి. తినే ఆహారంపై ఈగలు దోమలు ముసిరినట్టుగా మార్కెట్‌లో దుకాణాల వద్ద మలుష్యులు ముసిగిపోయి ఉన్నారు.

వచ్చే పోయే జనాలతో ఆ సెంటర్ ఒక తిరుణాలలో ఉంది ఆ గవర్నమెంటోడిచ్చే జీతాలు చుక్కలంటుకున్న ఈ ధరల్లో ఒక్క పూటకే కడుపు నిండుతున్నాది. ఈ చాలీ చాలని కడుపు నింపుతో చాలదేటి ఈ పని అన్నట్లుగా తుడిచీ తుడవని వీధులు కాలవలూ కుళ్ళు కంపు ముక్కు పుటాలనదిరగొడుతున్నాయి.

మమతా నర్సింగ్ హోమ్‌లో నిల్చున్న మీనాకు ఈసురోమంటూ నెత్తిన చేతులేసుకుని ఈ హాస్పటల్ ఖర్చులు ఎల్లా భరించను లేకుంటే అయినవాళ్ళను బ్రతికించుకోవటం ఎల్లా అన్నట్లుగా ఈసురోమన్న నిట్టూర్పులు వదిలి పెడుతున్న పేషంటు బంధువులకు అమ్మో అబ్బో అన్న మూలుగులు. రేడియోలో వినిపించే చావు సన్నాయిలా వినిపిం చింది మీనా చెవుల్లోకి.

ఎదురుంగా ఉన్న బస్సు స్టాప్ దగ్గిర పై వూరికి పోవలసిన పేసెంజర్లు ఆడా మగా ముసిలికాలంలో కొడుకులపై ఆధారపడ్డ జీవులు. కోడళ్ళు అనే సూటి పోటీ మాటలు అయిపోయింది ఇంకెం తకాలం బ్రతుకుతాము తాము, ఒక అత్తగార్లు అయి ఈ నిరీక్షణకెదురు చూడకపోరు అన్నట్లుగా ఓర్పుగా సూర్య కిరణాలు పెట్టే ఎండ వేడిని తట్టుకుంటూ పేసెంజర్ల పేషంటును నింగినుండి పరకాయిస్తున్నాడు రవి.

మెట్లు దిగుతూ మీనా బిల్లు చూస్తుంది పదిహేను వేల బిల్లు బాపురే అనుకుంది. మీనా గుండెల్లో మేనాలు పరిగెట్టినయ్యి. అమ్మో ఫీజ్ కట్టేసి సాయంత్రం తీసుకు వెళ్ళవచ్చు. మందులు రాసి ఇస్తాను వాడండి అన్న డాక్టర్ మాటలు ఇంక ఈ మనిషికి మందులు పనిచేయవు, డబ్బు కట్టనిదే మనిషిని ఇచ్చేది లేదు అన్నట్లుగా ఉన్న డాక్టర్ చూపులు.

మూడు నెలల క్రితం కేన్సరని మద్రాసు తీసికెళ్ళి అపోలోకి ముప్పై వేలు కట్టి వచ్చింది భర్తను. మూడు వారాలు తిరగకుండానే మూసిన కన్ను విప్పలేదు. చేసేది లేని మీనా మళ్ళీ మమతా నర్సింగ్ హోమ్‌లో చేర్పించింది. ఈ బిల్లు చూసి మీనా కళ్ళు బైర్లు కమ్మేసినయి. తను ఇంక డబ్బు ఏవిధంగా పుట్టించగలదని, ఇంక తన సర్వీసు చూస్తే ఆరు నెలలే ఉందాయె. ప్రావుడెంటు ఫండు గ్రాడ్యుయేట్ల మీద అప్పు తెచ్చేసి అపోలోకి తీసుకెళ్ళింది.

తన తల్లి పోయిన దిన వారాలకు తమ్ముడు, అక్కా ఇల్లు కొనే శారు. అప్పల్లో ఉన్నానే అని కండ్ల నీరు పెట్టుకుంటే తన వంటిమీద పది కాసుల బంగారం కరగబెట్టి తల్లి దినవారాలు తీర్చేసింది. అటు తల్లి పోగానే ఇటు అత్తగారు కాలు విరగ్గొట్టుకుని మంచాన పడింది. భర్త అన్నగారు క్రితం సంవత్సరం పోతే ఇద్దరి బిడ్డలతో ఇంట చేరింది తోటికోడలు.

అమ్మాయ్ మీనా! నీ బిడ్డలన్నా నా బిడ్డలన్నా వీళ్ళేనాయె పాతికేండ్లు దాటినయ్యి ఇద్దరికీ, మరిదీ నువ్వు వీళ్ళ కేవన్నా ఉద్యో గాలు వేయించి ఒక ఇంటి వాళ్ళను చేసి పెట్టరూ అంటూ బ్రతికి ఉన్నన్నాళ్ళు భర్తను వేపుకు తిన్న తోటికోడలు వచ్చీ రాని కంటి నీళ్ళతో కండ్లు తుడుచుకుంటూ ఇంట్లో బైఠాయించింది. తను ఒంటరి దానను అనే కదా ఇందరూ ఇల్లా ఇంటి చుట్టూ చేరిపోయారు, హే భగవంతుడా! ఏమిటీ పరీక్ష పెండ్లి చేసుకుంటే కనీసం ఒంటరి తనం అన్నా కరిగిపోతుంది అని తను ఆలోచించి చేసినదానికి ఇంతటి 'లంపటాన్ని' నెత్తిన వేసుకున్నానా? అనుకున్న మీనా మెట్లు దిగి ఇంటివైపుగా నడిచింది రిక్షా కొరకు.

* * * * * * * * * * *

దశరధరామయ్య మొదటి బిడ్డ మీనాక్షి చారెడేసి కళ్ళతో బారెడు తలకట్టుతో చూసే వాళ్ళని ఇట్టే ఆకర్షించేది. మీనా కళ్ళను చూసి దశరధరామయ్య మీనాక్షి అని పేరు పెడదాం అమ్మ, అంటే అల్లాగే పెట్టునాయనా నీకెందుకీ ఆలోచన వచ్చిందా దశరథం నేను మధుర పోయి వచ్చేగా ఆ మీనాక్షి మనింట్లో అడుగు పెట్టె నీకా బుద్ధి పుట్టింది అంది మీనా నానమ్మ. అత్తయ్యా అదేంటీ మహాలక్ష్మి లాంటి పేరు అని మీనా తల్లి అనేదానికి, ఒద్దే తల్లీ నాపేరు అసలే వద్దు నీకు కోపం వచ్చి పిల్ల ముండ మీద నా పైన కోపం తీర్చుకుందుకా! అంది

దశరథరామయ్య తల్లీ. సరి ఇద్దరూ ఈ వాదనలెందుకులెండి అన్నీ ఆ దేవతల పేర్లేను అన్నాడు దశరథరామయ్య.

ముందు అబ్బాయి అయితే బాగుండేది. వయసులో పుట్టిన బిడ్డ చేతికి అందొచ్చును కాలంనాడు అంది భార్య కమలమ్మ. చూడు కమలా, నా పేరేమిటీ దశరథరామయ్యేనా! ఆ దశరథుడులాగే నీకూ నాకూ నలుగురు కొడుకులే పుడతారు ఇంకమీదట సరేనా అన్నాడు నవ్వుతూ భార్య వీపు నిమురుతూ.

అంతే తథాస్తు దేవతలు దీవించినట్లుగా మీనా వెంట నలుగురూ తమ్ముళ్ళే పుట్టారు.

చూశావా కమలా అనేవాడు దశరథం.

చాల్లెండి వీళ్ళందరినీ పెంచి పెద్దచేసి చదువు సంధ్యా ఉద్యోగాలు దొరకవద్దూ, అబ్బాయిలవ్వంగానే సరా అంది.

అమ్మా! నాన్న ఉద్యోగం వుందిగా మా నలుగురుకీ చదువులకే కొదవా? అంది మీనా. అప్పటికి మీనాకి హైస్కూలు చదువు పూర్తి కావచ్చింది.

భూదేవి అంత అరుగు ఆకాశం అంత పెండ్లి పందిరి కాకపోయినా అన్న వస్త్రాలకు లోటు లేని అల్లుడు ఆ యింట్లో వస్తే చాలు. మీనా పెండ్లికి దిగిపోయింది అనుకునేది కమలమ్మ.

నీ ఆలోచనలు అల్లా ఉంచు అని విధి వెక్కిరించినట్లుగా ఆ సంవత్సరం దశరథరామయ్య పక్షవాతం మచ్చి కాలు, నోరు, చెయ్యి మూడు మరి కాకుండా పోయినయ్యి, దాచిన డబ్బు అంతా మందులకు ఖర్చు చేసినా భర్త లేచి తిరగడం కండ్లబడ లేదు కమలమ్మకి.

ఆఫీసు చుట్టూరా ప్రదక్షిణలు చేసి తన సంసారం గుట్టు బయల పెట్టి ఆఫీసర్ల కాళ్ళు అరచేతిలో పట్టుకుని ఆడపిల్ల అయినా మొగపిల్లాడు అయినా ఇంటికి మా మీనావే ఆధారం హైస్కూలు చదువైంది అంటూ తండ్రి ఆఫీసులోనే గుమాస్తాగిరిలో కూర్చుండ బెట్టింది కమలమ్మ తన శక్తినంతా పోగొట్టి. తను పెండ్లి చేసుకుంటే ఈ నలుగురు తమ్ముళ్ళూ తల్లీ ఏమవ్వాలి? అని ఆ ప్రయత్నం విరమించింది. పాతికేండ్లు వచ్చేసరికి గవర్నమెంటు నౌఖరీలో స్థిరపడిపోయింది. కమలమ్మకూడా మీనా పెండ్లి విషయం మరచేపోయింది. ఎందుకని రెండు పూటలా నలుగురి బిడ్డలకూ ఇంతపెట్టి తనూ ఆకలి తీర్చుకోగలుగుతోందిగా అందుకు.

మీనాక్షికి నాలుగు పదులు నిండేనాటికి తమ్ముళ్ళు నలుగురూ ఉద్యోగస్థులు అవడం ఒకింటివాళ్ళై, ఒకరిద్దరు బిడ్డల తండ్రులవడమే కాక భార్యా విధేయులయ్యారు కూడా.

మీనా వినకుండా కొడుకులని సంప్రదించేది ఏమనీ? మీనా కూడా ఒకింటిది అయితే బాగుండును, ఏ రెండవ పెండ్లి వాడన్నా అనేదానికి. అమ్మా పోదూ నీ చాదస్తం నువ్వూనూ, మా బిడ్డలు అక్క బిడ్డలు అవ్వరా! అయినా మూడవ పెండ్లి ముసలాడిని కట్టుకుని మీనా ఏం సుఖపడుతుందని సవతి పిల్లలతో అక్క వయస్సు తక్కువా అంటూ కొట్టి పారేశేవారు. మీనా సర్వీసు మీనా దాచిన డబ్బు దస్కం లెఖ్ఖలు తెచ్చుకుంటూ తమ్ముళ్ళు.

ఇది ఇల్లా ఉండగానే మీనా పెద్ద తమ్ముడు పార్వతీశం హార్ట్ ఎటాక్‌తోను, మూడవ తమ్ముడు మహేశం స్కూటర్ యాక్సిడెంటులోనూ ఒకటి, రెండు సంవత్సరాలు తేడాలో పోయి కమలమ్మ చెంపలు ఆ దేవుడు అడాపెడా కొట్టినాడు. తమ్ముళ్ళు పోయినప్పుడు కూడా మరదళ్ళకి ఉద్యోగాల కోసం ఆఫీసుల చుట్టూ తిరిగి అంతవరకు ఆ కుటుంబాలని సాకి, మరదళ్ళు కాలు నిలదొక్కుకునేందుకు చాలా ఖర్చు చేసింది మీనా.

పిచ్చిగా ఉండే తన ఆలోచనల్లో ఒక నెల రోజులు సెలవ పెట్టి తల్లిని వెంటవేసుకుని రెండోవాడు కామేశం ఇంటికి వచ్చింది ఒకరోజు మీనా.

తల్లీ మీరు కాలు పెట్టిన వేళా విశేషం అన్నదమ్ములూ వెళ్ళిపోయారు. నా మొగుడిని చల్లగా వుండనీయండి, అంది రెండో మరదలు రేవతి.

అప్పుడు అనుకుంది మీనా, అవును అదీ నిజమే తను ఆ యిండ్లలో ఉండగానే తమ్ముళ్ళు హటాత్తుగా పోవటం తనకి అటువంటి ఆలోచన రాలేదెందుకు? అనుకున్న మీనా తల్లిని వెంటే తీసుకుని వెంటనే తనింటికి చేరుకుంది. ఇంటికి వస్తూ అనుకుంది, తమ్ముళ్ళు పోయిన రోజుల్లో వేలకు వేలూ ఖర్చు చేసి మరదళ్ళను ఉద్యోగాలు చేర్పించే సరికి తనెంతగా తరిగిపోయిందో వాళ్ళకి ఏం తెలుసు? అయినా వాళ్ళనేంపని భగవంతుడు తనని ఇల్లా పరీక్షిస్తున్నప్పుడు అనుకుంది.

అంతే వారం తిరగకుండానే తన ఆఫీసుకు బిజినెస్ టేక్స్ కట్టేందుకు వచ్చే కుమార్‌తో పరిచయం పెంచుకుంది. కుమార్ ఏభై సంవత్సరాలు పైబడ్డా నిజ జీవితంలో కూడా కుమార్‌గానే చెలామణీ అవుతున్నాడు. కుమార్ ఆఫీస్ టేక్స్ కట్టేందుకు వచ్చినప్పుడు మునుపటిలా కాకుండా అతనితో కావాలనే పరిచయం పెంచుకుంది మీనా.

ఒకరోజు లంచ్ అవర్లో వచ్చిన కుమార్‌ని ఎదురుంగా ఉన్న హోటల్ అజంతాలో జొరబడి మీనా తన గోడంతా వెళ్ళబోసుకుంది కుమార్‌తో.

ఇంతేనాండి మీనాగారూ! మనం ఎవరికి ఏవిధంగా ఋణపడి వున్నామో అంతా తీర్చెయ్యాలి. మా నాన్నగారు బిజినెస్ పీపుల్. అన్నయ్య ఈ బిజినెస్‌లో తల్లి నలుగురం పదిమంది ఎలా తినేది అనుకున్నాడో ఏమో ఉద్యోగం అంటూ బయటకి జారుకున్నాడు. పోతే వయసయి పోయిన నాన్నగారి దగ్గర పడుండి వయసైన ఐదుగురు చెల్లెండ్రకూ పెండ్లి చేసేసి అత్తారింటికి పంపే సరికి నా వయస్సు అదు పదులైపోయింది. అయినా నేను సంసారంలోకి దిగి మరో ఐదుగురమ్మాయిల తండ్రినవుతానేమోనని భయంతో ఇలో ఉండిపోయాం. అయినా మన అమ్మానాన్నలకి కాస్త ఉండద్దూ ఇలా పిల్లలను కని పారేస్తే వాళ్ళని గట్టెక్కించేదెలా! అని మీనాగారూ!

కుమార్‌గారూ! వాళ్ళ తప్పేం ఉందనీ, అప్పటి రోజుల్లో ఈ ఫేమిలీ ప్లానింగ్ లేదులా వుంది. మా తమ్ముళ్ళు అందరూ ఒకటి, రెండు బిడ్డలతోనే సరిపెట్టుకోలేం. ఏదో సంత? మన బ్రతుకులు గంతలమాదురే అయింది అన్నాడు కుమార్ నవ్వుతూ.

మరెలా కుమార్‌గారూ! నవ్వుతున్నారని ఇంత సంసారం నెత్తిన వేసుకుని.

మనం వేసుకోవటం ఏమిటి? ఆ కనరాని దేవుడో ఈ కనిపించే దేవుళ్ళు అమ్మా నాన్నలో వేసి పారేశారు. నయ్యం నాన్న పోయారు, నాన్న వుండి అమ్మే పోతే ఆకాసిన్ని మెతుకులు కంచంలోకి రాక వేడి మెతుకులకు కూడా వాచిపోయేవాడిని. చూడండి మీనాగారూ డోంట్ వర్రీ అన్నీ అయిపోయాయి. ఐ డోంట్ కేర్ ఇల్లాంటివి. గాడ్ బ్లెస్ యూ. హాయిగా నవ్వండి ఎవరో ఏదో అనుకుంటారని ఇల్లా రోజూ మనం హోటళ్ళంబడి పడి ఏడవాలని ఎక్కడుంది? అంటూ గలగలా నవ్వేశాడు కుమార్.

మీనా ఆ రాత్రి అంతా ఆలోచించుకుంది. బేచిలర్‌గా వున్న ఆంజనేయకుమార్‌ని బ్రహ్మచర్యంనుండి విడిపించాలని. ఒక వేళ ఒప్పుకోకుంటే ఏడ్చి అయినా వప్పించాలి అనుకుంది. తన సంసారం కూడా పిల్లా పాపలతో నిండుగా వుండాలి. తనకేం గవర్నమెంటు నౌఖరీ పైగా పదేండ్లనుండి తమ్ముళ్ళు వెళ్ళిన దగ్గరనుండి బాగానే

వెనకేసిందాయె.

ఆడది, అందునా గవర్నమెంటు ఉద్యోగి కోరి వస్తానంటే వద్దనే వెర్రి మొగాడు ఉంటారంటారా! నెలతిరక్కుండానే 'మీనాకుమార్' అయింది. మీనా కుమారి అన్నమాట ఇంక వినిపించదులే అనుకుంది. పెండ్లి నిరాడంబరంగా రిజిస్ట్రార్ ఆఫీసులోను ఆ పైన రామాలయంలోనూ ఇద్దరి తల్లుల వెంటబడి అక్షింతలు వేసి దీవించడం జరిగిపోయింది.

కాల గర్భంలో పది సంవత్సరాలు ఇట్టే గడిచినయి. మీనా కడుపుమాత్రం పండలేదు. ముట్లుడిగే వయస్సులో పెండ్లాడితే పిల్లలు పుడతారా! అని ఒకరంటే

చూడవే జడలో మల్లెలతో బాటు తెల్లచీర కూడానూ. ఒక వంక చెంప నెరసిపోతోంది దంపతులిద్దరికీ అని ఇంకోకరు.

పోన్లేవే, అతడెవరో అదృష్టవంతుడు. చింత కొమ్మలాంటి మీనా పట్టు దొరికింది లేవే అన్న కామెంట్లు మీనా చెవిలోపలకి పోలేదు.

పెండ్లి చేసుకోకముందు మీనాకుమారీ అనే ఈ అమ్మాయి పెండ్లి చేసుకున్న తరువాత ఈ కామెంటు ఎందుకు తప్పా ఎవరిని ఏమి అనిందని, ఒంటరిది. తల్లి పోయిన తరువాత ఆ ఒంటరితనం మరీ పెద్దది అయింది. లోకులు కాకుల్లే అని సరి పెట్టుకునేది. తను ఎంతో ఎదగటానికి అవకాశం ఉన్నా ట్రాన్స్‌ఫర్‌తో కూడిన ప్రమోషన్స్ అన్నీ ప్రతి ఘటించింది. ఒద్దని ఎందుకు తమ్ముళ్ళ చదువు సంధ్యలకోసం ఆ బాధ్యతలన్నీ వదిలి కుమార్ చేయి పడితే, ఇంకా ఆ దేవుడు ఎందుకు ఇల్లా చేశాడు. దయామయుడంటారే దేవుడు. పెండ్లి కాక పూర్వం పుట్టింటికి, పెండ్లి అయిన పిదప అత్తింటికీ ఎందుకు ఇంత ఋణగ్రస్థురాలైందీ అనుకునేంతలోనే పెండ్లి కాక మునుపు కన్నవారికి, పెండ్లి అయిన తరువాత వాళ్ళ కుటుంబానికి.

అమ్మగారూ ఇంటికి వచ్చేశాం అన్నాడు అలవాటుగా వచ్చే రిక్షా చంద్రిగాడు.

భారంగా అడుగులేసుకుంటూ ఇంట్లోకి అడుగెట్టేసరికి అమ్మాయి మీనా! బియ్యం నిండుకున్నాయి. రాత్రికి కూరలే లేవు. ముందు మరిదిగారికి హార్లిక్సు చూడు రాత్రికి లేదు, గ్లూకోజ్ అవసరం ఎంతో అంటూ విధవ తోడికోడలు వల్లె వేసింది.

ఈ బాధ భరించలేను అంటూ ప్రాణాలు పోయేంతలా దగ్గులో ఊపిరాడదని, కాలు విరిగి మంచంలో పొర్లుతున్న అత్తగారి మూలుగులు తలపైన సమ్మెట మెట్లకు మల్లె తలపైన పడుతూంటే ఎండ బడి వచ్చిన తలనొప్పితో తలకాయ పగిలిపోతోందేమో నన్న బాధతో బ్రతుకు పైన విసుగొచ్చి, బావిలోకి దూకి చద్దాం అన్నా బావిలో నీళ్ళున్నా ఉండి సచ్చినయ్యి కాదు అంటూ బురదలో బకెట్టులోని నీళ్ళతో వస్తున్న కన్నీళ్ళు కడుగుకుంది మీనా.

* * * * * * * * * *

కథ పూర్తయ్యేసరికి కరుణాకరంగారు కండ్లు చెమ్మగిల్లాయి. చొక్కా చివరతో కండ్లు తుడుచుకున్నారు. మీనా జీవితం నుండి తన గాథలోకి వచ్చేరు.

ఇదంతా ఖర్మ యోగమో చేసుకున్న ఫలితమో అనుకుంటుండగానే డోర్ బెల్ చప్పుడుకు లేచి కూర్చున్నారు. బెల్ పదే పదే మ్రోగడం వలన గదిలో లైట్ వేసే సరికి ఎదురుగుండా గోడపైన అద్దంలో బిగించిన శాంత, కల్యాణీల చిరు నవ్వు ముఖాలు తన బ్రతుకును హేళన చేస్తున్నట్లనిపించింది. కరుణాకరంగారికి మరలా మంచంపైకి పోయి నడుం వాల్చారు.

ముసలామె తలుపు తీసినట్లుగా ఉంది, సుజాత లోపలికి వస్తున్నట్లు చెప్పుల చప్పుడు వినిపించింది.

అమ్మాయ్ సుజాతా అన్నయ్య ఉత్తరం రాశాడేవ్ పెద్దాడి సినిమా హాలు ఉద్యోగం తీసేశారంట. ఇక్కడికొచ్చేసి బావగారినడిగి పదివేలు పుచ్చుకు ఏదన్నా బిజినెస్ చేస్తానని రాశాడే, అన్న ముసిలి ఆమె కంచు కంఠం ఖార్ఖానాలోని సుత్తి దెబ్బల్లా దూసుకు వచ్చినయ్యి కరుణాకరంగారి చెవుల్లోకి.

మీనా చుట్టూ ముసిరిన ఈగల్లానె తనగతీ అవుతుందేమోనన్న ఆలోచనలతో పాటు విడాకులు అప్లై చేస్తే బాగుంటుందేమో అన్న సన్నటి పిల్ల వాయువులు కూడా అంతలోనే హృదయంలో చాటు చేసుకున్నాయి కరుణాకరంగారికి.

పాల్గుణ మాసపు రోజుల్లో వర్షాలు కురియవు ఆకులు రాల్చి చెట్లు చిగిర్చే కాలం ముందు నెలకు వస్తుంది చైత్రంలో. ఆ టైములో కురిసే వానలను స్వాతి జల్లులు అంటారు. స్వాతి వానలకు సముద్రంలో ముత్యపు చిప్పలు విప్పారి స్వాతి జల్లుకు చిప్పలో పడే ఒక నీటి బిందువు తుంపరలు పది పదిహేను వరకూ మంచి ముత్యాలుగా ప్రసిద్ధి చెందుతాయి మిగతా పడే స్వచ్ఛమైన ఆకాశగంగ సముద్రపు పాలై ఉప్పునీరుగా మారిపోతుంది. అది ఋతు ధర్మం.

మన జీవితానికి ఋతు ధర్మ కాలానికి ఋతుచక్రం కూడా వుంటుంది. యౌవనంలో పుట్టిన బిడ్డలు తల్లి తండ్రులు శక్తి శౌర్యంలో పిల్లలను పెంచి పెద్దవాళ్ళని చేయగలరు. వయస్సుడిగిన కరుణాకరం మీనాల పెండ్లిండ్లు మనోవేదనతో పాటు ముద్ద వయస్సులో పుట్టిన పిల్లలు వాళ్ళ భవిష్యత్తు చూడలేని ముసలి తల్లి తండ్రులు నిరుద్యోగ వేదనలతో నిండి పోయి వారి జీవితం రంపపు కోత.

ఓల్డేజ్, హోమ్‌లూ, ఆశ్రమాలూ అన్నీ అమరిన పవిత్ర భారత దేశంలో చచ్చేంత వరకూ స్వాతికిరణం లాటి కల్యాణి లాటి బిడ్డలు అందికి వచ్చిన నాలాటి ఒంటరి తనం అనుకుని చేసుకున్న వాళ్ళకి చేసుకున్నంత. ఇంక కల్యాణిని కూడా వదులుకో కూడదు అనుకున్నారు కరుణాకరంగారు.

## సహనం – సహజీవనం

ఆ సేతు హిమాచలం ఒకే జనం జీవనం
ఇంటింటా ముంగిట ఇంద్రధనుస్సు తోరణం.


శత శతాబ్ద మానవ పరిణామ కాలగమనంలో
గతచరిత్ర శతసహస్ర మతముల సమ్మేళనం
ఏరులు వేరైనా దారులే వేరైనా
ఒకటేకద సాగరం! ఏది ఆవలతీరం?

సప్తాశ్వరథమ్ముపై ముువ్వన్నెల పతాకం
సప్తస్వరసమ్మేళన సమైక్యతా సంగీతం
ఎక్కువ తక్కువలు లేని ఒక్కటే ప్రయాణం
భారతీయ సంస్కృతి సహనం...సహజీవనం.

ఇలోల ఏ శక్తి జాతిని విడదీయలేదు
కలలోకూడా దేశం ఒక్కటే రెండుకాదు
గెలిచితీరుతుంది మానవతా మహోద్యమం
ఎన్నిమబ్బు లెదురైనా ఆగనిదీ మహోదయం

– దూసి ధర్మారావు

*Sringavarapukota, AP*



# డాక్టర్ వెంపటి చిన్నసత్యం

కూచిపూడి నాట్యకళకి
నూతనజీవంపోసిన
నాట్యాచార్యుడు
**--పెమ్మరాజు వేణుగోపాలరావు**

1947 స్వాతంత్ర్యం వచ్చిన మొదటిరోజులు. పద్దెనిమిది ఏళ్ల యువకుడు. జేబులో రెండురూపాయలతో బయలుదేరాడు కూచిపూడి గ్రామం నుంచి, కాలినడకని ఇంటి దగ్గర తల్లిని, నలుగురు తోబుట్టువులని వదలి. దారిలో ఈ సత్రంలోనూ, ఆ ధర్మశాలలోనూ విశ్రాంతి తీసుకుంటూ, ఎరగనివాళ్లూ, ఎరిగిన వాళ్లూ సహాయంచేస్తూంటే ప్రయాణం సాగించాడు. తృప్తిగా భోజనంకూడా దొరకని ప్రయాణం - మంచినీళ్లు తప్ప. కూచిపూడి విజయవాడకి డభ్భయి కిలోమీటర్ల దూరంలో ఉంది. విజయవాడ, తెనాలి, గుంటూరు, నెల్లూరు - అందరికి తెలిసిన రాజబాటలమ్మటే ప్రయాణం. నెల్లూరులో ఎవరి పరిచయంవల్లనో ఒక్కసారి తృప్తిగా భోజనంచేశాడంతే. పట్టుదలతో, అతని తలనిండ కిక్కిస లాడుతున్న ఆలోచనలే అతనికి ఆసరాగా, సాగించిన ఈ ప్రయాణం మద్రాసులో ఆగింది. సన్నగా, పొడుగ్గా చురుకుగా కనిపించే ఈ యువకుణ్ణి వాళ్ల ఊళ్లో చిన్నసత్యం అంటారు. ఇంటిపేరు వెంపటి.

ఇతనితోపాటు అదృశ్యదేవతగా కూచిపూడి నాట్యకళాసరస్వతి కూడా ఆనాడే కూచిపూడినుంచి బయలుదేరిందనాలి. ఇదివరకు కూచిపూడినుంచి బయలుదేరి వెళ్లిన కొద్దిమంది కూచిపూడి కళాకారులు తమ జీవనోపాధి మార్గాలలో మునిగిపోయి, కళాసరస్వతిని మరిచిపోకపోయినా, ఆమెకు తగిన సేవ చెయ్యలేకపోయారు. వారి వెంట నమ్మకంలేక వెళ్లలేదేమో మన కళాసరస్వతి.

స్వాతంత్ర్యోదయ ప్రథమ ఘడియలవి. దేశమంతా నూతన వ్యవస్థల నిర్మాణోత్సవ సంబరాలు. విలువయిన సాంప్రదాయ పద్ధతులని పైకితెచ్చి ప్రపంచానికి చాటి చూపించాలని ఆదుర్దా పడుతున్న కొత్తలోకం అవతరించింది భారతంలో. ఆరోజుల్లో ఆంధ్రదేశంలో సాహిత్య, కళా పోషణలకి అత్యధికమైన ప్రోత్సాహం లభిస్తున్న నగరం మద్రాసు అనే చెప్పాలి. కవులు, కళాకారులూ, ఔత్సాహికులు, పెట్టుబడిదారులు, రాజకీయనాయకులు అందరికీ అదే గమ్యస్థానం అయింది.

కూచిపూడినుంచి వెళ్లిన వేదాంతం రాఘవయ్య, వెంపటి పెద్దసత్యం, వేదాంతం లక్ష్మీనారాయణశాస్త్రి ఈ మద్రాసు నగరంలోనే స్థిరపడిపోయారు. వీరిలో మొదటి ఇద్దరు చలన చిత్రరంగంలో ప్రవేశించి తమకున్న నాట్యకళా చాతుర్యాన్ని, నిర్మాతలు, దర్శకుల అభిలాషలకి అనువుగా దిద్దుకుంటూ జీవనోపాధి చేసుకుంటున్నారు. కొంతపేరు గడించారు కూడా రాను రాను. కాని వారి పద్ధతులు మన యువకునికి నచ్చలేదు. తన కళాసరస్వతికి తగిన సేవ చేయగలిగే మార్గం తెలుసుకోవటమే అతని ధ్యేయం. తను మద్రాసు చేరిన మొదటిరోజులు ఎలాగడిపాడోమరి. ఎరుగున్నవారి ఆశ్రయంతో ఏదోరకమయిన పని సంపాదించుకోవటం అంత మహానగరంలో కష్టం కాకపోవచ్చును. అయినా అందరితోపాటు ఆ మహానగరంలో కొట్టుకు పోవడానికి రాలేదుగా ఇతను.

కూచిపూడిలో ఉన్న తన కుటుంబ పోషణార్థం, తన నిత్య జీవితావసరాలకోసం తనకున్న విద్యని కాస్త ఉపయోగించుకున్నాడు. తన తల్లి వరలక్ష్మమ్మ పట్టుదలతోతనకి చిన్నప్పటినుంచి నాట్యం నేర్పించింది. తండ్రి చిన్నప్పుడే పోయాడు. తాడేపల్లి పేరయ్యశాస్త్రి గారి దగ్గర నేర్చుకున్న తన విద్యకు మెరుగు పెట్టి, వృద్ధిచేసి ప్రపంచానికి చూపిద్దామని ఇతని ఆశయం.

మద్రాసు వచ్చిన మొదటిరోజుల్లో ప్రఖ్యాతిచెందిన కళాకారుల కళాప్రదర్శనాలు తను మొదటిసారిగా తన కళ్లతో ఆస్వాదించాడు. కమలా లక్ష్మణ్, బాలసరస్వతులు భరతనాట్యానికి పెడుతున్న మెరుగులు తను తన కూచిపూడి సాంప్రదాయానికి ఎందుకు పెట్టలేను అని ప్రశ్నించుకున్నాడు తనలో. ముందు తనకున్న విద్యను గురించి క్షుణ్ణంగా తెలుసుకోదలుచుకున్నాడు. అంతవరకు తను కూచిపూడిలో నేర్చుకున్నది కొంతమాత్రమే అని తెలుసుకుని వేదాంతం లక్ష్మీనారాయణ శాస్త్రి గారి దగ్గర శిష్యరికం ప్రారంభించాడు. లక్ష్మీనారాయణ శాస్త్రి గారప్పటికే కూచిపూడి వదలి మద్రాసులో స్థిరపడి కావలసినవారికి వారి తాహతుకి సరిపడ సాంప్రదాయబద్ధంగా నాట్యకళని నేర్పుతూ జీవితం గడుపుతున్నారు. అప్పటికే ఆయన పెద్దవారు. ఈగురువుల శిష్యరికంతోపాటు పోణంగి శ్రీరామ అప్పారావు గారు వ్రాసిన ''నాట్యశాస్త్రం'', జమ్ములమడక మాధవరాయశర్మగారు వ్రాసిన 'నాట్యవేదం'' క్షుణ్ణంగా చదివి గ్రహించిన విషయం ఒకటి ఈయన మనస్సున హత్తుకుంది.

''కూచిపూడిలో తను నేర్చుకున్న విద్యకి మూలం భరతుని నాట్యశాస్త్రమే నన్నమాట వాస్తవం. భరతనాట్యం, మణిపురి, ఒడిస్సి, కథాకళి - ఇవన్నీకూడా భరతుని సూత్రాలనించి గ్రహించి, మలచి, తయారు చేసుకున్న సాంప్రదాయాలే. ఎవరి ప్రాంతాలలో వారు ఈ నాట్యకళకి ప్రత్యేకమైన పేర్లు ఇచ్చుకున్నారు. కూచిపూడి సాంప్రదాయంకూడా అలా ప్రారంభమైనదే. ఇతర సంప్రదాయాలకి, కూచిపూడికి తేడా ఒకటి ఉంది. అవన్నీ వ్యక్తి గతమైనవి, వ్యక్తియొక్క ప్రత్యేక నేర్పరితనాన్ని ప్రదర్శించటానికి ఎక్కువ వీలు గలవి. అంటే ''సోలో '' ప్రదర్శనాలకి అనువైనవి. కూచిపూడిలో వ్యక్తిగతప్రత్యేకతతోబాటు అభినయం, రూపకం, నాటకం కూడా ప్రధాన లక్షణాలు. నాటకం అనగానే ఒక్కరితో సరిపోదుగా, అనేకమందితో కూడిన పని. సరియైన నాయకత్వంకావాలి, సరియైన గురుశిష్య సంబంధంతోపాటు. ఆ నాటి కూచిపూడి పద్ధతిలో లోపం సరియైన నాయకత్వంలేక పోవటమే. అంతే కాదు స్పష్టంగా నిర్వచించబడ్డ కట్టుబాట్లు కూడా లేవు. ఈ పరిస్థితికి కారణం ఏమయినప్పటికీ ఇది సరిదిద్ద వలసిన విషయం''.

కూచిపూడికి ఉన్న ఈకొరత తీర్చడానికి కంకణం కట్టుకున్న వ్యక్తి మన వెంపటి చిన్న సత్యం. 1952లో ఇది అతని మనస్సులోని ఊహ మాత్రమే. తర్వాత ఆరేడు సంవత్సరాలు చిక్కులతోకూడిన పరిస్థితులతో గడచిపోయాయి. యౌవనం, సౌష్టవమైన శరీర సౌందర్యం, కళాసంపన్నత - ఇవన్నీ ఇతనికి చలనచిత్రాలలో అవకాశాలు సమకూర్చాయి. చలనచిత్రాలలో పాల్గొనటంతోపాటు, పాఠశాల పెట్టి కూచిపూడి నాట్యకళాశిక్షణ కూడా ప్రారంభించాడు.

1957లో కావలిలో తను భుజంగరాయశర్మగారిని కలుసుకోవడం తటస్థపడింది. అది ఆయన జీవితంలో ఒక ముఖ్యఘట్టమే. శర్మగారు రచించిన ''శ్రీకృష్ణపారిజాతం' అనే రూపకానికి చిన్నసత్యం నృత్యకల్పన (కొరియోగ్రఫీ) చేశారు. పూర్తిగా ఒక ప్రదర్శనానికి నృత్యకల్పన చెయ్యడం

ఇది మొదటి అనుభవం ఈయనకి. కావలి కళశాల ఉత్సవాలలో ప్రదర్శించబడ్డ ఈ నృత్యనాటిక వెంటనే అందరి మన్ననలని అందుకుంది. వెంపటి చిన్నసత్యంగారి ముద్రతో ఆధునిక ``కూచిపూడి నృత్యరూపకం'' ఆవిర్భవించింది కావలిలో.

1962లో శ్రీ బందా కనకలింగేశ్వరరావుగారి ఆధ్వర్యంలో ``క్షీరసాగరమథనం'' నృత్యరూపకం కూచిపూడి సాంప్రదాయంలో ప్రదర్శించబడింది. బందా కనకలిగేశ్వర్రావు ఆలిండియారేడియో విజయవాడ స్టేషన్‌లో డ్రామా ప్రొడ్యూసర్ అప్పటి రోజుల్లో. కూచిపూడిలో ఉన్న సిద్ధేంద్ర కళాక్షేత్రానికి కార్యదర్శి. దేవులపల్లి కృష్ణశాస్త్రి సాహిత్యంతో, బాలాంత్రపు రజనీకాంతరావు సంగీతంతో, యామిని కృష్ణమూర్తి మోహినిగా, వేదాంతం సత్యనారాయణ శర్మ ధన్వంతరిగా సమకూర్చబడిన ఈనాటకానికి వెంపటి చిన్నసత్యంగారిని నృత్యకల్పన చెయ్యమని ఆహ్వానించారు. సత్యంగారే శివుడి పాత్ర కూడా వేశారు. ఈ ప్రదర్శనతో వెంపటి చిన్నసత్యంగారి పేరు కూచిపూడి నాట్యకళతో శాశ్వతంగా ముడిపడిపోయింది. క్షీరసాగరమథనం భారతదేశం అంతా తిరిగి ప్రదర్శించారు. చిన్నసత్యం కూచిపూడి కళాప్రదర్శనలోనే కాదు, కళాసృష్టిలోకూడా ప్రజ్ఞావంతుడని ప్రపంచానికి విదితం అయింది. ఈ సందర్భంలో కూచిపూడి సాంప్రదాయానికి భారతదేశంలోని మిగతా నాట్యకళా సాంప్రదాయాలతో సమానమైన గౌరవం తెప్పించడానికి కృషిచేసిన వారిలో బందా కనకలింగేశ్వరరావు గారికి ప్రథమతాంబూలం ఇవ్వాలి. వారి కృషికి చిన్నసత్యం ప్రతిభ ఫలితం చేకూర్చింది.

1963లో మద్రాసులో కూచిపూడి ఆర్ట్ ఎకాడమీ స్థాపించి నాటినుంచి నేటివరకూ ఆ కళాభివృద్ధికి వెంపటి చిన్నసత్యంగారు సేవచేస్తూనే ఉన్నారు. శ్రీకృష్ణపారిజాతం, చండాలిక, శ్రీనివాసకళ్యాణం, కళ్యాణరుక్మిణి,హరవిలాసం, రామాయణం(శివధనుర్భంగం) వీరు సృష్టించిన నృత్యరూపకాలు. వీటన్నిటికి సాహిత్యం రచించినది భుజంగరాయశర్మగారే. సంగీతం కూర్చినది పి. సంగీతరావు గారు(మొదటి రెంటికి తప్ప). చిన్నసత్యం, భుజంగరాయశర్మ, సంగీతరావు –వీరు ముగ్గురు నేటి కూచిపూడి కళా ప్రపంచంలో త్రిమూర్తుల వంటి వారని చెప్పాలి.

వెంపటి చిన్నసత్యంగారి ఎకాడమీలో తయారయిన కూచిపూడి నాట్యకారులు చాలమంది ఉన్నారప్పుడే. గురువుగా ఈ కళకి సత్యం గారు చేసిన సేవ చరిత్రలో లిఖించబడుతుంది. నేర్చుకోవడానికి చిన్నతనంలోనే చేరతారు శిష్యులు. షుమారు పది సంవత్సరాలు పడుతుంది పూర్తి శిక్షణ పొందటానికి. మరొక రెండేళ్లు కనీసంపడుతుంది క్రమబద్ధంగా రంగప్రవేశం చెయ్యటానికి. బహుశః ఒక వెయ్యిమంది దాకా ఉంటారు ఇప్పటికి ఈయన స్కూలుకి వచ్చి నేర్చుకున్న వారు. ప్రపంచంలో ఎక్కడో ఒకచోట ఎవరో ఒకరు ప్రతిరోజూ కూచిపూడి నాట్యం అభ్యాసం చేస్తూఉంటారంటే అతిశయోక్తిలేదు. కొత్తగా నేర్చుకునే వారేకాదు - ఇతర సాంప్రదాయాల్లో ప్రజ్ఞగలవారుకూడా ఈయన దగ్గరకి వచ్చి కొంత కూచిపూడి ప్రావీణ్యతని గణించి వెడుతూంటారు. వీరి శిష్యులలో కొంతమంది తమకళని వృథా కానియ్యకుండా పాఠశాలలు పెట్టి దీక్షతో శ్రద్ధతో ఇతరులకి నేర్పుతూ మరొకతరానికి కళని ప్రవహింపచేస్తున్నారు కూడా. వెంపటి సత్యం తన శిష్యులతో ప్రపంచంలో అనేక ప్రముఖ నగరాలని దర్శించి మన కూచిపూడి కళని అందరికి ఆస్వాదించే అనుభవం కలిగించారు. అనేక సంఘాలు సంస్థలు వీరిని గౌరవించి బిరుదులిచ్చి సన్మానించాయి.

ప్రస్తుతం నలభైమందితో కలసి అమెరికా పర్యటిస్తున్నారు. ముఖ్యనగరాలలో ప్రదర్శనలు జరుగుతున్నాయి. అమెరికాకి, కూచిపూడి ఆర్ట్ ఎకాడమీకి సన్నిహిత సంబంధం రోజురోజుకి పెరుగుతోందనే చెప్పాలి. వీరి ``కళ్యాణరుక్మిణి'' అనే నృత్యనాటిక రూపకల్పన జరిగాక మొదటిసారిగా ప్రదర్శించ బడటం అమెరికాలోని అట్లాంటానగరంలోనే జరిగింది. అమెరికాకి ఇది మూడోసారి ఈయన రావడం తన శిష్యులతో కలసి. ఈయన శిష్యులు ఒకరి తర్వాత ఒకరు ఈదేశంలో స్థిరపడుతున్నారు. హ్యూస్టన్‌లో రత్నకుమార్, వాషింగ్టన్‌లో అనూరాధ, అట్లాంటాలో శశికళ, పిట్స్‌బర్గ్‌లో కమలారెడ్డి - వీరందరూ కూచిపూడి సాంప్రదాయ స్రవంతి ఉత్తర అమెరికాలో పారి ప్రవహించడానికి పునాదులు వేస్తున్నారు.

సన్నగిల్లి క్షీణిస్తున్న కూచిపూడి సాంప్రదాయానికి చైతన్యం పొయ్యడమే కాకుండా కాలానుగుణ్యంగా మార్చి సరిదిద్దిన కళాస్రష్ట శ్రీవెంపటి చిన్న సత్యం. కూచిపూడిలో వంశపారంపర్యంగా ఈకళని నేర్చుకుంటున్న కుటుంబాలింకా ఉన్నాయి. కాని ఈ కళోద్ధరణ కార్యక్రమానికి తాహతుతో పూనుకున్న వ్యక్తి ఈయనే. తనవంటి శ్రద్ధ, పట్టుదల, ఉత్సాహం ఉన్న శిష్యులనికూడా తయారు చేయగలరని ఆశిద్దాం. ఈ శతాబ్దంలో కూడా ఈకళని పురుషులకే పరిమితం చెయ్యటం ఉచితం కాదని నిర్ణయించి స్త్రీలకు కూడా ఈ కళాస్వాదనకు అవకాశం కల్పించి కూచిపూడి చరిత్రలో ఒక నూతనాధ్యాయం వ్రాశారు. ఆంధ్రుల అభిమాన కళగా ఈసాంప్రదాయానికి కొత్తజాతకం రచించారు. సాంప్రదాయం సరిగా పోషిస్తూ, కొత్తపోకడలకు తావిస్తూ నిత్యచైతన్యవంతమైన కళగా కూచిపూడిని మలచి ఆంధ్రులసంస్కృతీ వైభవానికి కొత్తకాగడా వెలిగించిన మహనీయుడు. వీరి అడుగులలోనే నేడు కూచిపూడి నాట్యకళాసరస్వతి అంతర్జాతీయపర్యటన చేస్తోంది. వీరిని, వీరు సృష్టించి ప్రసారించే కళని, వీరి ఎకాడమీని మనకు తోచిన విధంగా పోషించి సన్మానించడం మన కర్తవ్యం.


**Dr. Vempati**
**Maestro With A Mission**

Andavilli Satyanarayana & Pemmaraju Surya Rao
(Published by S S V Associates, Vijayawada, India 1994)

A comprehensive and very informative biography, authored by two scholars who are closely associated with Dr. Vempati, this hard bound volume of one hundred and fifty pages contains a wealth of information about Dr. Vempati Chinna Satyam, the celebrated teacher, choreographer and proponent of Kuchipudi a classical dance form of India. The authors have taken pains to research into the many biographical details, which are otherwise inaccessible. They have collected very useful information that helps us understand the nature and development of the traditional performing arts in the post-independent India. They also gave an account of the disciples of Sri Chinna Satyam and their continuing contributions to the propagation of this art form.

Copies can be obtained from Dr. Kidambi Raghunath,
1 Woodlake Dr, Piscataway, NJ, 08854. Phone: 908 463-0876

# మెఱపులు: ఈ బండి 'ఱా'లు తప్పవా?

వేమూరి వేంకట రామనాథం, Piscataway, NJ

నా 'చంద్రిక' పద్యములు చూడుమని, సారస్వతప్రవేశముగల నా సోదరుడొకనికి పంపగా, తిరుగుటపాలో చక్కని విమర్శనలు, సలహాలు వచ్చినవి. అంతేకాక, ఒక మెత్తని ముక్తాయింపుతో తన జాబు ముగించాడు: ఈ బండి 'ఱా'లు తప్పవా' అని.

తెనుగులో సరళరేఫ ఒకటి, శకటరేఫ ఒకటి ఉన్నాయిగదా! 'ర' ఒకటి, 'ఱ' ఒకటి. కొన్ని పదాలలో 'ర' ఉంటుంది. కొన్నింటిలో అనాదిగా 'ఱ' ఉంటూ వచ్చింది. ఉదాహరణకు, 'విరిసి', 'వెఱచి'; 'మీరు', 'అందఱు'. క్రమంగా అన్ని రేఫలు సరళంగానే మారుతున్నాయి. నిజానికి ఈ రోజులలో చాలామందికి మఱొక రేఫ ఉన్నదని తెలియదు. నా సోదరుడికి తెలుసుగాని, అది ఉండవలెనా అన్న శంక గట్టిగా ఉన్నది అతనిలో.

నా ఉద్దేశ్యంలో 'ర-ఱ'లకు నాలుగు విధములైన ప్రత్యేకతలు ఉన్నాయి. వినండి కొంచెం ఓర్పుతో, భాషాసారస్వతములమీద కొంత అభిమానంతో. ఇవి రెండులేనివారు ఈ క్రింది వాక్యాలు చదివి ఆనందించలేరు.

ఒకటి: భాషలో శబ్దానికి ఒక స్వరూపం ఉంటుంది. ఇది అనాదినుండి వస్తోంది. ప్రాతగ్రంథాలలో కావ్యాలలోనుండి శబ్దస్వరూపం గ్రహించగలం. నిఘంటువులలో చూడండి. పాఠ్యం ఉదాహరణగా ఇస్తూ ఉంటారు చాల చోట్ల. ఇంగ్లీషులో స్పెల్లింగు అన్నవిషయం మనకందఱకు తెలుసు. ఏ మాటలోనైన 'యస్' ఉండాలా, 'సీ' ఉండాలా, 'ఒయు' ఉండాలా, 'ఒ డబ్ల్యు' ఉండాలా, 'కె' చాలునా 'సికె' ఉండాలా, ఇలాంటి ప్రశ్నలు మనకు తట్టుతాయి. ఒక 'ఆర్' చాలా, రెండు తగిలించాలా – ఇదికూడ సందేహమే (సరళ, శకటరేఫలకు దగ్గఱగా వచ్చేదికూడ). మనయిష్టం వచ్చినట్లు వ్రాయముగదా, నిఘంటువు చూస్తాము; అందులో సవ్యమని చెప్పబడ్డ శబ్దస్వరూపం గ్రహిస్తాము; గ్రహించక తప్పదు, లేదా, క్లాసులో మార్కులు పోతాయి, పత్రికాసంపాదకుడు వ్యాసం తిరస్కరిస్తాడు, నలుగురు 'ఇతనికి స్పెల్లింగు రాద'ని పైకే నవ్వుతారు. శబ్దస్వరూపంయొక్క ప్రాధాన్యం ఇది. ఇది తెలుగులో లేదు, కనీసం పోయింది, పోతున్నది. అసలు తెలుగు ఇళ్ళు ఎన్నింటిలో తెలుగు నిఘంటువు ఉన్నది? ఇంగ్లీషు నిఘంటువులేనియిల్లు ఉంటుందా, చదువుకున్నవారి సందర్భంగా? శబ్దస్వరూపంమీద శ్రద్ధ ఉంటే 'ర-ఱ' ల ప్రత్యేకత మనం గ్రహించవచ్చును.

రెండు: 'ర-ఱ'ల ఉ చ్చారణ వాస్తవానికి భిన్నంగా ఉంటుంది, ఉండాలి. (స-శ లకు అలాగే ఉచ్ఛారణలో భిన్నత్వం ఉంది, సివుడు, శీత అని వ్రాయముగదా.) 'ర' తేలికగా, సరళంగా ఉచ్చరిస్తాము; 'ఱ' కఱకుగా పలుకుతాం. అలా ఎందుకు అనాలి అంటే సమాధానం, సులభంగా చెప్పవలెనంటే, ఆ రెండు ధ్వనులు ఉన్నాయి కనుక. ఈ సందర్భంలో మిగత భాషలు కొన్నింటికి లేని వైశిష్ట్యం తెలుగుకు ఉన్నదని మనవి చేస్తాను. సంస్కృతంలో కూడ సరళ-శకటరేఫా ఉచ్చారణలకు అవకాశంలేదు. కాని తెలుగు అక్షరాలు ఈ ప్రకృతిసిద్ధమైన జిహ్వాదంత ధ్వనిలక్షణాలకు అవకాశం ఇస్తున్నాయి. (మఱొక ఉదాహరణ చూడండి, ఉచ్చారణ ప్రత్యేకత విషయంలో. సంస్కృతంలో కూడలేని 'చ , జ' ధ్వనులు తెలుగులో అక్షరాల స్థిరరూపంలో పల్కుతాయి.) చెప్పవచ్చినదేమంటే, సరళ, శకటరేఫోచ్చారణల స్పష్టత తెలుగు అక్షరరచనలో ఆస్కారం ఉన్నది, అని.

మూడు: ఱ కారము సంస్కృతములో లేదుగదా, 'ఱ' ఉన్నపదాలు సంస్కృతము కాదు, తెలుగువేనని వెంటనే తెలుస్తుంది. ఈ ఎఱుకవల్ల ఒక వసతి ఉన్నది. ఱ కారమున్న పదం సంస్కృతసమాసాలలో కలపటంలో జాగ్రత్త వహించవలెనన్న సూక్తి మనకెదురుగా నిలిచి ఉంటుంది. ఉదాహరణకు 'సరస చేష్ట' అనవచ్చును గాని, ' సరస కఱత' అనరాదు. అంటేయేం, 'గర్భగుడి' సమాసాలు లేవా అంటే, దానికి నేనేం సమాధానం చెప్పగలను, నిజానికవి 'శుద్ధతప్పు' అని ప్రతివచనం చేయటంకన్న! ఇవి పాటించదలచినవారికి అవకాశం సహజంగా ఱ కారమున్న శబ్దాలు కలుగచేస్తాయి, అని మాత్రం తెలియచేస్తున్నాను.

ఈ సందర్భంలో మఱొక విశేషం గమనించవచ్చును. ఖ,ఘ,ఛ,ఝ మొదలగు ఒత్తు అక్షరాలుగల పదాలు సంస్కృతపదాలు; వాటిలో రేఫ ఉంటే అది సరళమే అయితీరాలి, బండి 'ఱ' ఉండదు. ఈ విధంగా ఆ శబ్దాల స్పెల్లింగు – రేఖా సందర్భంలో – అప్రయత్నంగానే తెల్లమవుతుంది.

నాలుగు: 'ర'గల శబ్దానికి 'ఱ'గల శబ్దానికి అర్థం భిన్నంగా ఉండవచ్చును. ఒక అర్థం మనస్సులో ఉంచుకొని చెప్పదలచినట్లయితే, దానికి అనుగుణమైన రేఫను వాడాలి. ఉదాహరణకు: 'అరుగు' అంటే 'పోవు, గమనించు,' లేదా 'తిన్నె'; 'అఱుగు' అంటే 'జీర్ణించు', 'క్షయించు' అని ఉన్నది. 'శబ్దరత్నాకరము'లో. ఇలాగే 'ఎర' అంటే 'ఆహారము', 'ఎఱ' అంటే 'వానపాము', 'ఎఱ్ఱ'కు రూపాంతరము. 'అర' అంటే సగము; పెట్టెలో భాగము మొదలయినను 'అఱ'. అనాదిగా ఉన్న ఇలాంటి తేడాలను వీలయినవిధానాలోలనైనా విస్పష్టం చేయదలచుకొన్నవారు సరళ-శకటరేఫల బేధాలను గమనించటంలో కొంత ప్రయోజనమున్నదని గ్రహిస్తారు.

ఇలాగే యింకా వ్రాయవచ్చునేమోకాని, ప్రధానంగా నాకు తట్టిన హేతువులను పైన పేర్కొన్నాను. బండి 'ఱ' తరపున వకాల్తీగా నేను పల్కిన యీ పైనాలుగు విశేషాలకు సమాధానాలు ఉన్నాయి. నాకు తెలియకపోలేదు. ఒకటి: శబ్దస్వరూపం తెలియకపోతేయేం, పరిశోధనచేసి డిగ్రీలు సంపాదించేవారికి తప్పు? రెండు: ఉచ్చారణలో వ్యత్యాసం ప్రదర్శించగల్గటం సంస్కృతంలోనే లేదుగదా, మన తెలుగులో ఉంటేనేం, లేకపోతేనేం? మూడు: సమాసాలు కలపటంలో మనం స్వాతంత్ర్యం ప్రకటించుకున్నాం గదా, ప్రగతిపేరున; ఆ చర్చకు విలువయేముంది? నాలుగు: ర,ఱల శబ్దాలకు వివిధ అర్థాలు ఇదివఱకు ఉండవచ్చు; నిఘంటువులో ఒకటే రేఫా పదానికి నానార్థాలు జాబితా పెంచవచ్చునుగదా; ఇప్పటికే కొన్నిపదాలకు పదిపదిహేను పంక్తులపొడుగున వివిధార్థాలు వివిరంచబడిలేవా? పైగా, కొన్నిశబ్దాలు రెండువిధములయిన రేఫలతోను ఇప్పటికే ఉన్నాయిగదా: ఉదాహరణకు 'మరి, మఱి', ' రాయి, ఱాయి', 'రేకు, ఱేకు'. బహుశా బహుజనోపయోగంతో ఇలాటి వైకల్పికశబ్దాలు తటస్థమై ఉంటాయి. కాలక్రమేణ ఇలాటి వాటి సంఖ్య పెరుగుతున్నది. పెరిగి పెరిగి, ఒకే సరళరేఫలో అన్ని అర్థాలు భావించకలిగే పరిస్థితి తటస్థం కావచ్చును.

ఇవన్నీ బరువుగల ప్రతి హేతువులే. ఈ ఎదురువాక్యాలలో మఱొకటి బలవత్తరమైనది ఉన్నది: 'నీకు ఏ మాటలో 'ర' వస్తుందో, ఎందులో 'ఱ' వస్తుందో తెలుసునా, ఏదో ఇక్కడ అక్కడ, కొన్ని పదాల సందర్భంలో విడిచి?' అని. నా సమాధానం 'తెలియదు' అని. అది నా యెఱుకలోని లోపాన్ని తెలియజేస్తుంది గాని, అలాంటి

ఎఱుకకు ప్రయోజనమున్న విషయంగాని, ఆ ఎఱుకలో మెఱుగుదల ఉండవలెనన్నసూక్తిని గాని కించపఱచదు.

ఇప్పుడు ఎవరు పట్టించుకుంటున్నారీ సరళ—శకటరేఫల వ్యత్యాసం, అన్నది గట్టివాదం; ఒప్పుకోకతప్పదు. ఇది తప్పనిసరిగా పాటించవలెనని పట్టుపట్టటం పొరపాటే. రచయితలు మన్నించని యిలాంటి 'చాదస్తాలు' క్రమంగా నీరసించిపోతాయి. సజీవభాషకు అదే సరణి, అని వక్కాణించవచ్చును. నేను పైన పేర్కొన్న వసతులు పోతాయి, అంతే. అవి అక్కఱలేదనికాని, అవిపోతే ఫరవాలేదనికాని అనుకొన్ననాడు వాటికి విలువ ఉండదుగదా.

తుదిమాట, నాసోదరుడికి: బండి ఱాలు తప్పకుంటా తప్పతాయి; అవి మనం వాడటం మానితే సరి. ఈనాడు తెలుగులో కలుగతున్న మార్పులలో ఇదొక స్వల్పవిషయంగదా. అయితే, అవి ఎంతో కొంతగానైనా, చేతనయినంతవఱకైనా, వాడేవారిని దూషించవద్దు. అలాగే అవి వాడనివారినికూడ విమర్శించవద్దు.***

## ◆ బస్సొచ్చేవరకూ కూర్చోవాలి ◆

బస్ స్టాండ్‌లో తన ఊరి బస్సు కోసం ఒక పల్లెటూరి ఆసామి నిరీక్షిస్తున్నాడు. బస్సు ఎంతసేపటికీ రాక విసుగుతో పక్కనున్న ఒకాయనతో "ఈ బస్సు కోసం ఎంతసేపుండాలండీ!" అన్నాడు.

"బస్సు వచ్చేవరకు" అన్నాడా వ్యక్తి.

— రుద్రపల్లి వెంకటేశ్వరరావు

## మనసా తెలుసా! (ముక్తకాలు)

ఒడ్డుచేరేదాక ఎవడైన గానీయి
తెడ్డువేయంటాడు మనసా
ఏరుదాటంగానె ఏమిటోగాని మరి
ఎవరు నీవంటాడు తెలుసా

ఓటు అడిగేనాడు ఏ నాయకుండైన
ఒదిగి దండం బెట్టు మనసా
కాని గెలిచాడంటె కర్తవ్యమె మరచి
కాటేయ తలపెట్టు మనసా

రామాయణమ్మే మో అన్నదమ్ములకున్న
రాగమ్ము వివరించు మనసా
భారతమ్మె మె మరి బద్ధవైరమ్ము నే
భద్రంగ ఎరిగించు తెలుసా

మఱ్ఱి ఎంతగ పైకి పెరిగిన ఊడలతో
మట్టితల్లికి మొక్కు మనసా
తన నీడలో మఱ్ఱి ఏ ఇతరచెట్టును
తల ఎత్తనీయదని తెలుసా

అశరేకెత్తించ వివిధ సంస్థలపేర
'అవార్డులు' ఉంటాయి మనసా
సృజనపరులను మరచి సుముహూర్తమున అవియె
భజనపరులను వలచు తెలుసా.

— వడ్డేపల్లి కృష్ణ
*Hyderabad, India*





• 22 kt. GOLD SETS
EXCLUSIVELY DESIGNED With.
- Precious & Semi Precious Stones
- Ear Rings, Rings, Bangles, Bracelets, Pendants, etc.
- Both South & North Indian Designs.

24 kt. GOLD BANGLES,
• CHAINS, COINS etc.
• PEARLS • CORAL
• JADE • GARNET
• CRYSTALS etc.

• FASHION JEWELRY SETS
(Gold Plated) In Semi Precious Stones, For All Occasions.

CORAL & JADE NOVELTY INC.
80-35 159th STREET, JAMAICA N.Y. 11432
CALL SHANTA BHAT • 718-591-5154

# Individual Asset Planning Corporation (IAPC)

IAPC, established in 1983, is a registered investment management firm with offices located in Princeton and Morristown New Jersey. It follows the rules and regulations of the Investment Advisor Act of 1940 and to the State Securities Laws in the various states it operates.

IAPC's main function is to channel your hard earned savings and investment dollars into highly efficient portfolios and achieve capital preservation, inflation hedge, and long-term growth of capital. Its advisory role is adjunct to your accountant and attorney. It does not replace them. Often, we work with several CPA and attorney firms nationwide in servicing our clients.

IAPC uses a Nobel prize winning investment strategy called the Modern Portfolio Theory (MPT) in managing the client's portfolios. Today, MPT has evolved as the leading technology of investment management. Its methodology forms the foundation for managing many large institutional portfolios such as the corporate and public employee pension plans and charitable endowments.

Personal computers and broadly diversified investments (such as index funds and no-load mutual funds) now make the MPT methodology available to individual investors and smaller pension plans. IAPC specializes in developing customized investment portfolios using MPT and in researching the no-load mutual fund universe.

We presently manage over eighty million dollars of assets and service several hundred high net worth individual clients, pension plans, and trusts. With this client base, IAPC enjoys buying leverage with the investment brokerage community. We pass on all cost savings to the clients and thus help improve their investment returns.

IAPC provides its services on a "fee-only" basis and is free from any conflicts of interest. It does not sell any products nor does it receive any commissions. We as principals of IAPC are proud of our independence from all external sources and we are dedicated to providing totally objective and professional advice to our clients. IAPC earns its business through client satisfaction and customer referrals.

You can trust us for our objectivity, professionalism, state of the art advice, and integrity. IAPC's sole mission is to help you achieve financial security and peace of mind.

Ram Kolluri, Principal
Individual Asset Planning Corporation
Investment Management Advisors
103 Carnegie Center, Ste. 100
Princeton, NJ 08540
(609) 452-2929 - (800) 637-9955

# అనుబంధత్రయం

పి.వి.జి.

## నాన్ – సెపరబులిటి

తన ఎడ్రసు మరచిపోయింది
తనకున్న సర్వస్వం తానే
వినిపించుకునే వారుంటేగా
కలుసుకుని పలకరించటానికి
విహరిస్తోంది విశ్వాంతరాళంలో
విరామంలేని న్యూట్రినో ఒకటి
తనలాంటివారు అనేకులు
విశ్వమంతా అసంఖ్యాకులు
ప్రాథమిక రేణువుల ప్రక్రియలలో
ఆధారభూతమైన ప్రకృతి
సృష్ట్యాదిని ప్రారంభించిన మహాదశ
నక్షత్రగర్భాలలో జన్మించిన జాతకం
ఒకరి కొకరికి మాటలులేని బంధం
నాన్ సెపరబుల్ అనుబంధం

సృష్ట్యాదిని మూడు క్వార్క్‌లు
ముచ్చటపడి ముడివేసుకుని
అష్టవిధాన అవధానాలతో
సృష్టికరించుకున్న సంబంధం
శాశ్వత సన్నిహితత్వం
ప్రోటానని పేరు పెట్టింది
నేడువచ్చిన నరావతారం
ఎవరు పలుకరించి మొట్టినా
ఏ పరిశోధనలకి గురిపెట్టినా
త్రిగుణాత్మక సూక్ష్మకణం
ప్రకృతిని పరిహసించింది
నీకోసం భరిస్తా ఏభారమైనా
నీ చమత్కృతికి సహకరిస్తా
నీ వైవిధ్యానికి జోడు కలుపుతా
నా ఆత్మల అంతర్బంధం
నాన్ సెపరబుల్ అనుబంధం

కాంతికణం ప్రకాశించింది
ప్రకృతిని పరిహసించింది
నిర్బంధనలు, నియంత్రణలు
అంతులేని అగాధాలడ్డుపడినా
విశ్వమంతా గాలించి చూచినా
నే పరుగెట్టే నావేగం అనన్యం
నన్ను పట్టి బంధించి విసిగించినా
నారహస్యం బయటపడదు
అవధిలేని నా క్షణం
అంతులేని మహాయుగం
నాన్ సెపరబుల్ అనుబంధం

కొల్లలు కొల్లలుగా మొలిచే
జీవరాశులన్నిటి రహస్యం
తనవిశాల గర్భంలో
అణచి మణచి దాచుకున్న సూత్రం
నాకు తెలియని విజ్ఞానమని
నిగూఢ గుప్తమైన విద్యనీ
అఘోరించి గర్వపడుతున్న
ప్రకృత్యని చూచి పరిహసించింది
చైతన్య స్వరూప సూక్ష్మం
నిత్యసత్యకర్మానుబంధం
నాలో 'నా' యను ఆత్మ
అరచింది అహం బ్రహ్మస్మి అని
మహావాక్యం మానవ బంధం
విడివడని మహానుబంధం
నాన్ సెపరబుల్ అనుబంధం

## క్షేత్ర క్షేత్రస్థ బంధం

ఆకర్షణ వికర్షణలెరుగక
ఒడుదుడుకు లేక తిరిగే
ఎలక్ట్రానుల అవస్థలకి
విద్యుదయస్కాంతక్షేతం
వివక్షతలు కల్పించింది

సర్వజితతో
అపరిమితానందంతో
పరమాత్మనాశ్రయించిన
జీవాత్మల అవస్థలకి
సంసార కర్మక్షేత్రం
వివక్షతలు కల్పించింది
నిద్రాణమైన వస్తుత్వానికి
చైతన్యం
స్వగతంలేని క్షేత్రజ్ఞులకి
వ్యక్తిత్వం
ప్రసాదించిన సూత్రం
క్షేత్ర క్షేత్రజ్ఞుల సంబంధం

## అనిర్వచనీయం

నేను కూర్చిన ప్రతిఛందస్సులో ప్రథమగణం
పలికిన ప్రతివాక్యంలో కర్త
అడిగిన ప్రతి ప్రశ్నకు సమాధానం
తీసిన ప్రతికూనిరాగానికి పల్లవి
గీసిన ప్రతిచిత్రానికి పరిధి
తలచిన ప్రతి ఊహకి ప్రతిమ
మీటిన ప్రతివీణాతంత్రికి ధ్వని
కన్న ప్రతి కలలోని ప్రతిబింబం
దాటిన ప్రతి పిల్లకాలవకి అవతలగట్టు
కోసిన ప్రతి పుష్పపు మధుపరాగం
పట్టిన ప్రతి కొమ్మ చివరి చిగురు
నా తీరని కోరికల కందని సంతృప్తి
నా భావ ప్రపంచ గగన వీధుల మెరపుతీగ

పరుగులెత్తి కలవరపడునా మనసుకు
స్థిరమార్గము చూపించి
క్రమ పద్ధతి నేర్పించి
నిశ్చలతను చేకూర్చిన
రమణీయ మనోహరాకృతివి

నిన్నెరిగిన మరుక్షణంలో
నన్నావరించిన అంధకారం
నన్ను విడిచి జోహారంది
నా ఆధ్యాత్మిక చింతనలో
పరమాత్మకిచ్చినతావు
పరిగ్రహించిన పరమసత్యానివి
అనుక్షణం నాఅంతరంగమున
అశేష విశేష భావనల తన్మయత
నా స్వరాజ్యమునన్ను బంధించిన
అనుబంధమిది అనిర్వచనీయం

# అమెరికా తెలుగులు – ఆంధ్ర తెలుగులు –'కొన్ని నగ్నసత్యాలు

పరిణం శ్రీనివాసరావు, West Nyack, NY

మొన్నీమధ్య మామధ్య చేరిన మా కోడలుపిల్ల 'గయానా అమ్మాయి' ఇండియా చూపించరా – నాన్నా! అంటే, ఈ సారి న్యూ ఇయర్, సంక్రాంతి పండుగలు తెలుగుసీమలోనే గడుపుదామని వెళ్ళాం. ఆ 20 రోజుల్లో మేం చూసిన, జరిగిన సంఘటనలు, కలిగిన అనుభూతులు – మరిన్ని ఆలోచనలు లేవదీసి, ఎన్నో ప్రశ్నలకు తావిచ్చాయి. అమెరికాలో మనం ఏమీ తెలుగుతనం పోగొట్టుకోలేదనిపించి – నిజానికి మాతృభూమికి దూరంగా ఉన్నా, మనమే తెలుగు సంస్కృతీ సాహిత్యం కోసం ఎక్కువ కృషి చేస్తున్నామేమో అనిపించి, అమెరికా – ఆంధ్రా తెలుగుల్లోని పోలికలు– చీలికలు, వింతలూ–విడ్డూరాలు సేకరించి, నాకనిపించిన కొన్ని నగ్నసత్యాలను ఇక్కడు వ్రాస్తున్నాను. గుమ్మడికాయల దొంగా అంటే భుజాలు చూసుకున్నట్టు – ఎవరి ప్రతిబింబాలన్నా కనిపిస్తే, అవి కేవలం యాధృచ్ఛికమే. మంచివైతే నవ్వుకుని ఆనందించండి, చెడ్డవైతే మార్చేందుకు, మార్పించేందుకు ప్రయత్నించండి. నా మీద కోప్పడితే ప్రయోజనం 00000......???????

మొదట జనరల్ కామెంట్స్. కొన్ని పోలికలు. అమెరికాలో మన క్వాలిటీ ఆఫ్ లైఫ్ చాలా మెరుగ్గా కన్పిస్తున్నా, మన మనస్తత్వాలు, తెలుగుతనంలో మార్పులేమీ లేవనిపిస్తుంది! తెలుగుల ఆర్గ్యుమెంట్స్, పాలిటిక్స్, గాసిపింగ్, మన కాస్టుఫీలింగ్స్( లోపల), సూపర్‌స్టిషన్స్ ఎక్కడున్నా మన ట్రేడ్‌మార్కుల్లా మనతోనే ఉంటాయి. మన ఆరంభశూరత్వం, ఎడ్జెస్ట్‌మెంట్ కూడా కొట్టొచ్చినట్లు కనపడతాయి ఎక్కడ ఉన్నా. అమెరికాకి మొదట 1930–41లలో వచ్చాం – విజయనగరం మహారాజావారు స్టూడెంట్స్‌ను పంపారు, 1950లో మరో తడవ ఎక్కువగా మనమే వచ్చాం. తానా, ఎఫ్.ఐ.ఏ లను స్థాపించడం, చందాలిచ్చి దేవాలయాలు కట్టడంలాంటివి మనమే చేసి ఇతరులకు దారిచూపించాం. మనదే మొట్ట మొదటి భాషారాష్ట్రం. నలుగురు అధ్యక్షులను, ఒక ప్రధానమంత్రిని మనరాష్ట్రంనుండే పంపాం. కానీ మనకు పుట్టుకతో వచ్చిన కోపం ( ఆరోగెన్స్ – విశ్వామిత్రుడి వంశం) నెగటివ్ క్రిటిసిజమ్, తోటివాళ్ళు బాగుపడితే ఓర్వలేమితనం, అసూయలు, ద్వేషాలు, ఇంట్లో స్టబ్బర్న్‌నెస్ మరచిపోలేకపోతున్నాం. ( మరోగుణం, అందరి యిళ్ళను, యింటివారిని మెచ్చుకుని, ఇంట్లో వాళ్లను మాత్రం ఏ మాత్రం మెచ్చుకోకపోవడం) పిల్లలకు ఎంతో ఫ్రీడమ్, డబ్బు యిచ్చినా, కమ్యూనికేషన్స్ మాత్రం లోపించడం, ఇక్కడు నివసిస్తూ ఈ సొసైటీని తిట్టడం – ఈ ట్రేడ్ మార్క్స్ ఏం మారలేదు. పైగా, పై దేశాల్లో వున్న మాకు కుల మత బేధాల్లేవంటూ, కాస్టలతో మాకు సంబంధం లేదంటూ – ఒక్క పెళ్ళివిషయాల్లోనేకాక ( గోత్రం, వూరు, ఆంధ్రలో రెఫరెన్స్‌లు), పాలిటిక్స్‌లోనూ (కులానికో పార్టీ), కల్చరల్ అసోషియేషన్స్‌లో కూడా – ఇంకా కొన్నికులాల వాళ్ళు కట్నాలు, లక్షలడాలర్లలో అడుగుతున్నారని వినికిడి.

మరి చీలికలో! – ఇవి ముఖ్యంగా మన పరిసరాలు, కల్చర్, ఎఫ్లుయన్స్ లను బట్టి మారుతున్నాయి. 10వేల మైళ్ళదూరంలో వున్న తెలుగులకు, సడన్‌గా మన కల్చర్‌మీద, సంస్కృతిమీద అభిమానం చూపడం అతి సహజం, ప్రవాసాంధ్రుల్లో! కానీ ఇందులో ఒక క్లిక్ ఉంది. ఆంధ్రతెలుగుల లెక్కలో మనమంతా హైక్లాస్ (జీతంలో, పదవులలో) కనుక, అంకుల్ సామ్‌కి టాక్స్‌లు ఇవ్వకుండా – తగ్గించాలంటే – వున్న లూప్‌హోల్స్‌ను ఉపయోగించుకుని – పెద్ద పెద్ద మాన్షన్స్ కట్టేయడం, డొనేషన్స్‌ఇచ్చేయడం – టెంపుల్స్‌కి (అలాగే ఇండియాలో స్కూల్స్, హాస్పిటల్స్, కల్చరల్ సంఘాలకి వగైరా) యిచ్చేయడం – కేవలం టాక్స్‌బ్రేక్‌లకేనని కొందరి ఉద్దేశ్యం – ఎందుకంటే ఎందుకంటే ఎప్పుడూ యిండియాలో టెంపుల్స్‌కు వెళ్ళనివాళ్లు (ఇక్కడి టెంపుల్స్‌కు ట్రస్టీలుగా ఉన్న కొందరు ఇండియాకు వెళ్లినప్పుడు వారి ఊరిలో ఉన్న దేవాలయాలకు ఎప్పుడైనా వెళ్లారా????), సాహిత్యం, సంగీతంలో ప్రవేశం ఏమాత్రంలేని వాళ్ళు కళాపోషకులుగా, తెలుగు సంఘాలకార్యకర్తలుగా చెలామణి అవుతున్నారు. ఇదంతా మనమంచికేనని నా ఉద్దేశ్యం – పదికాలాలపాటు సాగుతే మంచిదే కానీ, తుమ్మితే ఊడే ముక్కు ఎంతకాలం ఉంటుంది అన్నట్లు, సంస్కృతిపైన, కళలపైన, అసలు సిసలైన అభిమానం లేకపోతే ఈ టెంపుల్స్, కళలూ చాలాకాలం ఉండవు. ఈ మధ్య చూస్తున్నదేమిటంటే, ఈ 'టెంపరరీ' కార్యకర్తలు క్వాలిటీ కళాకారులను, సాహితీవేత్తలను ఆహ్వానించకుండా – మినిష్టర్లను, తమ భట్రాజులను మాత్రమే ఆహ్వానిస్తారు. దీని పర్యవసానం, రెండు అమెరికా సంఘాలు, రెండు తెలుగు ప్రపంచమహాసభలు – వ్యక్తిగతమైన స్వాభిమానంతో ఎన్నో ఉపసంఘాలు, సాటిలైట్ సంఘాలు, సంస్కర్తలు మరెన్నో...వాటితోబాటు డొనేషన్స్‌కని ప్రార్థనలు. ఆంధ్రాలో అవుతే వీటిబాధ తక్కువనుకుంటాను, మనలాంటి మధ్యతరగతివాళ్ళకు. ఇది ఫ్రీకంట్రీ అంటే అన్నింటికీని – డబ్బుగణించడం, గుణించడం, భాగించడం, పెళ్ళిళ్ళు, విడాకులు, ఖూనీలు, డ్రగ్స్ వగైరాలకు కూడా. ఇందులో ఒకటే చిక్కు. నీకు ఎదుటివాడిని ఎక్స్‌ప్లాయిట్ చేయడం చేతకాకపోతే, దమ్మిడీకి కూడా మారవు. అందరూ ప్లాస్టిక్ కార్డులమీద బాగా అఫ్లుయంట్‌గా కనిపిస్తారు. ఇటు అప్పులు చేస్తూ – అటు డొనేషన్లు, డిన్నర్‌పార్టీలు, గిఫ్టులు. ఆ మాటంటే మా భీమ్‌రావ్ గుర్తుకొస్తాడు – అతను ఈ మధ్య హైదరాబాద్ వెళ్తే వాళ్ళ పక్కింటి బామ్మ అడిగిందట తనకెంతజీతం అని. అతనికాశ్యర్యమేసి, ఒక్క 5 కోట్లు అనిచెప్పేడుట. అబ్బో. అంతడబ్బే. మరేం ఖర్చు అంటే, రెండుకోట్లు ఇంటి మార్ట్‌గేజి, ఒక కోటి అప్పులు తీర్చడం, ఓ కోటి కారులోనులు, ఖర్చులు, ఇన్స్యూరెన్సులు, ఇంకో కోటి తిండి తిప్పలు, మీకు గిఫ్టులూ అవీ అయినతరువాత ఇండియారావడానికి ఒక కోటి అప్పు చేసుకొనివస్తాం.. నిజానికి మా అమెరికా ప్రభుత్వం ఎన్నో వేల కోట్లు అప్పులు చేసి, ఇండియాకు కొంత అప్పు, డొనేషన్స్ ఇస్తుందని చెప్పాడుట. అప్పుడా బామ్మ, మాపనే బాగుంది – అప్పుల్లేకుండా వున్నదాంట్లోనే గడుపుకుంటాం – మరి ఇండియా వచ్చెయ్యకూడదూ ఈ అప్పుల బాధయినా తగ్గుతుందికదా అన్నదట.!

ఇక స్పెసిఫిక్స్ –

1.అమెరికా తెలుగుల్లో మొదట చాలామందిలో కనిపించేది నిరాడంబరత్వం. డ్రెస్ విషయంలో సింప్లిసిటీ. గంటలకొద్దీ ముస్తాబులవ్వరు ఒక్క ఫంక్షన్స్‌కు తప్ప!. ఏర్‌పోర్ట్‌లో దిగినప్పటునుంచీ అంతా సింపుల్‌గా, ఏ రగడాలేకుండా జరిగిపోతాయి. రెండోది బడాయిలు చెప్పకోవడం, వినడం అరుదు. ఎందుకంటే టైము ప్రెషస్‌కనుక. పైగా క్రెడిట్‌కార్డుల ధర్మమా అని అందరికీ అన్నీ అందుబాటులో వుంటాయి కనుక – వినే వాళ్ళు లేక కూడా! మూడోది – ఇక్కడ అందరూ ఎప్పుడూ ఉరుకులు – పరుగులతోనే కాలక్షేపం చేస్తూంటారు – కారణం, ఎవరి పనులు వాళ్లు చేసుకోవాలికనుకా, ఆంధ్రాలోలా డ్రైవర్లు, నౌకర్లూ, చాకర్లూ వుండరుకనుకా! అంటే భేషజాలు చెప్పకునేందుకు ఛాన్సు తక్కువ ఒక్క ఆంధ్రా వస్తేతప్ప!.

2. అమెరికా తెలుగుల ఇంటిమర్యాదలు కూడా ఆడంబరాలేవీ లేక సింపుల్‌గా ఉంటాయి. అందరూ ఒక కుటుంబంలా కలిసిపోతారు. కానీ ఎవరింటికైనా వెళ్ళాలంటే ముందుగా పిలిచిగానీ వెళ్లరు. మరొకటి– అన్ని వేళలా కాఫీలు టిఫిన్లు యివ్వరు, పెట్టరు. పాట్‌లక్ భోజనాలు కామన్. మిగుళ్లు–తగుళ్లు పంచేసుక పట్టుకపోతారు. ఇక్కడ ఆంధ్రాలోలా కాటరింగ్ అంత సులువుకాదు.

3. అమెరికాలో వీకెండ్స్ ఉత్సాహంగా ఉంటాయి. పార్టీలు, గెట్‌టుగెదర్లూ, కల్చరల్ ఫంక్షన్లూ – మరో విశేషమేమిటంటే స్నేహితులంతా

చుట్టాలకన్నా సన్నిహితులుగా ఉంటారు. ఆంధ్రలో మార్పులు వస్తున్నా – ఇంకా దూరాభారాలు, రవాణా సౌఖర్యాలు సరిగా లేక ఆడామగా తమతమపనులతో – ఈ మధ్యతో టి.వి. పిచ్చితో– బయటకు వెళ్ళడం మానేస్తున్నారు.

4. పండుగలూ – పబ్బాలు – అమెరికాలో అందరూ అన్ని వూళ్ళల్లోనూ బహ్మాండంగా, ఎంతోగొప్పగా – పద్ధతిగా చేసుకుంటున్నారు. పిల్లలందరూ పట్టుపరికిణీలతో, ఆడవాళ్ళందరూ అందమైన ముస్తాబులతో, కొందరు మొగవారు జుబ్బా, పంచెలతో – ఏ పండుగకు తగ్గట్టు ఆ కార్యక్రమం చూడ్డానికి ఎంతో ముచ్చటగా వుండి, నిజంగా ఆంధ్రలో వున్నామా అనిపిస్తుంది. చాలావరకు స్వచ్ఛమైన తెలుగులోనే కార్యక్రమాలుంటాయి. ... మేము ఎంతో ముచ్చటపడి కాకినాడలో సంక్రాంతి పండుగ చూద్దామని వెళ్తే మాకు నిరాశే మిగిలింది. మా ఇంటి చుట్టుప్రక్కల ఉదయమే అభ్యంగనస్నానము చేసి కొత్తబట్టలు కట్టుకున్నది మేమొక్కరమే. గొబ్బిళ్ళు పెట్టకపోయినా గొబ్బిమంటలు మాత్రం చెత్త రోడ్లమధ్య కనిపించాయి. గోవులుకాని, పండుగసంబరాలు కానీ శూన్యం. అసలు చాలాచోట్ల సెలవుకూడా లేదు. టీవీలో సంక్రాంతి సంబరాలు ఓ రెండు గంటలు చూపించారు. అయితే దీపావళి మాత్రం ఆంధ్రాలోనే బావుంటుంది.

5. సాహిత్య సాంస్కృతిక సమావేశాలు – అమెరికాలో ప్రతినెలా జరుగుతూనేఉంటాయి. చాలామంది కళాకారులు తరచు వస్తూంటారు. త్యాగరాజవుత్సవాలు భారీయెత్తున జరుగుతూంటాయి. ఆంధ్రలో పెద్ద పెద్ద ఆర్టిస్టులు వచ్చినా జనం మాత్రం పలుచగా కనిపిస్తారు. అలాకాకుండా యిక్కడ అందరూ వచ్చి హాలు నింపి ఆ రోజును మరువలేకుండా చేస్తారు. మరో విషయం. ప్రతి ఆడపిల్లా భరతనాట్యం లేదా మరో డాన్సో, మ్యూజిక్కో నేర్చుకుంటున్నారు. అలాగే మగపిల్లలు క్రీడల్లో పాల్గొంటున్నారు.

ఈ మధ్య తెలుగు నాటకాలు – నాటిక వగైరాలు, వాటిల్లో పోటీలు – అమెరికాతెలుగులు ఎవరికీ తీసిపోరని చాటిస్తున్నాయి. అలాగే తెలుగుకవులు – నవలాకారులూను – ముఖ్యంగా తెలుగుజ్యోతి, హ్యూస్టన్, చికాగోలనుండి వస్తున్న తెలుగువెలుగూను. కొంతమంది కళాకారులు ఆంధ్రలో కచ్చేరీలు, డ్యాన్సులు చేసి భేష్ అనిపించుకుని వచ్చారు.

6. పిల్లల పెంపుదలలోను, రెండవ జనరేషన్ అమెరికన్ తెలుగుల అభివృద్ధికి ఇక్కడివారి కృషినభినందించవచ్చు. మొదటిసారిగా మన యూత్ వేరే కాన్ఫరెన్సు ఏర్పాటుచేసుకుని ఎంతో అన్యోన్యంగా ప్రవర్తించి, కార్యక్రమాలన్నింటినీ సమయానికి ప్రారంభించి వుయ్ బిలాంగ్ హియర్ అన్న మెసేజిని పంపించారు. మనవాళ్ళ అప్‌బ్రింగింగ్ కానీయండి, చదువుసిస్టమ్ కానీయండి, ఫ్రీగా మాట్లాడ్డం, కలుపుగోరుతనం, ట్రస్టు, ఓపెన్‌నెస్ అన్నీ చూపిస్తే – ఇండియానుండి వచ్చిన స్టూడెంట్లు, ముభావంగా, వాళ్ళలో వాళ్ళే కలసి తిరుగుతూ– మనం పిలిచినా రారు. మరేమో ఈ రిచ్ కజిన్స్ షో ఆఫ్ అని అసుయో లేక ఇదో న్యూ కల్చరో వాళ్ళకు. ఏంచేయ్యాలో తెలియక దూరంగా వుంటారు.

7. పెళ్ళిళ్ళ విషయంలో మాత్రం అమెరికాలో మాకో విధానం– మార్గం ఏర్పడలేదు. కారణం చాలామంది ఆంధ్రలో డాక్టర్లను చేసుకుని రవాణా తీసుకరావడం, ఇక్కడ ఏజి వున్న పిల్లలు లేకపోవడం, అదీగాక తల్లిదండ్రుల ప్రభావంతో పిల్లలు కాదనలేకపోవడం ఇలాంటివి! ఆంధ్రాలో కూడా ఇంకా పిల్లా పిల్లాడి కన్నా కట్నకానుకలబేరం కుదరితేగాని ముందంజ వెయ్యకపోవడం, ఫామిలీ బాక్‌గ్రౌండ్‌కన్నా డబ్బా, డిగ్రీలకు విలువలివ్వడం, ఇంకాపోలేదని వింటూన్నాం.

8. చుట్టాలు–పక్కాలు అమెరికాలో వచ్చిన మొదటినెలా సుఖపడి, నాలుగు వూళ్ళూ చూసి సంతోషిస్తారేమోగాని, ఆ తరువాత చాలు బోరెక్కిపోతారు. కాలక్షేపంలేక, తెలుగు వీడియోలు రోజూ చూడలేక – తల్లితండ్రులవుతే ఎందుకొచ్చిపడ్డాం వీరిమధ్య అనిపించేలా అవుతుంది.

9. రిటైరయిపోయి అమెరికాలో వున్నవాళ్ళు చాలా తక్కువ. ఆంధ్రాలో అవుతే మన డబ్బు బాగానే పనికివస్తుందికాని, ఆరోగ్యం మాత్రం దెబ్బతింటే – చేసేవాళ్ళు, చూసేవాళ్ళు చాలామందేవున్నా – బాగుచేసేవాళ్ళు మాత్రం తక్కువ – కారణం – ముసలితనాన్కి ఇన్‌ఫెక్షన్స్, జబ్బులకు అవినాభావసంబంధం ఉంది.

10. అమెరికా పనిమనిషులు లేక మనపనులు మనమే చేసుకుంటున్నామని బాధపడనక్కరలేదు. ఆంధ్రాలో పనిమనిషులుంటే వాళ్ళ పనులు వాళ్ళేచేసుకుంటున్నారు – తిట్టుకుంటూ మరీ. నిజానికి ఆంధ్రాలో ఆడవాళ్ళ మొదటిబెంగ ఇవాళ ప్రొద్దున పనిమనిషి వస్తుందా రాదా అని, ముందుగా మనకన్నా, పనిమనిషికి కాఫీ యివ్వడం ముఖ్యం. చివరికి పండుగ రోజుల్లో వంటాకాలగురించి పనిమనిషిని అడగడం పరిపాటి అయిపోయింది. ఎందుకంటే ఆమె రాకపోతే అంట్లన్నీ తోముకోవాలి గదా! అలాగే డబ్బుందికదా అని డ్రైవర్లను పెట్టుకుంటే మగాడిబాధ వాడు వేళకు వస్తాడో రాడో అని. చాలామంది డ్రైవర్లు లెఫ్ట్ అంటే రైట్ టర్న్, ఒకచోటికంటే మరోచోటికి తీసుకవెళ్ళి ఇంకా బెదిరిస్తారుకూడా. పనిమనుషులులేని అమెరికా జీవితమే మేలు.

ఇంతవరకూ తెలుగుల గొప్పతనాలు పొగడ్తలు, అప్రీషియేషన్స్ మన జాతికి చేతగాదు కనుక వ్రాయలేదు. మన గొప్పలు మనం చెప్పకోం. చాటుకోం. అందుకే ఇలావున్నాం అనిపిస్తుంటుంది. బ్రహ్మాండమైన మన బంగినపల్లి మామిడిపండును భేనీషా అంటారుట హైదరాబాదులో. కాని మొత్తానికి మనం ప్రపంచాంతర తెలుగులం. అన్నిరంగాల్లోనూ ప్రథమస్థానంలోనే ఉన్నాం. మంచి పేరుకూడా తెచ్చుకున్నాం, పైవాళ్ళ నుంచి. ఇవి నగ్నసత్యాలు.

నాకు కనిపించిన, వినిపించిన సబబుగా అనిపించిన అభిప్రాయాలు ఇందులో వ్రాశాను. మీ అనుభవాలు, అభిప్రాయాలు వేరవ్వచ్చు. అంగీకరించకపోవచ్చు. తప్పయితే క్షమార్హుణ్ణి. నమస్తే! మరోసారి.

Corals, Pearls, Jade, Crystals
Turquoise and Costume Jewelry
AT DISCOUNT PRICES

NEETHA CORALS

IMPORTER

Call: Neeta Acharya
34-36, 70th Street
Jackson Hts. NY 11372

- 4 Blocks from Sam & Raj
- 2 Miles from Hindu Temple via Northern Boulevard
- Open 7 days by appointment
- Mail Orders Welcomed

(718) 779-2947

# DAMA VENKAIAH ASSOCIATES



## TAXES, INSURANCE & PENSION SERVICES (T.I.P.S)

## EXPERTISE ON ESTATE TAXES

**140-14 Laburnum Avenue**
**Flushing, NY 11355**

(718) 762-7173, (718) 961-3654, (908) 463-1220
Fax: (718) 359-7384

Seminars on Estate Taxes, Insurance & Pension
Call for convenient locations

# A half century of low cost

**20-year dividend histories**
**Whole life, Male age 35, Issues 1921-1970**

| Year: | Ranked first: | NML rank: |
|---|---|---|
| 1941 | Metropolitan | 2 |
| 1942 | **Northwestern Mutual** | 1 |
| 1943 | **Northwestern Mutual** | 1 |
| 1944 | **Northwestern Mutual** | 1 |
| 1945 | **Northwestern Mutual** | 1 |
| 1946 | Mutual Life Assurance, Canada | 2 |
| 1947 | **Northwestern Mutual** | 1 |
| 1948 | Teachers Insurance & Annuity | 2 |
| 1949 | Mutual Life Assurance, Canada | 2 |
| 1950 | Mutual Life Assurance, Canada | 2 |
| 1951 | Mutual Life Assurance, Canada | 2 |
| 1952 | Mutual Life Assurance, Canada | 2 |
| 1953 | Mutual Life Assurance, Canada | 3 |
| 1954 | Great West, Canada (non-par) | 3 |
| 1955 | Manufacturers (non-par) | 4 |
| 1956 | Metropolitan | 2 |
| 1957 | Metropolitan | 2 |
| 1958 | **Northwestern Mutual** | 1 |
| 1959 | Metropolitan | 3 |
| 1960 | Metropolitan | 2 |
| 1961 | Metropolitan | 2 |
| 1962 | **Northwestern Mutual** | 1 |
| 1963 | **Northwestern Mutual** | 1 |
| 1964 | New York Life | 2 |
| 1965 | Mutual of New York | 7 |
| 1966 | Mutual of New York | 7 |
| 1967 | John Hancock | 3 |
| 1968 | John Hancock | 2 |
| 1969 | John Hancock | 2 |
| 1970 | **Northwestern Mutual** | 1 |
| 1971 | **Northwestern Mutual** | 1 |
| 1972 | **Northwestern Mutual** | 1 |
| 1973 | **Northwestern Mutual** | 1 |
| 1974 | **Northwestern Mutual** | 1 |
| 1975 | **Northwestern Mutual** | 1 |
| 1976 | **Northwestern Mutual** | 1 |
| 1977 | **Northwestern Mutual** | 1 |
| 1978 | **Northwestern Mutual** | 1 |
| 1979 | **Northwestern Mutual** | 1 |
| 1980 | **Northwestern Mutual** | 1 |
| 1981 | **Northwestern Mutual** | 1 |
| 1982 | **Northwestern Mutual** | 1 |
| 1983 | **Northwestern Mutual** | 1 |
| 1984 | **Northwestern Mutual** | 1 |
| 1985 | **Northwestern Mutual** | 1 |
| 1986 | **Northwestern Mutual** | 1 |
| 1987 | **Northwestern Mutual** | 1 |
| 1988 | **Northwestern Mutual** | 1 |
| 1989 | State Farm | 2 |
| 1990 | **Northwestern Mutual** | 1 |

**Source: Best's Review, Best's Flitcraft Compend**

With Best's first study using historical 20-year interest-adjusted cost indexes in 1973, Northwestern began an unprecedented 16 consecutive first-place rankings.

But what happened before Best's 20-year actual histories using interest-adjusted cost indexes?

Northwestern Mutual's Actuarial Department, compiled an independent study of policies issued as far back as 1921 — 50 years of 20-year dividend histories. Included were companies ranked among the current top 25 in assets, among them several companies issuing nonparticipating policies. Their research shows 28 first-place rankings by Northwestern in the last 50 years.

Companies ranking first with the lowest 20-year interest-adjusted surrender cost index since 1941 are:

| Company | 1st-place rankings |
|---|---|
| Northwestern Mutual | 28 |
| Metropolitan | 6 |
| Mutual Life Assurance, Canada | 6 |
| John Hancock | 3 |
| Mutual of New York | 2 |
| Great West Life, Canada | 1 |
| New York Life | 1 |
| Teacher's Insurance & Annuity | 1 |
| Manufacturers | 1 |
| State Farm | 1 |

**Northwestern Mutual Life®**

The Quiet Company® Where actions speak louder than words.

# సుబ్బారావు – శోభనముహూర్తే...

– బేతనపల్లి బోస్, Fairlawn, NJ

సుబ్బారావుకి ఆ రోజు వుదయంనుండి కాళ్ళు నేలమీద నిలబడటంలేదు. ఎంతో ఆనందంగా ఉంది. ఉద్వేగంతో ఊగిపోతున్నాడు. ఊహల్లో తేలిపోతున్నాడు.

లేస్తూనే హుషారుగా గెంతేసాడు సుబ్బారావు. బెడ్‌షీట్స్, పిల్లో కేసెస్ మార్చాడు. బెడ్ చాలా నీట్‌గా సర్దాడు. కాస్తదూరంగా వెళ్లి ఓవరాల్‌గా చెక్ చేశాడు. సంతృప్తిగా చూశాడు. చకచకా కాలకృత్యాలు కావించాడు. స్టైన్స్‌లేకుండా సింక్, బాత్‌టబ్ శుభ్రం చేశాడు. నిన్న సాయంత్రమే యిల్లు వాక్యూమ్ చేశాడు. వుంటున్న ఒక బెడ్‌రూమ్ అపార్టెమెంటును కలియజూసి టచ్‌అప్స్‌యిచ్చాడు, యిల్లు నీట్, ఒళ్లు నీట్, బెడ్ నీట్. బ్రేక్‌ఫాస్ట్ చేస్తూ ముసిముసిగా నవ్వుకుంటూనే వున్నాడు. రేపటి బ్రేక్‌ఫాస్ట్ ఏమిటయివుంటుందో? ఈరోజుకి రేపటికి ఎంత తేడా! ఎలాగో బ్రేక్‌ఫాస్ట్ అయిందనిపించి డిషెస్ చేసి కిచెన్ క్లీన్‌గా సర్దాడు. యింటిపని అయినా వంటపని అయినా పి.హెచ్.డి. లెవల్లో ఆలోచన చేస్తాడు. పద్ధతి ప్రకారం చేస్తాడు. సుబ్బారావుకి నీట్‌గా స్ట్రైట్‌గా వుండటం అంటే ఎంతో యిష్టం.

చక్కగా డ్రెస్ చేసుకొని స్మార్ట్‌గా తయారయ్యాడు. ఒకటికి రెండుసార్లు అద్దంలో చూసుకున్నాడు. యింటికి తాళంపెట్టి కార్ స్టార్ట్ చేశాడు.

పనికి వెళ్ళాడేగాని పనిమీద ధ్యాస కుదరటంలేదు. మనసుకు నిలకడలేదు. సాయంత్రంకోసం ఎదురుచూస్తున్నాడు. ఎప్పటికప్పుడు టైమ్ చూసుకుంటూనేవున్నాడు. ఎలా అయితేనేం మధ్యాహ్నం ఒంటిగంట అయింది. ఫోన్ తీసుకొని ఏర్ యిండియాకి కాల్ చేశాడు. అరైవల్ మెసేజి విన్నతరువాత హుషారుగా సన్నగా ఈలవేశాడు. ముందుగా పర్మిషన్ తీసుకున్నట్లు రెండుగంటలవరకూ పనిలో గడిపి, కోవర్కర్స్‌కి గుడ్‌వీకెండ్ చెప్పి గరాజ్‌వైపు నడిచాడు.

ఏర్‌యిండియా ఫ్లైట్ అనుకున్న టైముకి రావటంలో ప్రత్యేకత లేదు. అలారావటం యించుమించుగా రోజూ జరుగుతున్నదే. కానీ ఈ రోజు ఫ్లైట్‌లో సావిత్రి వస్తుంది. అదే ప్రత్యేకత. సావిత్రి, సుబ్బారావులు భార్యాభర్తలు. పెళ్ళై రెండున్నర సంవత్సరాలు. వీసా రావటంతో సావిత్రి మొదిటిసారిగా యు.ఎస్.ఏ రావటమేకాదు, పర్మనెంటుగా సుబ్బారావు జీవితంలోకి రాబోతోంది. రాబోయే శ్రీమతికి స్వాగతం పలుకుదామని జేఎఫ్‌కేకి పరుగుపరుగన (అంటే కారు కాస్త స్పీడుగా తోలాడు) వచ్చాడు. ట్రాఫిక్ జామ్‌లో చిక్కుకుని ఏడ్చేబదులు, కాస్త తొందరగానే బయలుదేరటం వల్ల అరైవల్ టైమ్‌కి ముందుగానే ఏర్‌పోర్ట్ చేరటంతో ఎంతో హాయి ఫీల్ అయ్యాడు. సుబ్బారావులో ఆనందం, ఆత్రం చోటుచేసుకున్నాయి.

చకచకా నడుచుకుంటూ టీవి డిస్ప్లే స్క్రీన్ దగ్గరకు వెళ్ళాడు. అరైవల్ మెసేజ్ చదివాడు. ఆన్ టైమ్. హాయిగా గాలి పీల్చుకుంటూ చుట్టూ బిగించిన అద్దాలలోనుండి అరైవల్ గేట్స్ వైపు దృష్టిసారించి, వ్యూ బాగున్న ప్లేస్ సెలక్ట్ చేసుకొని, స్టాండింగ్ పొజిషన్‌లో సెటిల్ అయిపోయాడు. ఐదు నిముషాలు గడిచాయి. ఆయాసంవల్ల పెరిగిన హార్ట్‌బీట్ నార్మల్‌కి వచ్చింది. చుట్టూ కలియజూసాడు. హాల్ ఎంత పెద్దదైనా జనసందోహంవల్ల ఇరుగ్గావున్నట్లు వుంది. కాంతివంతమైన లైట్లు, రకరకాల మనుష్యులు, వాళ్ళు ధరించిన డ్రెసెస్‌వల్ల హాల్ కలర్‌ఫుల్‌గా ఉంది. సరిగ్గా చూచుకొని నడవకపోతే అస్తవ్యస్తంగా వున్న సూట్‌కేస్లను తన్నుకొని పడటం ఖాయం. ఎటు చూసినా ఆనందం వెల్లివిరిసినట్లుంది అక్కడ. వచ్చే ప్యాసింజర్స్‌కు దూరంనుండే చీర్‌లీడర్ టైపులో గాలిలోకి చేతులు వూపుతూ కొందరు వెల్‌కమ్ చెప్పటం, దగ్గరకు వచ్చినతరువాత కాగలించుకోవటం, ఫాలోడ్ బై ముద్దులు. భలే. కొందరు పువ్వులు పట్టుకొని వెల్‌కమ్ చెబుతూంటే, కొందరు ప్రయాణీకుల పేర్లు వ్రాసిన కార్డ్‌బోర్డ్స్‌ను గాలిలో పైకెత్తిపట్టుకు ఆహ్వానం చెబుతున్నారు. అలా దృష్టిసారిస్తే మరికొందరు దీర్ఘచర్చల్లో మునిగిపోయి మాట్లాడుకుంటూంటే, మరి కొందరు వైటింగ్ చేర్స్‌లో కూర్చుని ఎవరికోసమో ఎదురుచూస్తూ బయట ట్రాఫిక్‌ని వాచ్ చేస్తున్నారు. నిమిషం గాప్‌లేకుండా ఇన్ అండ్ ఔట్ ఆటోమాటిక్ డోర్స్ ఓపెన్ అవ్వటం, క్లోజ్ అవ్వటం జరుగుతోంది. కొంతమంది లోనికి వస్తే, కొంతమంది బయటకు వెళ్తున్నారు. అందరి ముఖాల్లో ఆనందం కొట్టొచ్చినట్టు కనబడుతోంది. ఇదంతా చూస్తున్న సుబ్బారావుకి జేఎఫ్‌కే ఇంటర్నేషనల్ బిల్డింగ్‌మీద జేఎఫ్‌కే హాపీ పోర్ట్ అని పేరు మార్చుతే బావుణ్ణు అనుకున్నాడు.

అంతలోనే ఏర్‌యిండియా ఫ్లైట్‌రావడం, జనం బయటకు రావటంతో ఆనందంతో కూడిన కలకలం స్టార్ట్ అయింది. ఇంతకుముందే ఏర్‌పోర్ట్‌లో విచారంలేదని అనుకున్న సుబ్బారావుకి యిపుడు కాస్త ఆచారంకూడా కనిపిస్తోంది అక్కడక్కడ. ముఖ్యంగా నార్త్‌యిండియన్ పెద్దవయస్సు వాళ్ళు బయటకు వచ్చినపుడు వాళ్ళ కాళ్ళకు నమస్కరించి రిసీవ్ చేసుకుంటున్నవాళ్ళను సుబ్బారావు ముచ్చటగా చూస్తున్నాడు. ఆచార వ్యవహారాలు ఎలావున్నా (వాటిగురించి సుబ్బారావుకి అంతగా తెలీదు) పెద్దలపట్ల గౌరవం నచ్చింది.

ఏ నిముషంలోనైనా సావిత్రి బయటకు రావచ్చు. గేట్స్‌వైపు చూస్తూనే ఉన్నాడు. చేతిలో వున్న జాకెట్‌ని సున్నితంగా తడిమాడు. ప్రేమతో చూశాడు. సావిత్రికి బహుశా ఈ వాతావరణం కాస్త చలిగా అనిపించవచ్చు. విజయవాడ వేడితో పోలిస్తే న్యూయార్క్ 70 డిగ్రీలవేడి తప్పక చలిగానే ఉంటుంది. లాస్ట్‌వీకెండ్ మేసీస్ డిపార్ట్‌మెంట్ స్టోర్‌కివెళ్లి గంట టైము స్పెండ్‌చేసి ప్రత్యేకంగా సావిత్రికోసం తను ఈ జాకెట్‌కొన్నాడు. సావిత్రిని జాకెట్‌లో అందంగా ఊహించి మరీకొన్నాడు.

ఇంతలో ఎగ్జిట్ తలుపులు తీసుకొని వస్తున్న ప్రయాణీకుల తలల మధ్యనుండి మెరుపుతీగలా, మోహినిలా, ఆకాశనక్షత్రంలా, క్షణకాలం దేదీప్యమానంగా వెలిగి మాయమైన ఫైర్‌క్రాకర్‌లా తన ప్రాణమైన సావిత్రిలా – సావిత్రిలా ఏంటి – సావిత్రే ముమ్మూర్తులా సావిత్రే కనిపించింది. అందమైన బాపూబొమ్మలా, అజంతాసుందరిలా దిక్కులు చూచుకుంటూ (సుబ్బారావుకోసం) మందగమనంతో ముందుకి, మున్ముందికి, సుబ్బారావు సన్నిధిలోకి వచ్చేసింది. ఎన్నోగంటలు లైనులో నిలబడి చేసుకున్న దైవదర్శనం ఒక మెమొరీ అయితే, సుబ్బారావుకి సావిత్రి సన్నిధి రియల్ అండ్ ఫారెవర్. సావిత్రిని గుర్తించిన సుబ్బారావు చెయ్యిపైకెత్తి సిగ్నల్ యిస్తున్నాడు. అప్పుడు సావిత్రి గుర్తించింది. కళ్ళు కళ్ళు కలుసుకున్నాయి. ఆత్మీయంగా పలుకరించుకున్నాయి. ఉత్సాహంతో దాదాపు పరుగెత్తుతున్నట్లే ఆమెకు ఎదురువెళ్ళి 'సావిత్రీ' అంటూ చేతులు పట్టుకొని, సున్నితంగా నుదిటమీద ముద్దుపెట్టుకుంటూ, కట్ చేసినట్లు ప్రక్కనేవున్న పెద్దావిడ వాళ్ళనే గమనిస్తున్నట్టు అనిపించి, టక్‌మని అక్కడితో ఆగిపోయాడు.

ఎవరన్నట్లు సావిత్రివైపు కొంచెం ఆశాభంగంగా మోముపెట్టి చూశాడు. సావిత్రి మెల్లగా 'ఈవిడ తాయారమ్మగారు మనవూరే' అంటూ పరిచయంచేసింది. సుబ్బారావు ఆవిడకు నమస్కరించి కుశలప్రశ్నలు వేశాడు. ప్లేనులో పరిచయమయ్యారట. వాళ్ళుకూడా న్యూజెర్సీలోనే వుంటారట. ఏకారణంవల్లో తాయారమ్మగారి హజ్బెండు రావడం కాస్త ఆలస్యం అయింది. సుబ్బారావు సోషల్ సర్వీస్‌చేసే మూడ్‌లో లేడు. సావిత్రితో ప్రతిక్షణం ఒంటరిగా గడపాలని తను ఎంతోకాలంగా ఎదురు చూస్తే ఎందుకిలా అయ్యింది? మనసులోకి నీరసంలాంటిది వచ్చేసింది. తాయారమ్మగారి నుండి ఫోన్‌నెంబరు తీసుకొని వాళ్ళ యింటికి కాల్ చేశాడు. ఎవ్వరీ బ్లాక్ క్లౌడ్ హేస్ ఓ సిల్వర్‌లైనింగ్. దేర్ యీజ్ లైట్ అట్ ది ఎండ్ ఆఫ్ ది టన్నెల్ అన్నట్లు, అంతలోనే బొజ్జ వూపుకుంటూ మిస్టర్ తాయారమ్మాగారు ప్రత్యక్షం అయ్యారు, కార్ ట్రబుల్ యిచ్చింది అంటూ. మీరు యింటిదగ్గరనుండి బయలుదేరినట్లు తెలుసుకున్నానులెండి అంటూ వాళ్ళకు వీడ్కోలుచెప్పి సుబ్బారావు రిలీఫ్‌గా గాలి పీల్చుకున్నాడు. పోయిన ఉత్సాహం క్షణాల్లో రివైవ్ చేసుకున్నాడు. ప్రక్కనున్న సావిత్రిని చూశాడు. అప్పుడు జ్ఞాపకం వచ్చింది తను కొన్న జాకెట్‌గురించి. గబగబా బ్యాగ్‌లోనుండి తీసి భుజాలమీదుగా వేసి జెంటిల్‌గా భుజాలు నొక్కి మురిపెంగా చూశాడు. నీకు చలిగా వుంటుందేమోనని అని అన్నాడు. భుజాలు చుట్టూ చేయివేసి పొదవిపట్టుక నడిపించాలన్న కోర్కెను బలవంతంగా అణచుకున్నాడు. పబ్లిక్‌లో ముద్దులు పెట్టుకోవడం, కౌగలించుకోవడాల గురించి సుబ్బారావుకి, ఫ్రెండ్ వెంకట్‌కి వాదన జరుగుతూనే వుంటుంది. వెంకట్ ఫ్రీడమ్ ఆఫ్ ఎక్స్ప్రెషన్‌లేరా అది అంటాడు. తను అందుకు ఒప్పుకోడు. మనకంటూ ఆచారవ్యవహారాలు లేవా? జంతువులకు కంట్రోల్ లేదంటే అది వేరు. మనుష్యులకు కంట్రోలులేకపోవడం సుబ్బారావుకి నచ్చదు.

సావిత్రి విప్పారిన నేత్రాలతో ఏర్‌పోర్ట్‌ని, మనుష్యులను పరిసరాలను గమనిస్తూ బాగేజ్ కార్ట్‌ని తోసుకుని వెళ్తున్న సుబ్బారావుతో మెల్లగా నడుస్తూ కారుచేరుకున్నారు. కారు ఎక్స్ప్రెస్‌వే మీదకు చేరుకుంది. 30మైళ్ళు కలిసిప్రయాణం చేస్తే మనయిల్లు వస్తుంది అని చెప్పాడు.ఒంటరిగా భార్యతో కలసి ప్రయాణంచేయడం సుబ్బారావుకి థ్రిల్‌గా ఉంది. ఎక్సైటింగ్‌గా ఉంది. కుశలప్రశ్నల తరువాత హైవే గురించి, డ్రైవింగ్ ఎంత ఈజీగా చేయవచ్చో, డైరెక్షన్ బోర్డ్సును గురించి చెబుతూ ఆగిపోయి, సావిత్రీ, దిక్కులేనివాడికి దేవుడేదిక్కు అని విన్నావుకాని, దిక్సూచే దిక్కు అని విన్నావా అని అడిగాడు. సావిత్రి తెల్లబోయి తెలియదన్నట్లు బుర్రవూపింది. మరి తూర్పుకి తిరిగి దణ్ణంపెట్టండి అని ఎప్పుడు ఉపయోగిస్తారో తెలుసా అన్నాడు. చెప్పండి అన్నట్లు సావిత్రి అతణ్ణే చూసింది. అందుకు సుబ్బారావు మనం డ్రైవ్ చేస్తున్నప్పుడు దారి తప్పిపోయాం అనుకో అన్నాడు. సావిత్రి కంగారుగా చూసింది. భయంలేదులే, అనుకో అన్నాను. ఇంకా తప్పిపోలేదులే అన్నాడు. ఒకవేళ తప్పిపోతే కార్ ప్రక్కకు తీసి తూర్పుకు తిరిగి దణ్ణం పెట్టాలి. సూర్యుడు తూర్పున వుదయిస్తాడని చదువుకున్నాం గదా. థాంక్ గాడ్ ఆవిధంగా చేసే దిక్కులు తెలుసుకుంటాం. నీ ప్రక్కనున్న మ్యాప్‌లో చూస్తే ఎన్ ఫర్ నార్త్ అన్న బాణంగుర్తు కనిపిస్తుంది. దానికి పర్పెండుకులర్‌గా ఈస్ట్‌వెస్ట్‌లుగా గుర్తించగలం. నార్త్ అనే ఈ బాణమే దిక్కుతోచని ఈ డ్రైవరుకు దిక్సూచి. చేతిలో డబ్బు, దిక్కులమీద నాలడ్జ్‌వుంటే మనం ఈ కార్‌లోనే ఎన్నో ప్రయాణాలు చేయవచ్చు అన్నాడు. ముందుముందు చేయబోయే ట్రిప్స్ వూహించుకుంటూ. సావిత్రి విప్పారిననేత్రాలతో సుబ్బారావుని అలాగే చూస్తోంది. అప్పుడు గమనించాడు సుబ్బారావు సావిత్రి కాస్త నలతగా ఉన్నట్లు. ప్రయాణపుబడలిక, చేంజ్ ఇన్ క్లైమేట్ అండ్ టైమింగ్స్, ఇన్ ఏ వే, యింకా ఒకరికొకరు స్ట్రేంజర్స్ అన్న ఫీలింగ్స్‌తోనో, భయంవల్లనో, బెరుకువల్లనో సావిత్రి అలా వుందని అనుకొని మాటలు తగ్గించి డ్రైవింగ్‌లో పడ్డాడు.

కొండలుదాటి, కోనలుదాటి హైవేస్ దాటి బ్రిడ్జి దాడి ఆఖరి మజిలీగా కార్ అపార్ట్‌మెంట్ ముందువున్న పార్కింగ్ స్పాట్‌లో ఆగింది. పార్క్‌చేసి హోమ్‌స్వీట్‌హోమ్ అంటూ డోర్ తీసిపట్టుకొని తన జీవితంలోకి రమ్మన్నట్లు ఆహ్వానం పలికాడు. మెల్లగా సూట్‌కేస్‌ని మేనేజ్ చేసి అపార్ట్‌మెంట్‌లోకి ప్రవేశించాడు. సావిత్రి గుమ్మందగ్గరే ఆగిపోయింది. కోరుకున్న ఏకాంతం చేరుకున్న కాంత. అప్పటివరకూ ఎంతో కంట్రోల్‌చేసుకున్న భావాలు సుబ్బారావులో కార్యరూపం ధరించాయి. నెమ్మదిగా సావిత్రిని చేరాడు. సావిత్రీ అంటూ చేతులు ముందుకు చాపాడు. ఒక్కసారి కౌగిలిలోకి వచ్చి సర్రున జారి అతని పాదాలను తాకింది. తనలాగే సావిత్రికూడా సెంటిమెంట అనుకొని వెంటనే లేవనెత్తి గుండెలకు హత్తుకున్నాడు. రెండు చెంపలమీద ముద్దులుపెట్టి పొదవిపట్టుకున్నాడు. సావిత్రి ఒళ్లు ఝల్లుమందో ఏమో, కళ్లు అరమోడ్పులయ్యాయి. అలా పట్టుకునే మెల్లగా నడిపించుకుంటూ అపార్టుమెంట్ చూపించేదానికి తీసుకొనివెళ్ళాడు. ఇది కోట్ క్లాసెట్, నీ జాకెట్ తీసి అందులో తగిలించుకోమన్నాడు. ఆ మాటలకు సావిత్రి బుగ్గలు ఎరుపెక్కి క్రిదకు చూస్తూ నిలబడిపోయింది. మరుక్షణంలో సుబ్బారావుకి తలిసింది. తను ఏం అన్నాడు, సావిత్రికి ఎలా అర్థం అయ్యింది అన్న విషయం. అర్థం తెలిసిన సావిత్రి కూడా హాయిగా నవ్వేసింది. లివింగ్‌రూమ్, బెడ్‌రూమ్, కిచెన్ చూపించి బాత్‌రూమ్ దగ్గర వదిలిపెట్టాడు, రిఫ్రెష్‌కమ్మంటూ. అంతాచూసిన సావిత్రి సుబ్బారావుగురించి నీట్‌మాన్ అనుకుంది.

అప్పటికి సాయంత్రం అయి చిరుచీకట్లు కమ్ముకుంటున్నాయి. పక్షులు గూళ్ళకు చేరినట్లు సుబ్బారావుకూడా గూడుచేరాడు. జంటగా ఉన్నాడు. వివాహం అయిన తర్వాత సావిత్రితో గడిపిన కొద్దిరోజుల మధురస్మృతులు మైండులో ఫ్లాష్‌బ్యాక్‌లోనుండి ప్రెజెంట్‌కు వస్తున్నాయి. ఇంతకాలం ఈ ఎడబాటు ఎలా సహించగలిగాం అనిపిస్తుంది యిప్పుడు.

ఆలోచన చేస్తూనే తనకు వచ్చినట్లు చేసిన రెండుకూరలూ ఫ్రిజ్ నుండి బయటపెట్టాడు. పెరుగు టేబిలుమీద వుంచాడు. రైస్‌కుక్కర్ ఆన్ చేసి, టేప్‌రికార్డరులో ప్రత్యేకంగా చేసుకొన్న పాటలు పెట్టాడు. మధురమైన సంగీతం మంద్రస్థాయిలో మత్తు కలిగిస్తుంది. అప్పుడే సావిత్రి స్నానం ముగించుకొని జలకన్యలా, కడిగినముత్యంలా బయటకు వచ్చింది. విచ్చుకొన్న మల్లెమొగ్గలా, లేతగులాబీలావున్న సావిత్రినే చూస్తూ సుబ్బారావు తనను తానే మరచిపోయాడు. చిన్నగా నవ్వుతూ వచ్చి సుబ్బారావు ప్రక్కన కూర్చుంది. గాలిలోనుండి తేలుతూ వచ్చిన సుగంధం సుబ్బారావుని మత్తులోముంచి మరోలోకానికి రమ్మన్నట్లుగా వుంది. ఆలా చూస్తూనే బుగ్గమీద చిటికవేసి పాటలు వింటూ వుండు అంటూ తను బాత్‌రూమ్‌లోకి వెళ్ళాడు. హుషారుగా ఈలవేసుకుంటూ పాటపాడుకుంటూ స్నానం ముగించాడు. సుబ్బారావు బయటకువచ్చే టైముకి రైస్ డన్ అన్న బెల్ వినిపించింది.

ఈ పూటకు నీకు రెస్ట్ అంటూ అంతకుముందే బయటకు తీసిన కూరలు వేడిచేయటం మొదలెట్టాడు. మధ్యమధ్యలో కలుపుతూ టేబిల్ సెట్ చేస్తున్నాడు. డిన్నర్ ఫర్ టూ అంటూ టేబిల్‌మాట్స్ అపోజిట్‌గా పెట్టాడు. వాటిమీద ప్లేట్లు, ప్లేట్లకు కుడియెడమలలో కాండిల్స్‌పెట్టాడు. ఎడమచేతికి అందేవిధంగా మంచినీళ్లుపెట్టాడు. స్పూన్స్, ఫోర్క్స్, రైట్‌హేండ్‌సైడ్ వచ్చినట్లుగా పెట్టాడు. ప్లేటు మధ్యగా ఒక స్కూపు రైసువేసి, వేడిచేసిన రెండుకూరలు రైసుకు

పైన ఒకస్కూ్కాపు, క్రింద ఒక స్కూ్కాపు వేసి అందమైన షేపుతీసుక వచ్చాడు. క్యాండిల్స్ వెలిగించాడు. లైట్స్ ఆఫ్‌చేసి సావిత్రి దగ్గరకు వెళ్ళాడు. అంతవరకూ ముచ్చటగా సుబ్బారావునే గమనిస్తున్న సావిత్రి సుబ్బారావును చూస్తూ మురిపెంగా నవ్వింది. సుబ్బారావు చిత్తు అయిపోయాడు. 'బంగారుబొమ్మ రావేమే' అంటూ రాగం అందుకుని చెయ్యిపట్టుకుని టేబిల్ దగ్గరకు తీసుకొనివెళ్లి చేర్ జరిపి, పాట ఆపకుండా కళ్ళతోనే కూర్చోమని చెప్పాడు. తనుకూడా కూర్చుంటూ, 'సావిత్రీ, ఎంజాయ్ యువర్. డిన్నర్, యూ మే స్టార్ట్‌నౌ అన్నాడు. నేను ఫోర్క్‌తో తింటాను. నీకు చేతితో తినాలనిపిస్తే నాకు అభ్యంతరంలేదు అంటూ, తను స్టార్ట్‌చేశాడు. ఎవరైనా అన్నదాత సుఖీభవ అని భగవంతుడికి థ్యాంక్స్ చెబుతారు. నేను మాత్రం మాలతీచందూర్ సుఖీభవ అంటాను. నా వంటలగురువు ఆవిడే అన్నాడు.

సుబ్బారావులో సింప్లిసిటీ, స్ట్రైటెఫార్వర్డ్‌నెస్, చిలిపితనం సావిత్రిలో సహజంగా వుండే సిగ్గూ, సంకోచం తొలగించాయనే చెప్పాలి. మొత్తానికి ఆనందంగా ఆ అంకం ముగిసింది. పాటలు వింటూనే చకచకా కిచెన్ క్లీన్‌చేశాడు. ఫ్రూట్ ఆర్ ఐస్‌క్రీమ్ అని అడిగి నా చాయిస్ అదే అంటూ ఐస్‌క్రీమ్ పట్టుకొచ్చాడు. తింటూ యిరుప్రక్కల ఇనలాస్ కబుర్లు విన్నాడు. కామెంట్స్ చేశాడు. సావిత్రిని నవ్వించాడు. కవ్వించాడు.

ఇంతకన్న సుముహూర్తం వేరేముంది అన్నపాట వినిపిస్తోంది క్యాసెట్‌లో. అందమైన నీలంకవరు తీసుకొచ్చి సావిత్రి చేతికిచ్చాడు. 'నా సావిత్రికి' అని వుంది దానిమీద. సావిత్రి చెవిలో మెల్లగా 'నీ ముద్దుల్లో మురిపెం, నీకౌగిలిలో స్వర్గం, నీ కళ్ళల్లో కాంతులు చూశాను. నిన్ను చూడాలని నీ నోటిమాటవినాలని, నీ ఒడిలో ఒరిగిపోవాలని, నీ స్పర్శలో పొందే ప్రేమానుభూతులకోసం ఎంతగానో నిరీక్షించాను. ఆ మంచి రోజు ఈ రోజు అయ్యింది' అంటూ క్రిందకుజారి సావిత్రి ఒళ్లో తలపెట్టుకొని రెండుచేతులతో తమకంతో ఆమెను చుట్టేశాడు. సావిత్రి మెల్లగా కవర్ ఓపెన్ చేసి నీలంరంగు కాగితం మీది గేయం చదివింది.

మరల్చుకోలేను నీ చూపులు
ఎందుకో నీమీదే తీపులు
తీయగ సాగెను తలపులు
సాగనీ మన వలపులు!

చదవడం పూర్తిచేసిన సావిత్రికి వేడిగా నిట్టూర్పు వచ్చింది. చుట్టుకొనివున్న సుబ్బారావును తల్లి తనబిడ్డను చూచినట్లుగా చూసింది. స్త్రీ సహజమైన ప్రేమ, వాత్సల్యం పొంగిపొర్లాయి. ఒడిలో వున్న సుబ్బారావుని గుండెలవరకూ లాక్కొని గాఢంగా హత్తుకుంది. పాపలా ఒదిగిపోయాడు హాయిగా. పారవశ్యంలో కొద్దిక్షణాలు మౌనంగా గడచిపోయాయి. ముందుగా సావిత్రి తేరుకొని, సుబ్బారావు చెవిదగ్గర మెల్లగా 'మనకు ఇంకా ముహూర్తం కుదరలేదు. అబ్బాయిగారు ఇంకా మూడు రోజులు ఆగాలి ' అంది లాలనగా. ఆ మాటలకు బుసలుకొట్టుకు, ఖస్సుమని వస్తున్న వుద్రేకం తుస్సుమంది సుబ్బారావులో. ఆలోచనలో పడ్డాడు. పాపం, అందుకే కాస్త నలతగా కనిపించింది. అప్పుడు సరిగ్గా అర్థంచేసుకోలేకపోయాను అనుకున్నాడు. వాట్ ఏ స్లిప్ బిట్వీన్ ది కప్ అండ్ లిప్ అన అనుకోకుండా వుండలేకపోయాడు. సుబ్బారావు చేతులు సావిత్రినే చుట్టుకొనివున్నాయి. చేతిస్పర్శలో వున్న తేడా మాత్రం సావిత్రి శరీరం గ్రహించింది.

.... శుభం ....


తెలుగు వారికి ప్రత్యేకంగా
తెలుగులోనే సంప్రదింపులు

# TASNEEM, M.D.,

PEDIATRICS

Infants, Children and Adolescents

**Office Hours By Appointment**

**136-30 Sanford Avenue, Suite B**
**Flushing, NY 11355**

**(718) 358-3100**



# Excel Photography

***Memorable Portraits (Studio/Home)***
Personal, Family, Children

***Professional Studio with***
Changing room, Make up/ hair stylist

***Photographic coverage of***
Dance Arangetrams, Cultural Programs

***Please call***
Samuel Christudas (201) 368-8400

# నేనెరిగిన శ్రీ మునిమాణిక్యం నరసింహారావు

– రాపర్ల జనార్ధనరావు, Woodbridge, VA

మచిలీ పట్నంలో హిందూ హైస్కూలు చాలా ప్రసిద్ధమైంది. అందులో హిస్టరీ మాష్టారు, మా గురువుగారు, మునిమాణిక్యం. ప్రసిద్ధ హాస్యరచయిత. తన భార్య 'కాంతం' అనే ఒక పాత్ర సృష్టించి ఎంతో మధుర హాస్యం ఆంధ్ర లోకానికి పంచి ఇచ్చి చరితార్థులైనారు. 'కాంతం కైఫీయత్', 'నేనూ నా కాంతం', 'శరద్రాత్రులు', 'స్కూలు మాష్టారు' మొదలైన అనేకానేక పుస్తకాలు 'మధుర గృహ హాస్యం' అనే ఒక విశిష్ట కళా శిల్పం (Domestic humour - a genre) ద్వారా ఆంధ్ర ప్రజానీకానికి ఆనందాన్ని అందచేశారు. ఆయన పుస్తకాలన్నీ అతి స్వల్ప కాలంలో గాలిలో ఎగిరి పోతున్నట్లుగా అందరూ చదివేయగలరు. సరళ మధురశైలి. షుమారుగా మార్క్ ట్వైన్ కు దగ్గరగా ఉంటారు మునిమాణిక్యం.

నల్లని రూపం. బిరుసు మీసాలు, గిరజాల జుట్టు, చిన్నక్రాపు. ఆరో జుల్లోనే బంగారు ఫ్రేము కళ్ళజోడు, విశాల వదనం. నలుపులో కూడా అందాన్ని చూడగలిగినవారు చూడవచ్చు. గుర్రం జాషువాకూడా ఇదే రీతి నలుపులో నిండుతనంగా ఉండేవారు. ఖద్దరు వస్త్రధారణ. బందరు కృష్ణాపత్రిక ఆవరణలో పత్రికాధిపతి శ్రీ ముట్నూరి కృష్ణారావుగారు జరిపే (కృష్ణదేవరాయల) దర్బారులో ఒక దర్బారీయుడు. కాటూరి వెంకటేశ్వరరావుగారు, రావూరివారు, తదితర ప్రశిద్ధులు పాల్గొని వారి వారి ప్రతిభలను దర్బారులో ఒక వెల్లడించేవారు. కృష్ణా పత్రికలో 'వడగళ్ళు' అనే శీర్షికలో దర్బారీయులు (మెంబర్లు) విశేషాలు ప్రకటించేవారు. మునిమాణిక్యంవారు అందులో ఒకరు. అనర్గళంగా ఉపన్యసించ గలిగి ప్రజలచే సెభాష్ అనిపించుకో గలిగే చెరుకువాడ నరసింహం పంతులుగారు పాల్గొనేవారు. జాతీయ భావాలు వెదజల్లే ఒక శక్తి స్థావరం ఆనాటి కృష్ణాపత్రిక ఆఫీసు.

మునిమాణిక్యంవారి హాస్యంలోని కొన్ని మచ్చు తునకలు చూద్దాము. 'ఏమండీ నేను పంపు నీళ్ళకోసం బయటకు వెళ్తున్నాను. ఆ రాతలు, కోతలు తప్ప అమ్మాయికి లెఖ్ఖలు హోంవర్కు రావటం లేదు, చెప్పరాదూ' అంది కాంతం. సరేలే ఉదాహరణలు చూచి లెఖ్ఖలు చెప్పవచ్చు గదా అనుకుని అమ్మాయిని పిలిచాడుట. తీరా లెఖ్ఖలు చూస్తే ఒక్కటీ ఆన్సరు రావటం లేదుట. పుస్తకం పేరు 'లఘు గణితం'. లఘువు అంటే తేలిక, కాని లెఖ్ఖలు చూస్తే కఠిన గణితం అయిందిట. సరే లెఖ్ఖలు మాష్టారుగారి లక్షణం తనకు రానే వచ్చిందిట, అంటే 'చెప్పటం తక్కువ, కోపం ఎక్కువ, కొట్టటం మరీ ఎక్కువ'. అమ్మాయిని చాచి చెంపకాయ కొట్టి 'బళ్ళో పాఠాలు చెప్తుంటే సరిగా వినకుండా ఇక్కడ నా ప్రాణాలు తీస్తావా' అన్నాడు.ట. ఈ లోగా కాంతం మంచి నీళ్ళ బిందెతో రానే వచ్చింది. తల్లిని చూడగానే (defender) పిల్ల కంఠం పెరిగింది. కాంతం 'అదేమిటండీ, పాఠం చెప్పమంటే కొట్టి చంపుతారేమిటండీ' అంటుంది. (ఇందులో మునిమాణిక్యం 'teaching without tears' అనే విద్యాబోధన సూత్రం స్ఫురింప చేస్తారు).

మునిమాణిక్యం 'లేకపోతే ఏవిటి? చిన్న లెఖ్ఖ – ఒక పంపు తొట్టెలో నీళ్ళు ఇన్ని నిముషాలలో ఖాళీ చేస్తుంది. ఇంకొక పంపు ఇన్ని నిముషాలలో తొట్టెని నింపుతుంది. తొట్టె నింపటానికి ఎంతసేపు పడ్తుంది? ఇదికూడా చెయ్యలేదని కొట్టాను'అన్నారు. కాంతం అందుకుని 'అయ్యో నా ఖర్మ ఈ మాత్రందానికి ఆ పసికందుని కొట్టారిటండీ ఆ ఖాళీ చేసే పంపు కట్టేస్తే ఠపీమని తొట్టె నిండి పోతుంది కదా?' అన్నదిట. మినిమాణిక్యం తెల్లబోయాడుట.

బందరు సముద్రానికి దగ్గరగా నక్కలతోట అనే నిర్జన స్థలం ఉండేది. అక్కడ నక్కలు ఉండేవిట. చౌకగా స్థలాలు బందరు హిందూ కాలేజీ లెక్చరర్లు, హైస్కూలు ఉపాధ్యాయులు కొని గృహ నిర్మాణం చేసె తూర్పు కాబట్టి భాస్కరపురం అని పేరు మార్చి అక్కడ ఉండేవారు. మునిమాణిక్యంగారూ ఒక చిన్న ఇల్లు కట్టారు. ప్రక్కనే వి.బి.ఆర్. కృష్ణ శాస్త్రి అని ఎకనామిక్స్ లెక్చరరు ఉండేవారు. ఆయన అంతా కంఠం ఒళ్ళు బిగదీసి ఇంగ్లీషు తో యనిఖిబి శహయిలో మాట్లాడేవారు. ఒక రోజున ఆయన ఇంట్లో దొంగలు పడితే శాస్త్రిగారు ఇంగ్లీషులో 'Ma Manikyam, robbers, robbers' అని అరిచాడుట. పోనీ 'దొంగలు, దొంగలు' అనకూడదా అని, మునిమాణిక్యం తన తెలుగులో, 'ఏమిటీ ముష్కరులా' అన్నాడుట. ఇంకాస్సేపటికి 'అదికాదు మునిమాణిక్యం, నా చక్కని సూటు, పోనీ దొంగలు తొడుక్కుని పోకూడదూ! Dirty fellows బురదలో పారేసి పోతారా?' అన్నాడుట

ఒక్క విషయం, ఈ సంఘటన నిజంగా జరిగినా జరగ వచ్చు లేదా విద్యార్థులు కూర్చుని ఎంతో సృజనాత్మకంగా, పాత్రోచితంగా కల్పించియైనా ఉండొచ్చు. కాని బందరులో ఉన్నవారందరికీ ఇది హాస్యపు దొంతర్లు అందిచ్చే విషయం మాత్రం నిజం.

ఒకసారి మునిమాణిక్యం హెడ్మాష్టారు పోస్టుకి అప్లికేషన్ పెట్టి ఇంటర్వ్యూకి హాజరయ్యారుట గుంటూరిలో. అక్కడికి చేరగానే మిత్రులు ఈ పోస్టు ఇదివరకే మేనేజ్ మెంట్ కట్టబెట్టేసింది లోపాయకారిగా. మనం అంతా పూరికే వచ్చి వెళ్ళాలి అన్నారుట. సరే వచ్చాము కదా అని ఇంటర్వ్యూకు హాజరయి అడిగిన ప్రశ్నలకన్నీ ఠపీమని జవాబు ఇచ్చేశారుట. ఒక మెంబర్ 'హైస్కూలు మాష్టర్ల జీతాలు బిల్లులు ఒకవేళ గుమాస్తా శలవు పెడితే, మీరు చేయగలరా?' అని అడిగాడుట. ఇక లాభంలేదురా మనకి హెడ్మాష్టరుగిరి రాదు. వెళ్ళేలోపల చురకలు అంటించి వెళ్దాము అని అనుకొని మినిమాణిక్యం వారితో 'అదేమిటండీ మీరు హెడ్మాష్టరుగిరి నాకు ఇవ్వాలేగాని ఏ సెకండరీ గ్రేడ్ మాష్టారో, డ్రాయింగు మాష్టారుతోనే చెప్పి జీతాల బిల్లులు చేయిస్తాను' అన్నారుట. ఈ సమాధానంలో నిజమైన మునిమాణిక్యం హాస్యం ఉంది. ఇది విని బోర్డు మెంబర్లు తెల్లబోయారు. ఒకాయన 'మీ ఇంటిపేరు 'M' అంటే ఏమిటండీ నరసింహారావుగారూ?' అని అడిగాడుట. 'మునిమాణిక్యం' అని చెప్పారుట. ఆయన 'ఆహా, మునిమాణిక్యం అంటే ఆ కథలు రాసే ఆయనకదా మీరు, ఎందుకండీ మీకు హెడ్మాష్టరు పదవి? కథలు రాస్తూ, పాఠాలు చెప్పకుంటూ కాలం గడపరాదా?' అన్నాడుట. 'అబ్బే ఆ పాఠాలు చెప్పటమే రాక, హెడ్మాష్టారు పని ఇస్తారని వచ్చానండీ' అన్నారుట మునిమాణిక్యం. బోర్డు మెంబర్లు ఇక మాట్లాడక మునిమాణిక్యానికి నవ్వుతూ రెండు చేతులూ ఎత్తి దణ్ణం పెట్టారుట ( ఇక వెళ్ళిరా బాబూ అన్నట్లుగా).

మునిమాణిక్యం చేత్లో ఎప్పుడూ ఏదో ఒక ఇంగ్లీషు పుస్తకం ఉండేది, ఎప్పుడూ ఏదో ఒకటి చదివేవారు. ఇలాగే విశ్వనాథ సత్యనారాయణగారు కూడా ఏసభకు వచ్చినా, మధ్యకాలంలో ఏదో చదువుతూనే కూర్చునేవారు. ఒక రోజున నాకు బజారులో కనపడినప్పుడు, 'అరేయ్ జనార్దన్! నా మాట గుర్తుంచుకో, సోమర్ సెట్ మాం వ్రాసిన రచలన్నీ చదువు' అన్నారు. మరి హాస్యరచయిత అయినా 'వోడ్ హవుస్' చెప్పవేదు ఎందుకనో?

హాస్యం వెనుక దాగివుండే విషాదం గూర్చి రాజ్ కపూర్ 'మేరే నాం జోకర్' చిత్రంలో బాగా చిత్రించాడు. అలాగే మునిమాణిక్యం హాస్యం జీవితంలో ఒక భాగం అయితే, పరదా వెనుక దాగివున్న విషాదం రెండవ భాగం. ఇది తెలిసికొనక పోతే వారి జీవిత చరిత్ర సంపూర్ణం కాదు. బహు కొద్ది మంది మాత్రమే ఆయన 'వక్రరేఖ' అనే పుస్తకం ఉంటారు. అందులో ఆయన కూతురుచెయ్యి చూచి హస్త ముద్రికుడు ఒక 'వక్రరేఖ' చెడు గీత ఉంది అని చెప్పటం కొన్నాళ్ళకు ఆమె కష్టాలపాలై మరణించటం ఇదివృత్తం. ఇది చదివిన పాఠకులకు కళ్ళనీళ్ళు రాక మానవు.

ఒకసారి క్లాసులో నేనేదో అల్లరి చేస్తుంటే పిలిచి చాచి చెంపకాయ కొట్టాడు. అది సామాన్యమైన దెబ్బ కాదు. చిన్నవాణ్ణి 12 ఏళ్ళు, ఎర్రగా ఉండేవాణ్ణి చెంప వాచి పొయింది. ఏడుస్తూ ఇంటికి వెళ్ళి మధ్యాహ్నం

భోజనంచేసి మరల బడికి వస్తుంటే నాకు ఎదురుగుండా నిలబడ్డారు. నా ప్రాణం పోయింది, ఇంకా కొడతారేమో నేను నా మనస్సులో తిట్టిన తిట్లన్నీ వినబడ్డాయేమోనని భయపడిపోయాను.


నేను దగ్గరకు రాగానే నన్ను గభాలున కౌగలించుకుని 'ఎంత పాపిష్టి వాడినిరా నాయనా!' అని ఆయన వలవలా ఏడుస్తుంటే చిన్న పిల్లవాణ్ణి నీకు ఇదేమిటిరా అనిపించింది. నన్ను ఉక్కిరి బిక్కిరి చేసిన ఆయన సిగరెట్టు పొగల ఖద్దరు బట్టల వాసన ఇప్పటికీ నేను మరచిపోలేను.

30 ఏళ్ళ తర్వాత ఆయన ఆల్ ఇండియా రేడియో హైదరాబాద్‌లో పని చేస్తూ నేనొకసారి కలిస్తే ' అరేయ్ జనార్ధనరావు, నిన్ను చిన్నప్పుడు పెద్ద దెబ్బ కొట్టానురా ఇప్పటికీ ఫీలవుతానురా' అన్నారు.

నేను 'పోనీఊలెండి మాష్టారూ, కనీసం దానివల్లనైనా ఇన్ని వేలమంది విద్యార్థులలో నన్ను గుర్తుంచుకున్నారు' అన్నాను. ఇంటికి తీసుకెళ్ళి ఆయన రెండవ భార్యతో (కాంతం పోయిన తర్వాత వితంతు వివాహం చేసుకున్నారు) భోజనం పెట్టించి తన అంత్య దశలోని జీవిత విషాదాలు వెల్లడించారు.

'దీక్షితులు' అనే పాత్ర సృష్టించి ఆయనను అనేక ఇళ్ళకు అచ్చటి ఇల్లాలు బాధలో ఉంటే కొన్నాళ్ళుండి సహాయం చేసి మరల వేరొక ఇల్లాలు వద్దకు వెళ్ళి ఆమె బాధలు తెలిసికొనటం, పరిష్కారం చేయటం వర్ణిస్తారు. ఇతరులకు సలహాలు ఇస్తూ సహాయం చేయటం వృద్ధాప్యంలో ఒక ఆనందం అని 'దీక్షితులు' నవల ద్వారా సూచిస్తారు మునిమాణిక్యం. ఈ నవల సీరియల్‌గా కృష్ణాపత్రికలో ప్రచురితమైంది.

మధుర హాస్య గగనవీధిలో వెల్లి విరిసిన తార మన 'మునిమాణిక్యం'




BHAVATH SAI ENTERPRISES
30 Marigold Lane • Marlboro • NJ 07746
Phone/Fax (908) 308-1709

**For All Your Saree Needs**
Marriages/Occasions/Latest Designs
Kanjeevaram, Mysore, Kosa Silks,
Kalakshetra, Venkatagiri, Faturu, Etc.

**For Sumeet Asia Kitchen Machine**
110V, 3 Year Warranty
Grinder, Blender, Food Processor
A Must For Every Indian Kitchen
Idly, Dosa, Vada, Chutney & More

**For Tortilla Chef** 110V Chapathi Machine
Quick. Clean & Perfect Chapathis
Roti, Puri, Batura, Alu Paratha, Etc.
**Wholesale/Retail/Mail Orders Welcome**

"ఓ సిగరెట్ వుంటే ఇవ్వవోయ్" రామ్ నడిగాడు శ్యామ్.
"నువ్వు మానేశావని విన్నాను"
"నువ్విన్నది నిజమే- కాల్చడం కాదు, కొనడం మానేశాను!"

TRAVELLERS CHOICE
CUSTOMER COMMITMENT 1993 BETTER BUSINESS BUREAU NEW YORK CITY
1170 Broadway, Suite 1202
New York, NY 10001
Phone: (212) 532-4006
Fax: (212) 532-4120

LOW DISCOUNTED FARES ON
ALL AIRLINES - ALL YEAR AROUND
(DOMESTIC AND INTERNATIONAL)

SPECIAL CORPORATE RATES
FOR BUSINESS TRAVELLERS

DISCOUNTED GROUP RATES
AND
TOUR PACKAGES

ASSOCIATED OFFICES AT
MADRAS, HYDERABAD, BANGALORE, & TRICHY

# The practice of inviting and honoring corrupted politicians

**Kotapati Sambasiva Rao, Colmar PA**

We, Indians, have travelled thousands of miles from our motherland to come and settle in this land of opportunity for better living conditions and education. Most of us have become financially secure. According to Time magazine, Indians as a group rank second in average income in the United States. Most of us are highly educated and it is not uncommon to find Indians in high positions in medical, industrial and academic institutions. In spite of all the accomplishments, there still remains a dark spot: Our attitude towards corrupted politicians from the motherland has not changed much; we continue to invite and honor them here.

When a politician is invited by an Indian Organization to attend a convention here, it is usually because the person is a Chief minister or some other minister in state or Central governments and not because of the good deeds of the person. You know what type of people we have in such positions in India. Politics is a business for most of them. They are dedicated to becoming rich and retaining their positions. Serving the people is rarely their concern. They instigate agitations and bandhs to advance their self-interests and use people as pawns in their political games. As a result, innocent people die; buses, trains and public buildings are burnt; public and private property is looted; women are raped and the nation bleeds and pays a heavy price.

The politicians are constantly engaged in illicit athering of wealth. For example, they accept bribes rom contractors and in return give them contracts. The contractors bribe officials on a percentage basis, exploit workers, and misappropriate most of the money. This is a vicious cycle. The end results we see are the falling buildings, collapsing bridges, damaging roads, cracking dams and wasted resources. But the politicians who come to power become rich in a very short period of time. Sometimes, one corrupted quick-rich politician is replaced by another equally corrupt one. The average person has no place in this game.
The lives of the people in the villages have stagnated. Many of them live well below the poverty line with a growing sense of despair, cynicism, frustration and helplessness. In spite of recents reports that the current central adminstration is making strong efforts to improve the economic situation, the average Indian in the village does not have much to look forward to.

While the changes brought about by Rao's Government are very welcome, what we desperately need is a change in the morale of the politicians and politics itself. We need politicians who don't abuse power for selfish ends, who feel duty consciousness to work for the upliftment of the lives of the average citizens and who have dedication for society.
Unfortunately what is happening is not what is desirable. Social activists and frustrated youth rising in protest and demanding social, economic and political justice are being killed brutally. Some of them are being labelled as murderers. This is the state of affairs in India today and most of it is the handiwork of corrupt politicians.

Those of us living in the United States are in a different situation. We don't need to depend upon the Indian politicians for any favours. So, why do we continue to invite and honor them here? Our organizations advertize in a big way about the politicians coming to our conventions. Some of these politicians are well known goondas and the rank and file of our associations don't have a clue why the leadership invites these corrupted. Is the leadership inviting them to attract crowds at conventions? I don't think so. I don't believe many people come at all for the politicians. The leadership must be knowing that too! I would suggest it is time we question our leaders about the motives behind inviting these corrupt politicians from India.

We owe a lot to the motherland and we have to repay that debt one way or the other. That is why some of our people here undertake big projects back home to help the poor and needy. In this connection, some feel that we may need help of politicians. From my own experiences, I feel that we can help the poor and needy with the help of reputable private charitable organizations. If we do that, we will be sending a clear message to the corrupted that we know who they are, what they are and that they will not get our money and not welcome in our company. For the sake of associations here, and our motherland, please turn these corrupted politicians away. Remember the saying, "Where there is a will, there is a way.". Most of us in the U.S.A are highly educated. Remember what Swami Vivekananda said **"Education is not the assimilation of facts, but the liberation of mind.". Let us liberate ourselves from corrupt politicians.**

(Views expressed in this article are those of the author's only. TFAS nor TJ neither subscribes nor supports these views. Its main purspose is to bring differing opinions to the attention of the readership. We would like to categorically express that all politicians are not corrupt. Further discussions on this subject could only be published at the discretion of the editorial board Telugu Jyothi........KR, Editor, TJ)

BURGDORFF
REALTORS

**TRIVENI GURIKAR, CRS, GRI**
SALES ASSOCIATE
NJAR MILLION DOLLAR SALES CLUB 1990
EVENINGS: (201) 335-0118

176 ROUTE 46 ■ DENVILLE, NJ 07834
(201) 625-9300 Fax: (201) 625-8255

**MATRIMONIALS...SEPTEMBER** 1994

**F94086702:** Parents invite correspondence for their daughter 5'5", 24 yrs, MD doiing residency in NY, US raised, very fair, beautiful from Telugu Brahmin, tall, 24-30 yrs, nonsomoker, with bio-data and returnable photo or contact 513-984-6572.

**M94074503:**Uncle invites correspondence with photo from Andhra Brahmin Girls for his nephew, 32 yrs., 5'3", MS, employed,comp. consultant.Early marriage anticipated. Pl.w.r.t address below.

**M94074603:** Family invites correspondence w/phto from US/UK raised females for 29/6'1", attractive male working in computer industry. Caste no bar.Pl.w.r.t.ad. below.

**M94074703:**Alliance invited from Telugu speaking Arya Vysya Girls for 31, Ph.D. Engr. employed in California.Pl.Cl. (908) 248-8636/408) 261-9657.

**M94084802:**Correspondence invitef for Arya Vysya, 29, 5'10", Ph.D. Electrical Engineer from educated Telugu girls. No bars (802) 879-4154 .

**M94084902:**Andhra Brahmin Medical Graduate, working as Army Medical Officer in India, 27 yrs, 5'5", invites alliance from a graduate brahmin girl, 20-25 yrs, US Cit. Contact (601) 992-0484(CST) after 6 PM.

******************************

Address for Correspondence: 1 Woodlake Drive, Piscataway, NJ 08854. When responding to this address please send us the particulars of the respondent to be sent to the advertiser. **Please note that TFAS, TJ or any of its members are not responsible for any consequences arising out of this column.**

******************************

For members of TFAS of good standing (for their immediate family like brothers, sisters daughters and sons) the matrimonial ad appears three consecutive times free of charge. If they would like to continue the ad for three times in a batch a written request has to be made. This is only to avoid repetition for a longer period. For non-members, the ad donation is $5 per insert. **We request the members not to insert on behalf of not-immediate family. Please request them to become members.**

******************************

**Coding: 1st ltr. M or F. Next two digits: Month in which the ad appeared first. Next two digits: Serial Number, Next digit: No. of times appeared.**

******************************

## విహంగం

హృదయమా! ఊహాల సం
దోహమ్ముల విహంగమమ
'తత్' 'త్వమ్' అనునవి 'సత్త'ని
ఒకటైతే, కోలాహలి
తోహలతో ఝుళంఝుళల
నెదుర్కొంటు రాల్పులేక
కలతలేక సొలసిపోక
శాశ్వత నిశ్వాసమ్ముల
ఎగిరిపోవె విహగమ్మవై।

నీవెరిగిన పరాసవిత
నీరవమై నీరసిస్తే
భీరుభావమది వలదని
ప్రతిఘటనోద్ఘాటిస్తూ
నీరెండను స్ఫూర్తధ్వువై
ఎగిరిపోవె జలదమ్మవై।

స్వార్థం దైన్యం అతీవమైతే
మానవాళి హృదయగతికి
సద్భావపు జతుల జూపి
సృష్టి జీవకార్పణ్యానికి
నవద్వారపురవరాన
వెలుగన్నది సత్యమ్మని
నిత్యభవ్య నాదంతో
కదిలిపోవె స్వరగీతిగ।

గతియించని ప్రాభవాల
అణగారని తరంగాల
సత్యభావధీరణతో
హృద్గతమానవ బాధల
గొని విశ్వదిగంతరాల
కెగిరిపోవె విహగమ్మవై!

— శారదాపూర్ణ శొంఠి
*Flossmor, IL*

## విజయభేరి

ఓ మహిళా! ఉద్యమించు!!
ఆదర్శం ఊపిరిగా
శక్తియుక్తులే రక్షగా
ఉత్తుంగ తరంగమై ఎగిసిపో
ఉన్నత శిఖరానికి తరలిపో
మనమిక
మహిళా తరిత్రకే భాష్యం రాద్దాం
మారని మనుషుల మనసుల్లో
ఆలోచన రేకెత్తిద్దాం
గృహలక్ష్మివి నీవంటూ వంటింట్లో బందీచేసి
మెరపుతీగలావున్నావు
అబలవు మరి శక్తి శూన్యమని
అసమర్థత నెత్తిన రుద్ది
భూదేవివి నీవు–ఓర్పు నీ సొత్తంటూ
నీనోరునొక్కి దద్దమ్మను చేస్తే
గంగిరెద్దులా తలవూపే
ఈ సహనం ఎన్నేళ్ళు?
స్వేచ్ఛాపతాకం ఎగరవేసి
జీవితాన అలుముకొన్న చీకటిని పారదోలి
వెలుగు దివ్వె చేతబూని
అన్యాయం ప్రతిఘటించు
మార్పుకోసమే నీ పోరాటం
సాగించడమే నీ కర్తవ్యం
శక్తియుక్తులకు నిలయం నీ మది
అపరశక్తివై విజృంభించు
నీ చాతుర్యం, నీ మేధస్సు
నవ భవంతికి పునాది చేయి
ఒకరి మీద ఒకరు
చెలాయించే పెత్తనం కాదెప్పుడు
ప్రశాంత జీవన గమ్యం
ఒకరి కోసమొకరనుకుంటే
పొందే ఆనందమే దివ్యం
నీ పాత్రనిక పోషించు,
సాటిలేని మేటిగా
వెలగించు ఉజ్వలముగ
నీ కీర్తిని
ఈ పురుషాధిక్య ప్రపంచంలో
విజయభేరి మోగించి
సమస్థాయిని స్థాపించు
ఓ మహిళా! ఉద్యమించు!!

— డా. వకుళాభరణం లలిత
*Hyderabad, India*

## అసలు రహస్యం

శ్రీను, రాధ పెళ్ళి చేసుకుని యాభై ఏళ్ళు పూర్తి చేసుకున్న సందర్భంగా పెద్ద ఫంక్షన్ ఏర్పాటు చేశారు. వచ్చిన స్నేహితులంతా "పెళ్ళయి యాభై ఏళ్ళయినా హుషారుగా, ప్రశాంతంగా వుంటున్నావు ఇందులో దాగివున్న రహస్యం ఏమిటి?" అని అడిగారు.

అప్పుడు శ్రీను, "నా వైవాహిక జీవితంలో మూడు వంతులు ఇంట్లోకాక బయట ప్రపంచంలోనే గడిపేవాణ్ణి" వివరించాడు తాపీగా.

— పద్మశ్రీ (మాణిక్యారం)

## అతను పనిచేయడు

"మీకు మాత్రమే టిఫిన్ తేనా ... మీ ఫ్రెండ్‌కి వద్దా ... ఎందుకు?" ఆశ్చర్యంగా అడిగాడు సర్వర్.


"వద్దు. నేను పవ్వ రుబ్బేటప్పుడు కబుర్లాడేందుకు తోడుగా వుంటాడని పిలుచుకొచ్చా" చెప్పాడు శంకర్రావు.

— పద్మశ్రీ, మాణిక్యారం

# రిగ్రెట్స్

– జి. నిర్మలారాణి

మనసంతా తేలిగ్గా, కొండంత బరువు తీరిపోయినట్టు ఎంతో రిలీఫ్‌గా వుంది. నిజం చెప్పాలంటే ఈమధ్యకాలంలో నన్నింతగా సంతోషపెట్టిన వార్త ఇంకొకటి లేదంటే అతిశయోక్తి కాదు. గుండెనిండుగా గాలి పీల్చుకున్నాను.



అంతలోనే ఆనందు, ఇంకా నలుగురైదుగురు మిత్రులు నన్ను చుట్టుకున్నారు.

రావడం రావడమే నన్ను గట్టిగా కౌగలించుకున్నాడు ఆనందు. "సారీరా, ఎక్స్‌ట్రీమ్లీ సారి" వాడి గొంతు వణికింది. వాడి కళ్ళు వర్షించడానికి సిద్ధంగా వున్నాయి. ఆనందూ, నేను ఒక ఊరివాళ్ళం. నాన్న టీచరు కావడంవల్ల చాలా సమయం మా ఇంట్లోనే గడిపే వాడు ట్యూషన్ అనీ, అదనీ, ఇదని. ఇప్పుడు ఇద్దరం మా ఊర్లోనే ఒకే కాలేజీలో లెక్చరర్లుగా పనిచేస్తున్నాం. ఎప్పుడూ నవ్వుతూ, నవ్విస్తూ తిరగడమేగానీ బాధపడడం అన్నది తెలియదు వాడికి. అటువంటివాడు

"ఇలాంటి సమయంలోనే ధైర్యం తెచ్చుకోవాలి సార్" వాడిపోయిన ముఖాలతో, సీరియస్‌గా భుజం తడుతున్నారు కాస్తో కూస్తో పరిచయం వున్నవాళ్ళు.

"నే వెళ్ళి చీఫ్ దగ్గర పర్మిషన్ తీసుకువస్తా. నువ్ రెడీకా" పరుగు తీశాడు ఆనందు.

మాటలు మర్చిపోయినట్టుగా గదిలో చిందర వందరగా వున్న నా వస్తువుల్ని బాగ్‌లో సర్దుతున్నారు మిగతా ఇద్దరు ముగ్గురు మిత్రులూ. వీళ్ళ ధోరణీ, ఈ నిశ్శబ్దమూ చూస్తుంటే జరగరానిదేదో జరిగిందనే అనుమానం కలిగింది. అప్రయత్నంగా నా కుడిచెయ్యి గుండెను తడిమింది. జేబులో నుండి కాగితం ముక్కను బయటకు లాగాను.

"ఫాదర్ ఎక్స్‌పైర్డ్. స్టార్ట్ ఇమ్మీడియెట్లీ"

టెలిగ్రాంలోని అక్షరాలు ఒకొక్కటే నా మనసుమీద ముద్రపడుతున్నాయి. నా గుండెచప్పుడు మళ్ళీ, మళ్ళీ ఆ అక్షరాల్ని పలుకుతున్నట్టుగా వుంది. క్రమక్రమంగా నిజాన్ని జీర్ణించుకోసాగింది మనసు. అంతవరకు వున్న ప్రశాంతత లాంటిదేదో మంచులాగ చెదరిపోయింది. ఏదో తెలియని అలజడి – గందరగోళం – ఆ తర్వాత నాన్నకోసం మొట్ట మొదటిసారిగా ఆక్రోశం మొదలయింది. టెలిగ్రాం చదివిన వెంటనే నాకు కలిగిన 'పిశాచం' లాంటి ఆనందానికి సిగ్గుతో నన్ను నేను తిట్టుకున్నాను, శపించుకున్నాను. నాకంటే నీచుడు భ్రష్టుడు, ఇంకొకడు లేడని గట్టిగా చెంపలు వాయించుకున్నాను. పాలుతాగిన రొమ్మునే గుద్దడం అంటే ఇదేకదా అని విలపించాను. నాకు ఊహ తెలియక ముందే అమ్మ పోయింది. అప్పటినుండీ నాన్నే నా సర్వస్వం. లక్ష్మి నా జీవితంలోకి అడుగుపెట్టకముందు వరకు నా భోజనం, పడక కూడా నాన్నతోనే. అటువంటి నాన్న లేడంటే ... ... పదునైన ఆయుధంతో గుండెను ఛేదిస్తున్నట్టుగా వుంది. నాకు తెలియకుండానే నా చెంపలమీద నీరు ప్రవహించడం మొదలయింది.

"ఛ ఛ, ఏమిట్రా ఇదీ? లే లే బస్‌కి టైం అయింది" కళ్ళు తుడిచి, బాగ్ అందుకున్నాడు ఆనందు. వాడిని చూడగానే నన్ను నేను నిగ్రహించుకోవడం సాధ్యంకాలేదు.

"అందరమూ ఎప్పుడో ఒకప్పుడు పోవాల్సినవాళ్ళమే ..." నా దుఃఖం చూసి వాళ్ళ గొంతులు పూడిపోయాయి. మౌనంగా భుజంతట్టి లేపారు మిత్రులు.

కలలో నడుస్తున్నట్టుగా స్పాట్‌వాల్యుయేషన్ సెంటర్ నుంచి బయటపడ్డాను.

* * *

గుండె ఆగినంతపనయింది గదిలోపలి దృశ్యానికి.

ఆఫీసుకని బయలుదేరిన లక్ష్మి, కాలేజికి రెడీ అయిన నేనూ అవాక్కయి ఆగిపోయాం.

మలమూత్రాలలో మునిగివుందో మానవాకారం మంచంమీద. ఆ ఆకారం ఎవరిదో కాదు. ఐదు సంవత్సరాల క్రితం పక్షవాతంతో కాలూ చెయ్యితో పాటు నోరు కూడా పడిపోయి మంచాన్ని ఆశ్రయించిన నాన్నది. మనిషి వున్నాడన్నమాటేగాని మన లోకంలో వుండడు. భోజనం మొదలు అన్నీ లక్ష్మి చూడవలసిందే. దుప్పట్లు,

గలీబులు అన్నీ ఖరాబుచేసి ప్రస్తుతం గోడకు నామాలు పెట్టే ప్రయత్నంలో వున్నాడు నాన్న.

గదిలోని దుర్గంధానికి డోకురాబోయింది.

"ఇప్పుడెట్లా" కళ్ళనీళ్ళొక్కటే తక్కువయింది లక్ష్మికి.

"ఎట్లా ఏముంది? అంతా మన ఖర్మ. ఈ ముసలాయన పీడ మనకు చుట్టుకుంది. పర్మిషన్ రాసివ్వు ఆఫీసులో పడేసివస్తా" చేతిలోని ఫైలు కుర్చీలోకి గిరాటేశాను. కనబడ్డ వస్తువులన్నీ విరగగొట్టాలన్నంత కోపంగా వుంది.

"రోజూ పర్మిషన్లేనా అని ఆఫీసరు గొడవపెడుతున్నాడు. నేనీ ఉద్యోగం చెయ్యలేను బాబూ" లక్ష్మి గొణుగుతోంది.

"ఏదో ఒకటి ఏడువు ముందు, సతాయించకుండా. పనికిమాలిన బ్రతుకయిపోయింది. ఈ ముసలాడు చావనూ చావడు, నన్ను బ్రతకనూ బ్రతకనివ్వడు" గట్టిగా అరిచాను.

లక్ష్మి లీవులెటర్ నా చేతిలో పెట్టింది. లక్ష్మి లీవు పెడుతోందని తెలిసి, నాన్నను చూసుకోడానికని పెట్టిన పిల్ల మెల్లిగా జారుకుంది.

"ఇంక మనవల్ల కాదు, మా చిన్నన్న దగ్గర వదిలేసివస్తా" అన్నాను.

"వాళ్ళకసలే చిన్నపిల్లలు. ఆ రొంపిలో ఆయన ఎట్లా వుంటాడు. అసలే నోరులేనిమనిషి! వద్దులెండి" అంది.

లక్ష్మి ఎప్పుడూ అంతే. తను మంచిదాన్ని అనిపించుకోవాలని తాపత్రయం. మొన్నటికి మొన్న నెలతప్పిందని తెలిసిన రోజున "ఇప్పుడు పిల్లలయితే ఎట్లాగండీ? మామగారు ఏమైపోతారు?" అంటూ ఎంతచెప్పినా వినకుండా అబార్షన్ చేయించుకుంది.

మంచితనానికీ ఒక హద్దు వుండాలికదా.

పెళ్ళయిన మరుక్షణమే "నాన్న నిన్ను విడిచి వుండలేడురా" అంటూ తెలివిగా నాన్న బాధ్యతను నాకు అంటగట్టారు ఇద్దరన్నలూ. అంతే, పెళ్ళై రెండు సంవత్సరాలవుతున్నా ఒక అచ్చటా లేదు, ముచ్చటా లేదు. నాతోపాటుగా పెళ్ళైన మిత్రులంతా హనీమూన్లని, పిక్నిక్కులని తిరుగుతుంటే తను – ఇదిగో ఇట్లా. ఛీ ఛీ ఈయన మంచంకి పడి అందరితో చేయించుకుంటూ బ్రతకకపోతేనేం? ఇంక తనకెప్పుడు విముక్తి. ఈ ముసలాడు ఎప్పుడు చస్తాడో, ఎప్పుడు చస్తాడో ...!

ఒక్క కుదుపుతో బస్ ఆగింది. ఉలిక్కిపడి గతం నుండి తేరుకున్నాను.

ఇల్లు ఎట్లా వచ్చి చేరానో "బాబాయ్ వచ్చాడు, బాబాయ్ వచ్చాడు" అంటూ పిల్లలు చుట్టేశారు. అందర్నీ విడిపించుకుని అడుగు వెయ్యబోతుంటే ఎదురుగా అన్నలు, వదినలు, లక్ష్మి – వాళ్ళందరికీ వెనుక వీల్ చెయిర్‌లో నాన్న!?!

"నాన్న అందర్నీ భయపెట్టేశాడురా. చచ్చి బ్రతికాడనుకో" పెద్దన్న.

"డాక్టర్ పెదవి విరిచేస్తే అయిపోయిందని నీకు టెలిగ్రాం ఇచ్చాం. నిజంగా మనం అదృష్టవంతులం. నాన్నను దక్కించుకున్నాం" చిన్నన్న.

"లక్ష్మి రాత్రింబవళ్ళు చూసుకోబట్టిగాని లేకుంటే దక్కేవాడా?" వదినెల సర్టిఫికెట్‌తో వికసించింది లక్ష్మి ముఖం.

అందరి ముఖాల్లోను సంతోషం. అందరూ తృప్తిగా, రిలీఫ్‌గా నవ్వుతున్నారు – లక్ష్మితో సహా.

నేనే కుర్చీలో కూలబడి భోరున ఏడ్చాను, ఏడుస్తూనే వున్నాను.

---

**★ బాధ ★**

"మీ ఆయనకున్న దురలవాటు ఏమిటి?"
"అమ్మాయిల వెంట పడ్డం!"
"మరి మీకు బాధగా లేదూ...?"
"బాధెందుకు...? కుక్కలు కార్ల వెంట పడినంత మాత్రాన వాటికి డ్రైవింగ్ చేయడం వస్తుందా ఏమిటీ...?"




---

**THE TELUGU FINE ARTS SOCIETY, INC.**
(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)

తెలుగు కళా సమితి

TELUGU FINE ARTS SOCIETY

## MEMBERSHIP APPLICATION FORM

19____(New/Renewal)

MEMBER: (Dr./Mr./Mrs./Ms.) ____________________ Last ____________________ First

SPOUSE: (Dr./Mr./Mrs./Ms.) ____________________ Last ____________________ First

____________________ Maiden Name

CHILDREN/: DATE OF BIRTH ________________________________________

________________________________________

ADDRESS: ____________________ No. ____________________ Street

____________________ City ____________________ State/Zip Code

PHONE: ____________________ Home ____________________ Office

OCCUPATION: ____________________ Member's ____________________ Spouse's

**I do not have any objection to publish my name/spouse's name/children's names/chilrdren's ages/dates of birth/address/phone number/my occupation/spouse's occupation/ in TFAS annual directory. (PLEASE STRIKE OUT UNWANTED ITEMS)**

SIGNATURE:____________________ DATE:__________

==========================================

**MEMBERSHIP: ( ) LIFE $150 ( ) FAMILY $25/YR**
**US RATES ONLY ( ) SINGLE $20/YR ( ) STUDENT $15/YR**
**CANADA: ADDITIONAL $50 FOR LIFE AND $10 FOR OTHER MEMBERSHIPS**

==========================================

**Please make checks to TELUGU FINE ARTS SOCIETY and mail along with duly completed application form to:**
**Dr. Murty P. Bhavaraju, 1061 Vail Road, Parsippany, NJ 07054**

Children of the members automatically becomes members of the TFAS Youth Association. **Children above 18, working and living away from home should seek membership separately.**

---

Telugu Jyothi is being sent every month to the members of the Telugu Fine Arts Society by <u>THIRD CLASS BULK MAIL.</u> The US Postal Authorities told us that it normally takes one to three weeks to deliver. We cannot afford to send it by First Class Mail as it costs $0.98 per issue. **The Post Office will not redirect the Third Class Mail unless specific instructions are given to the mail person.** When the magazine is returned to TFAS, it is charged $0.30 - $0.45 for each such returned issue. **Therefore it is imperative on the part of the members to send in their CHANGES IN ADDRESSES.** Telugu Jyothi is the only Telugu Magazine published in the United States and distributed nationally to all members since 1984 without fail. Please help us to help you.

**********************************************

Change in Address:
Name:________________________________________
Address:________________________________________

City/State/Zip Code____________________________

________________________________________

# ఉప్పు

— కనకప్రసాద్, Gainesville, FL

జనవరి 26, 1930 నాడు దేశప్రజలు స్వాతంత్ర్యం సాధించాలని ప్రతిజ్ఞచేశారు. కాంగ్రెస్ అధ్యక్షుడిగా జవహర్‌లాల్ నెహ్రూ సహాయనిరాకరణోద్యమంలో పాల్గొమని ప్రజలకు పిలుపునిచ్చేడు. ఉద్యమపు స్వరూపస్వభావాలని నిర్దేశించే భారాన్ని కాంగ్రెస్ గాంధీజీమీద ఉంచింది. అంతకుముందు ఏడాదిపాటుగా గాంధీజీ ఉత్తరిదేశంలో పల్లెపల్లెలనీ పర్యటించి వాళ్ళ సమస్యలనీ కటికదారిద్ర్యాన్ని పరిశీలించేడు. ఆయన మనస్సు ద్రవించింది: 'రాత్రివేళ పల్లెల్లో నడుస్తుంటే ఒక్క దీపం కనిపించదు. ఊరకుక్కలు దీనంగా మొరుగుతుంటాయి.'

గాంధీజీ తన పర్యటనలో పల్లెల్లో పట్నాల్లో ప్రజల్ని సంప్రదించి వాళ్ళకి తమ ఉద్యమంపట్ల ఏపాటి సానుభూతి ఉందో ఎంతవరకు సహకరిస్తారో అంచనా వేసుకున్నాడు. ప్రభుత్వపు అణచివేతకు ఎదురునిల్చి సహాయనిరాకరణ కొనసాగించటానికి ధైర్యం, స్థిరమైన సంకల్పం కావాలి. ఏ పనికైనా శక్తి ఈ స్థైర్యమేనని మహాత్ముడికి బాగా తెలుసు. ఆ రోజుల్లో దేశంలో ప్రభుత్వంపట్ల కోపం, అసంతృప్తి పెల్లుబుకుతున్నాయి. తీవ్రవాదం పెరుగుతోంది. బొంబాయి, కలకత్తాల్లో పెద్దెత్తున సమ్మెలు జరిగాయి. వైస్‌రాయ్ రైలులో బాంబులు పేల్చేరు. 'దేశం ఒక పెద్ద జైలులా ఉంది. ప్రజలందరూ ఖైదీలు. ఈ చీకటిలోంచి బయటపడేతోవ కనిపించటంలేద'ని గాంధీజీ వాపోయేవారు. ఐతే సరైన అవగాహన, ఆలోచనలేకుండా పనుల్లోకి దూకటానికి ఆయన ఇష్టపడేవారు కాదు. సమస్యలు వచ్చినపుడు సమాధానంకోసం తన మనసు లోతుల్లోకి నిశితంగా ప్రశ్నించుకొని స్నిగ్ధమైన స్పష్టమైన ప్రణాళికలు చేసేవాడు. ఫలితంగా తల ఎత్తే ఉద్యమాలు సరళంగా నిరాడంబరంగా సార్వజనీనంగా ఉండేవి. రైతులు కూలీలు పనివాళ్ళు స్త్రీలు సమస్తప్రజలకీ అందులో పాల్గొనే అవకాశం, పాత్రత ఉంటాయి. ఫలితంగా ప్రజల ప్రమత్తత, బద్ధకం వదలి నిద్రాణమై ఉన్న శక్తి, చైతన్యం వెలుగులోకి వచ్చేవి.

ఐతే గాంధీజీ తన దర్శించిన సత్యాన్ని నలుగురిలో పంచుకున్నప్పుడు ఆ ఊహ స్నేహితులకీ ప్రతివాదులకీ కూడా సరిగ్గా కొరుకుడు పడేదికాదు. ఈసారి సహాయనిరాకరణోద్యమంకోసం ఆయన ఎంచుకున్న ఆయుధం ఉప్పు. ఆ రోజుల్లో పౌరులు ఉప్పుమీద పన్నుగా ఏడాదికి ఐదణాలు చెల్లించేవారు. ఈ సొమ్ము భారతదేశపు బీదకూలీలకు మూడురోజుల కూలి. ఈ పన్నులోని అక్రమాన్ని గుర్తించి గాంధీజీ ఉప్పుని తన ఉద్యమానికి ప్రతీకగా స్వీకరించేడు. సత్యాగ్రహం చేసి ఉప్పు చట్టాన్ని తిరస్కరించమని ప్రజలకి పిలుపునిచ్చేడు. ఉప్పుపన్ను ఎత్తివెయ్యమని వైస్‌రాయి లార్డ్ ఇర్విన్‌ని హెచ్చరించాడు. ముందు బ్రిటిష్ ప్రభుత్వం ఆ ఉత్తరాన్ని వేళాకోళం చేసేరు. ఒక ముంతలో ఉప్పువండి బ్రిటిష్‌చక్రవర్తిని ఎదిరించగలమన్న అమాయకపు ఊహకి నవ్వుకున్నారు. వైస్‌రాయ్ తను స్వయంగా జవాబివ్వకుండా 'ఉప్పువండి రాజ్యాంగాన్ని అతిక్రమించటం నేరం' అని గాంధీజీకి కబురు పంపించేరు. ఆ జవాబుకి ప్రతిస్పందిస్తూ గాంధీజీ 'అన్నం కోసం ఒదిగి ఒదిగి ప్రార్థిస్తే బదులుగా రాళ్ళు విసిరింది ప్రభుత్వం' అని వ్యాఖ్యానించేడు.

మార్చి 12న ఉప్పు సత్యాగ్రహం లాంఛనంగా ప్రారంభమైంది. స్నానాలు, ప్రార్థనల తరువాత గాంధీజీ సబర్మతి ఆశ్రమంనుండి తన పాదయాత్ర ప్రారంభించేరు. ఆయన వెనుక 71 మంది సత్యాగ్రహకార్యకర్తలు నడిచేరు. సూరత్ జిల్లాలోని దండిగ్రామం సబర్మతికి 385 కి.మీ. దూరాన ఉంది. దండికేసి నడుస్తూ తన సహచరుల్ని 'మీ చేతుల్లోకి రాబోయే ఉప్పు జాతిగౌరవానికి చిహ్నం. పశుబలం ఆచేతిని విరగ్గొట్టినప్పుడు తప్ప ఉప్పుని క్రిందపడనివ్వకూడదు' అని ఉత్తేజితుల్ని చేసేడు గాంధీజీ.

ఉప్పుసత్యాగ్రహం ఒక ప్రతీకాత్మకమైన చర్య. నిత్యావసరమైన ఉప్పుకోసం పోరాటం అనే ఆలోచన పల్లెపల్లెల్లోని ప్రజల హృదయాల్ని కదలించింది. వాళ్ళు కాలినడకన ఎడ్లబళ్ళల్లో దండియాత్రికులు నడిచేరోడ్డును చేరకుని వాళ్ళకు జేజేలు పలికారు. రోడ్డును కడిగి మామిడాకులు పరిచేరు. వాళ్ళు తినటానికి భోజనాలు, నీళ్ళు అందించేరు. తమ గుడిసెలలో వసతిచూపించేరు. వాళ్ళ పాదయాత్రలో తాముూ కలసి నడిచేరు. పాటలు కూర్చి పాడుకున్నారు: 'దండి సాగర తీరాన -- మోహన్ కృష్ణుని లీలలు.'

గాంధీజీ పాదయాత్రకి ప్రజలు స్పందన గురించి వార్తలు దేశంలో వ్యాపించాయి. దారిలోని గ్రామాల పెద్దలతో స్త్రీలతో దళితులతో గాంధీజి ఉద్యమాన్ని గురించి చర్చించేవాడు. రాత్రి బాగా పొద్దుపోయేవరకు ఉత్తరాలకి జవాబు రాసేవాడు. ఆయన మహీకాంతనది దాటి అవతలి ఒడ్డున బసచేసి ఉండాగా మోతీలాల్, జవహర్‌లాల్ ఆయనను కలుసుకున్నారు. మోతీలాల్ నెహ్రూ అప్పటివరకు నూలువడకడం, ఉపవాసాలుండటం, ఉప్పువండడం వంటి పనులు చాదస్తంలా అనిపించేది. కాని మహీకాంతనది ఒడ్డున గాంధీజీని కలిసినపుడు ఉప్పు, నూలువంటి సామాన్యమైన వస్తువులు ఎంతటి శక్తివంతమైన ప్రతీకలో, స్నేహితుల ప్రతివాదుల ఎగతాళిని సహించి ఒంటరిగా కార్యరంగంలో నిలబడిన మహాత్ముని నైతికశక్తి ఏమిటో క్రమంగా అర్థమైంది. ఆ సమయంలోనే మోతీలాల్ తనకి ప్రియమైన ఆనందభవన్‌ని స్వరాజ్యభవన్‌గా పేరుమార్చి కాంగ్రెసుకి దానంచేశాడు.

దండికి నాలుగుమైళ్ళదూరాన ఆట్ అనే ఊళ్ళో ఉప్పుచేయబోయిన సత్యాగ్రహుల్ని పోలీసులు కొట్టారు. ఒక కార్యకర్తకి దెబ్బతగిలి నెత్తురు చిందింది. ఆ కబురుతెలిసి ఊరిప్రజలు పనులు వదులుకొని సాగరతీరానికి చేరుకున్నారు. స్త్రీలూ పురుషులూ చెరోవైపూచేరి ఉప్పుతవ్వటం ప్రారంభించారు.

మార్చి 30న సహాయనిరాకరణలో భాగంగా దేశంలోని స్త్రీలని మద్యం, విదేశీ బట్టల అమ్మకాన్ని బహిరంగంగా అడ్డుకోమని గాంధీజీ పిలుపునిచ్చేరు. ఈ రెండు ప్రమాదకరమైన పనుల్నీ పూర్తిగా స్త్రీలే అప్పగించి వాళ్ళలో పనులు చెయ్యగలమన్న ఆత్మవిశ్వాసాన్ని, నిర్భీతిని నాటాలని ఆయన ఆలోచన. స్త్రీలు చదువుకున్నవాళ్ళు చదువుకోనివాళ్ళు ఎందరో ఆ పిలుపుని అందుకొన్నారు. చిన్నపిల్లలు యువతులు పిల్లలతల్లులూ ఇంటిపనుల్ని, పిల్లలని భర్తలకు అత్తవారికీ అప్పగించి నూలుచీరలకొంగులు కొప్పులమీదికి లాక్కుని, పాపిట్లో సింధూరాలు ధరించి రోడ్లమీద గుంపులు గుంపులుగా చేరారు. ప్రభాతగీతాలు పాడుకుంటూ మద్యం, విదేశీబట్టలు అమ్మే దుకాణాలకి అడ్డం పడ్డారు. కొన్ని ప్రాంతాలలో పోలీసుల లాఠీదెబ్బలు తిన్నా వెనుదిరగకుండా జైళ్ళలోకి నడిచారు. ఆ రోజుల్లో మహిళావార్డులు మురికిగా సహించలేనివిగా ఉండేవి. కాని ప్రభుత్వం అంచనాలని వమ్ముచేస్తూ వేలాదిగా స్త్రీలు ఖైదుల్ని సంతోషంగా స్వీకరించారు. భిన్నమతాలు కులాల స్త్రీలందరు కలిసికట్టుగా వీధుల్లోకి రావటం, ఎవరి సహాయంలేకుండా ఉద్యమాన్ని నిర్భయంగా జయప్రదంగా నిర్వహించటం దేశచరిత్రలో అపూర్వమైన సంఘటన. ఆనాటి భావసంచలనంతో దేశంలో స్త్రీల చైతన్యానికి బీజాలు పడ్డాయి.

ఏప్రిల్ 6వ తారీకు తెల్లవారుఝామున గాంధీజీ అనుచరులతో దండి సముద్రతీరం చేరుకున్నారు. రెండుచేతులా దోసిలి పట్టి సముద్రపునీరు ఉప్పుపెనంలోకి వదలి ఉప్పుచట్టాన్ని అతిక్రమించారు. దేశపుతీరంవెంట వేలకొద్దీ ప్రజలు ఉప్పు వండేరు. బహిరంగసభలు, ఊరేగింపులూ, మద్య, విదేశీబట్టలదుకాణాల దగ్గర పికెటింగ్‌లు ముమ్మిరంగా జరిగేయి. ఉప్పువంటి సాధారణమైన వస్తువు దేశ ప్రజల మనసుల్లోని అసహాయతని భయాన్ని తగ్గించి ఆశని నమ్మకాన్ని కలిగంచటానికి ఉపయోగపడింది.

'నిశితమైన అవగాహన, ఉన్నతమైన దృష్టి, సరళమైన, ఖర్చులేని ప్రణాళిక, నిర్మలమైన అంతఃకరణ, చేసేపనిమీద నమ్మకం, పట్టుదల, అందరికీ పాల్గొనే అవకాశం' – ఇవన్నీ కలసి చిన్నదిగా ప్రారంభమైన ఉప్పుసత్యాగ్రహం ప్రపంచచరిత్రలోనే అపూర్వమైన ప్రజల ఆయుధంగా పేరు పొందింది. ప్రజాజీవితపు వివిధరంగాలలోకి వచ్చి పనులు చేసేవాళ్ళకి తాము చేసే పనులకి కారణం ఏమిటి, ప్రయోజనం ఏమిటి, చెయ్యవలసిన పద్ధతి ఏమిటి అనే ప్రశ్నలు ఎదురవుతాయి. ఉప్పు సత్యాగ్రహంవంటి అరుదైన దీపాలవెలుతురులో ఇలాంటి ప్రశ్నలకి జవాబులు దొరుకుతాయి.

(మూలం: 'Indira Gandhi - An Ultimate Biography, By Pupul Jayakar with thanks)

Answers to 20 Questions:

1. Athena
2. God of Sun, Light, Truth, Music and Prophecy.
3. Goddess of Love and Beauty.
4. Ares
5. Artemis
6. Hestia
7. God of Earth, Fertility and Wine.
8. Demeter
9. Hades
10. Poseidon
11. He is the Protector of Shepherds and their flocks
12. Hermes
13. Zeus
14. Lovers of Knowledge
15. Herodotus. He is the first one to gather facts about events and record them.
16. Hippocrates
17. Pheidias
18. Anaxagoras
19. Building with shops that sell things from cooking pots to luxury goods
20. Market places and meeting places.

భావవీచిక 25

## విధిరాత

మానవమేధస్సు – మానవనిర్మితాలకే
తల్లడిల్లే జనావళిని పరిహాసిస్తూ
పుడమితల్లి గుండెపగిలిన వేళ
కలిమి లేమి, చిన్నా పెద్దా తేడాలు
తెలియని ఆ పైపైలోకాలకు తరలిన
జీవులెన్నో, అభాగ్యపు జీవితాలెన్నెన్నో
కూలిన శిథిలాలక్రింద తెల్లారిన బ్రతుకులెన్నో
విరించి కలం విదిల్చిన విధిరాతకు
తల ఒగ్గినావా ఓ మనసా!....

–ధనికొండ వెంకటేశ్వరి
*Hyderabad, AP*

## పది 'వీక్'ల చిత్రం

"ఏమిటి రిపోర్టరూ! నీ మాటలు నమ్మలేమయ్యా. మా సిన్మా చూసి టెన్ వీక్స్ అన్నావే! రెండో వారానికే కొన్ని థియేటర్లలో తీసేశారు మరి."

"పది వీక్‌లు నిజమే. కథ వీక్, కథనం వీక్, మాటలు వీక్, సంగీతం వీక్, ఇలా పది 'వీక్'లు వున్నాయి మీ సిన్మాలో"





# For Financial Planning
## Contact Sekhar Vemparala

Our mission is to help clients achieve their financial objectives -prudently and thoughtfully- through a long term relationship with a trusted and knowledgeable adviser.

Financial plans - Investment Portfolio Analysis
Tax Planning - Estate Planning - Pension Plans
Mutual Funds - Insurance - Life, Health, Disability

Contact Sekhar Vemparala for a complimentary discussion of your needs

(800) 437-8526
(201) 447-3330

IDS
An American Express company
AMERICAN EXPRESS ®

955 Lincoln Ave
Glen Rock NJ 07452

# Shanthi Travel, Inc.

194 DIAMOND BRIDGE AVENUE
HAWTHORNE, NEW JERSEY 07506

**Phone: (201) 423-4444**
**Fax: (201) 423-4459**

AUTHORIZED AGENT FOR AIR INDIA
DELTA, LUFTHANSA & SINGAPORE AIRLINES

FRIENDLY & COURTEOUS SERVICE

FULLY COMPUTERIZED

WE SPEAK TELUGU, HINDI, KANNADA & URDU

ALL DOMESTIC & INTERNATIONAL TRAVEL

TICKETS SENT BY FEDERAL EXPRESS FOR NEXT DAY DELIVERY

COMPLETE VACATION & BUSINESS TRAVEL

Please call
**Satyam Srikonda CTC**
**Shanthi Srikonda CTC**

**HOURS**

| | | |
|---|---|---|
| Mon. – Fri. | : | 10 am - 6 pm |
| Saturday | : | 10 am - 2 pm |

PLEASE CALL (201) 423-4444 ANY TIME FOR EMERGENCIES

AMERICAN EXPRESS
Travel Agency
Representative

Member
ASTA
American Society of Travel Agents